రెవిన్యూమంత్రి (శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి): అధ్యక్షా, గౌరవ సభ్యులు లాండ్ రెవిన్యూ, ఎడిషనల్ ఎసెస్‌మెంట్ సర్చార్జి, కమర్షియల్ క్రాప్స్‌పై పన్ను—ఇవన్నీ ఒక్కుమ్మడిగా వసూలు చేస్తున్నారని ప్రభుత్వదృష్టికి తీసుకు వచ్చారు. 1–2–1963 వరకు మొత్తం బకాయిలు రు. 15,75,16;128 ప్రభుత్వానికి రావలసిఉన్నట్లు లెక్కలవల్ల తెలుస్తున్నది. అయితే, ఈ మధ్య రిప్రజెంటేషన్ వచ్చినతర్వాత, ఇవన్నీ ఒక్కుమ్మడిగా వసూలుచేయాలా, ఏవిధంగా వసూలుచేయాలనే విషయంలో రెవిన్యూసెక్రటరీ, బోర్డ్ ఆఫ్ రెవిన్యూ ఫస్ట్‌మెంబర్ యొక్క సలహా తీసుకొని – యీ సంవత్సరం చెల్లించవలసిన భూమిశిస్తు (ఎడిషనల్ ఎసెస్‌మెంట్‌తో కలుపుకొని) యీ సంవత్సరమే తప్పకుండా చెల్లించవలెనని, సర్చార్జి, కమర్షియల్ క్రాప్స్‌పై పన్ను, ఇతర బకాయిలు ఏవైతే నాలుగు సంవత్సరాల నుండి పేరుకొని ఉన్నవో, అవి ఇన్‌స్టాల్‌మెంట్ బేసెస్‌పైన వసూలుచేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకొని–ఆవిధంగా చేయవలసిందిగా కలెక్టర్స్‌కు ఉత్తరువులు పంపించటం జరిగింది. లోన్స్ కొన్ని ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో వసూలు చేయటం జరుగుతుంది. వత్తిడిచేసి వసూలుచేయాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యంకాదు. నిజంగా హార్డ్‌షిప్ ఉన్నచోట్ల, అవసరం ఉన్నచోట్ల కొంత రిలీఫ్ ఇచ్చి, ఈజీ ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో వసూలుచేయవలసిందని, యీ విషయంలో మీరు డిస్క్రిషన్ ఉపయోగించి వత్తిడి లేకుండా వసూలు చేయవలసిందని కలెక్టర్స్‌కు ఎగ్జిక్యూటివ్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వబడినవి. ఎక్కడా మూకుమ్మడిగా జప్తులు, (వేలం) ఆక్షన్ జరుగుతున్నట్లు ప్రభుత్వ దృష్టికి రాలేదు. క్రాప్స్ సాంతం ఫెయిల్ అయినా కొన్నిచోట్ల శిస్తు రెమిషన్ ఇవ్వలేదని కొంతమంది చెబుతున్నారు. అది వాస్తవం కాదు. కలెక్టర్స్‌దగ్గరనుండి

రిపోర్ట్స్ తెప్పిస్తూనే ఉన్నాము. కలెక్టర్ రికమెండ చేస్తున్నచోట్ల ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని అక్కడ రెమిషన్ ఇవ్వటానికి ప్రయత్నం చేస్తున్నది. వెంకన్నగారు రెండు గ్రామాలు – వెలుగుప్ప, శ్రీరంగపురం – గురించి చెప్పారు. ఆ రెండు గ్రామాలలో పంటలు సక్రమంగా పండలేదని కలెక్టర్ నుండి రిపోర్టు వచ్చింది. అక్కడ శిస్తు రెమిషన్ ఇవ్వటానికి చర్యలు తీసుకొన్నాము. ఎక్కడా కోయెర్ సివ్ మెథడ్స్ ఉపయోగించిగాని, వేలంవేసిగాని, వసూలు చేయడమన్నది జరగలేదు. పంటలు బాగా పోయినచోట శిస్తు ఏవిధంగా వసూలుచేయాలనే విషయంలో డిస్క్రిషన్ ఉపయోగించవలసిందిగా కలెక్టర్స్‌కు ఉత్తరువులివ్వబడినవి. నాలుగైదు సంవత్సరాలనుండి పేరుకొన్న బకాయిలు, సర్‌చార్జి, కమర్షియల్ క్రాప్స్‌పై పన్నులు ఇన్‌స్టాల్‌మెంట్స్ ప్రకారం వసూలు చేయవలసిందని ఉత్తరువులు జారీచేయబడినవి.

శ్రీ జి. సి. వెంకన్న : అధ్యక్షా, నాలుగు సంవత్సరాలుగా అక్కడ శిస్తు రెమిషన్ ఇవ్వటమేగాకుండా కమర్షియల్ టాక్సెస్ అక్కడ వసూలు చేయవద్దని చెప్పారు.........

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : దానిపై ఫర్దర్ డిస్కషన్ ఏమీలేదు. ఏమైనా ఉంటే మినిస్టర్‌గారిని కలిసి మాట్లాడి వివరాలు తెలుసుకోవచ్చును.

Re–Collection of high assessment on lands for which water is not supplied from Swarnamukhi River being shown under the ayacut of that River.

శ్రీ ఎస్. వేమయ్య (బుచ్చిరెడ్డిపాలెం) : అధ్యక్షా, ఇచ్చినటువంటి notice లో చాల ప్రధానమైన విషయం ఉన్నది. కాళహస్తి తాలూకాలో స్వర్ణముఖి ప్రాజెక్టు ఆయకట్టుక్రింద వమోదు అయిన విస్తీర్ణం 5 వేల ఎకరాలకు పైబడి ఉన్నదనే కారణంవలన క్రొత్తగా pass చేసిన అధికశిస్తుల చట్టం ప్రకారం పన్ను విధించడం జరిగింది. కాని actual గా 5 వేల ఎకరాలకు లోబడి మాత్రమే ఉన్నది. నేను ఆ విస్తీర్ణాన్ని కూడ notice లో యిచ్చాను. 4,822 ఎకరాలు మాత్రమే అవుతుంది. దానిలో assessment వేసినప్పుడు 9 రూపాయలు మొదలుకొని 14 రూపాయల వరకు వసూలు కావాలి. కాని విస్తీర్ణం పారుదల కాకపోయినప్పటికి పారుదల అయినట్లే చూపించడం జరిగింది. అదికూడ notice లో యిచ్చాను. అందువల్ల 15 రూపాయలనుంచి 18 రూపాయలవరకు పడుతున్నది. పారినా పారకపోయినా

రైతులకు భరించుకోలేని దుస్థితి కలగటంవల్ల బాధపడుతున్నారు. ఆ difference ఎంత వచ్చిందంటే ఎకరాకు 5 రూపాయల చొప్పున అధికంగా వచ్చింది. పారినటు వంటిదానికి 5 రూపాయలు వస్తున్నది. పారనటువంటిదానికి 5 రూపాయలు వస్తున్నది. 5 వేల ఎకరాలకు మించినందువల్ల ఆ విస్తీర్ణాన్నంతా అందరికి కలిపి జమ కట్టడం న్యాయంగా కనబడడంలేదు. 5 వేల ఎకరాలకు లోబడే పారుదల అవుతున్నది కాబట్టి 9 రూపాయలనుంచి 14 రూపాయల తరం క్రింద యిది రావాలి. ఇప్పుడు ఇప్పుడు గవర్నమెంటు వసూలు చేయదలచుకొన్నది 15 రూపాయలనుంచి 18 రూపాయలవరకు. ఇది న్యాయంగా కనబడడంలేదు. వెంటనే దర్యాప్తు చేయించి అక్కడ జరుగుతున్న collection ను వెంటనే stop చేయించి దీనిని నిర్ధారణ చేసిన తరువాతనే ఈ collections కు పురోగమించాలని మంత్రిగారిదృష్టికి తీసుకువస్తు న్నాను. ఈ వివరాలన్నీ చెప్పడానికి వ్యవధిలేదు. కాబట్టి చెరువుల list, అవన్నీ notice లోనే మంత్రిగారి దృష్టికి తేబడింది. దానిని వెంటనే దర్యాప్తు చేయమని కోరుతున్నాను.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి: అధ్యక్షా, Additional Assessment Act సందర్భంలో ఆయకట్టు నిర్ణయించడంలో 5 వేల ఎకరాలకుపైన నిర్ణయిస్తున్నారు. ఆయకట్టు దానికంటె తక్కువగానే ఉన్నదని గౌరవసభ్యులు చెప్పినారు. దానికి సంబంధించి నేను ఒక Statement చదువుతాను. ఎందుకొరకు దానిలో చేర్చ బడినాయి? ఆయకట్టు మొత్తం ఎంత? ఏ ఏ tanks చేరినందువల్ల హెచ్చుగా ఉన్నాయి? ఆ వివరాలన్నీ అందులో ఉన్నాయి. నీరు పారకపోయినప్పటికి చేర్చాలి అని ప్రభుత్వంయొక్క ఉద్దేశ్యం కాదు. నీరు supply అవుతున్నది. మొత్తం కూటమి చేసినట్లయితే 5 వేల పైనే ఉన్నది. కనుకనే చేర్చారు. లేనట్లయితే చేర్చాల్సిన అవసరంలేదు.

Sri Vemayya M.L.A has stated that under the 8 tanks which are directly being supplied water from Swarnamukhi project, the total extent irrigated is 4822 acres 7 cents. The correct acreage actually irrigated under these 8 tanks is 4938 as per the information from the Collector. It is also reported that besides the 8 tanks referred to by the hon. Member as receiving direct supplies, 4 more tanks in Chittoor District which are categorised by the Member under items 2 of the call attention motion, as tanks not irrigated (not being supplied with water from the project)

are also supplied with water directly from the project. The following are the said tanks.

1. Pedlakuru tank (item 4) under category 2.
2. Peddakanuparti tank (item 14) undet category 2.
3. Bhinakanaparti tank (item 15) under category 2.
4. Konali tank (item 16) under category 2.

Besides these 4 tanks in Chittoor, Chilakalur tank in Nellore district is also receiving direct supply from the project. Under all these 5 tanks, 1893 acres are being irrigated. So the total acreage irrigated under the 13 tanks referred to above which are receiving direct supply from the project, comes to 6831 acreas and not 4822 acreas 7 cents as indicated by the Member under item 1 of the call attention motion. It is also reported that the Executive Engineer has actually obtained written statements from the ayacutdars under the last mentioned 5 tanks (4 in Chittoor district and 1 in Nellore district) to the effect that water is being supplied to their fields from the said tanks.

Tanks Not Irrigated: Of the 16 tanks mentioned under this items 4 tanks viz., items 4, 14, 15 and 16 go out of the picture as they are already receiving supplies directly from the project and are irrigating the ayacuts under them as already explained above. The Collector has reported that the remaining 12 tanks are also being indirectly fed by Chambadu channel or from the directly fed tanks after surplusing. Under these 12 tanks an area of 4165 acreas is being irrigated. So these tanks cannot be classified as non-irrigating tanks as done by the hon. Member. So the total area now irrigated under category 1 and category 2 referred to in the call attention motion is 10996 area.

Besides furnishing the factual information referred to above, the Collector has also stated that the Executive Engineer P.W.D. has submitted revised estimates for strengthening the anicut, for providing 3 additional shutters and also for widening the Chembadu channel and for strengthening sluice of the said channel. The actual total acreage (10996 acres) on which the Collector has levied the additional assessment is not in excess of the anticipted ayacut.

The attention of the Member is invited to Section 8 (2) of the Additional Assessment Act, 1962 which provides for a right of appeal to the Board of Revenue by any person who is aggrieved by the classification of an irrigation source as notified by the Collector. The remedy provided in the Act is an appeal to the Board of Revenue.

Re:-Closure of workshops in Vijayawada for want of Coal and Coke.

డా. టి. వి. ఎస్. చలపతిరావు (విజయవాడ-సౌత్): అధ్యక్షా, వ్యవసాయమే ప్రధానపరిశ్రమగా ఉన్నటువంటి మన ప్రాంతంలో ఆ పరిశ్రమను అభివృద్ధి చేయడమే కాకుండా యితర పరిశ్రమలనుకూడ నెలకొల్పి ఈ రెండు పరిశ్రమలకు మధ్యన ఉండే వ్యత్యాసాన్ని తగ్గించడానికి ప్రభుత్వం అనేకరకాల కృషిచేస్తున్నది. చాల సంతోషం. దురదృష్టవశాత్తు క్రొత్తగా స్థాపించబడిన చిన్న పరిశ్రమలు ఈ foundry ల నిర్వహణ విషయంలో కొంత లోపం ఉన్నట్లు తోస్తున్నది. విజయవాడలో 180 foundry లు ఉన్నాయి. అందులో 20 foundry లు మూసివేశారు. అట్లాగే 180 దాకా small scale industries ఉన్నాయి. రైతుకు వరి పండించడానికి నీరు ఎంత అత్యవసరమో ఈ పరిశ్రమల నిర్వహణకు pig iron, coal, అంత అవసరం. దురదృష్టవశాత్తు May, 1962 నుంచి ఈ రెండు ప్రధానమైన వస్తువుల supply చాల తక్కువై పోయినందువల్ల ఈ రోజున 20 foundry లు మూసివేయబడ్డాయి. ఇంకా అనేకం మూసివేయబడ్డాయి. అనేకమంది కార్మికులు నిరుద్యోగులై పోయినారు. పెట్టుబడిదారులకు నష్టంవస్తున్న విషయం మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ఇందులో ఏదో గొప్ప లోపం ఉండాలి. దేశమంతటా supply కొరతగా ఉన్నట్లయితే మనం విచారించవలసిన పనిలేదు. నలు

గురితోపాటు మనంకూడ పాలు పంచుకోవాలి. కాని ప్రక్కన ఉన్నటువంటి మద్రాసురాష్ట్రం చూసినట్లయితే small scale industries లో వారి achievement, చెప్పుకోదగినంత growing achievement అని March 24 వ తారీఖున హిందూ పత్రిక వ్రాసిన editorial వ్యాసంలో ఉన్నది. మన రాష్ట్రానికి యిప్పుడున్న కొరత తీర్చడం ఆఫీసరులవల్ల కాకపోయినట్లయితే అవసరం అయితే దీని కొరకు ప్రత్యేకోద్యోగినైనా మంత్రిగారు పంపవలసినచోటికి పంపించి సత్వరంగా coal, pig iron supply చేసినట్లయితే మూసివేయబడిన 20 foundry లు తిరిగి తెరవబడడానికి అవకాశం ఉంటుంది. ఇంకా ఎక్కువ ఫ్యాక్టరీలు మూసివేయ బడకుండా ఉంచడానికి అవకాశం ఉంటుంది. నేను డాక్టరిని, మంత్రిగారు డాక్టరు. రోగి collapse అయ్యేముందు glucose injection యిస్తాము వైద్యంలో. Glucose injection మాదిరి వెంటనే వీటికి pig iron, coal, కోక్ ఎంతవరకు లభ్యం అయితే అంతవరకు తరలించేటట్లు చేయాలని మనవి చేస్తున్నాను. మంత్రిగారు యిటీవల జరిగిన చర్చలలో dumps centres రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నాము, అక్కడనుంచి కావలసిన వినియోగదారులందరు వారి వారి అవసరాల ప్రకారం వారు transport ఏర్పాటు చేసుకొని తీసుకువెళ్ళవచ్చునని తెలివిచ్చి ఉన్నారు. ఆ Association వారు ఏమి చెప్పుతున్నారంటే—ఈమాదిరి Statement గత మూడు సంవత్సరాలుగా చేస్తూనే ఉన్నారు. అలాంటి కేంద్రాలు యింతవరకు ఎక్కడా ఏర్పాటు కాలేదు, అందువల్ల యివి supply కాకుండా మూసివేయబడు తున్నాయని చెపుతున్నారు. అలాంటి సమాధానం కాకుండా ఇందాక నేను మనవి చేసినట్లుగా మనకు కావలసిన కోటా సంపాదించడం యిప్పుడున్న డైరక్టరుగారి వల్ల కాకపోయినట్లయితే ఇంకో మంచి ఆఫీసరునువేసి తెప్పించాలి. 1956 వ సంవత్సరం consumption ఆధారం చేసుకొని కేంద్రప్రభుత్వం మనకు ఈ కోటాలన్నీ యిస్తున్నట్లు తెలుస్తున్నది. 1956 లో మనకు యిక్కడ ఏమి induustries లేవు. అది basic గా పెట్టినట్లయితే మనకు వచ్చేది మృగ్యమే. ఈ రాష్ట్రంలో యిప్పటికి ఏర్పాటుచేసిన industries అన్నీ వచ్చినతరువాత వాటి average consumption తీసుకున్నట్లయితే మనకు యింకా ఎక్కువ quota లభించడానికి అవకాశం ఉంటుంది. Advisory Board అని ఒకటి ఉన్నది. 15 మాసములనుంచి ఆ Advisory Board యొక్క సమావేశం జరగలేదు. అది జరిపినట్లయితే మంత్రిగారికి వారి యొక్క సలహా సంప్రదింపులు అందజేస్తూ ఉంటారు. అప్పుడు వారి కొరతలు మాబోటివారము యిలాంటి calling attention ద్వారా తీసుకురావలసిన అవసరం ఉండదని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ టి. పోతరాజు (విజయవాడ-నార్త్): అధ్యక్షా, మొత్తం విజయవాడలోని ఫౌండరీస్ కన్నింటికి యీ దుస్థితి ఏర్పడినది. బెజవాడలోని 50 ఫౌండరీలలో

20 ఫౌండరీలు మూతపడ్డాయని చెబుతున్నారు. ఇప్పుడే వచ్చిన వార్తలవల్ల తక్కిన 30 కూడా మూతపడకుండా ఆగేటట్లుగాలేవు. వాటి ప్రొడక్షన్ 20% కు పడిపోయింది. అంతేగాక, చిన్నస్థాయిలో బట్టీలద్వారా పోతపోసి చిన్నచిన్న parts తయారుజేసే బట్టీలున్నాయి. ఈ పిగ్ ఐరన్, కోకు, కోల్ సప్లయ్ లేకపోవడం వలన అవికూడా సగానికి సగం పనిచేయకుండా ఆగిపోయినట్లు తెలుస్తున్నది. మన రాష్ట్రానికి యింత పెద్దకొరత ఎందువలన ఏర్పడిందో ఆలోచించాలి. సెంటర్ నుండి మనకు వచ్చే సప్లయ్‌లో లోపాలేమైనా జరుగుతున్నాయా, యింకా ఎక్కడ లోపాలు జరుగుతున్నాయనేది శ్రద్ధగా పరిశీలించాలి. అంతేగాక, యీ సందర్భంలో నేనొక విషయాన్ని ప్రభుత్వదృష్టికి తీసుకురావలయుననుకుంటున్నాను. మన డైరెక్టర్ ఆఫ్ కంట్రోల్డ్ కమోడిటీస్ కార్యాలయంలో కూడా ఒక ఆర్టిఫిషియల్ కొరతను వారు సృష్టిస్తున్నారు. దీనివలన చిన్నచిన్న పారిశ్రామికవేత్తలు చాలా యిబ్బందులు పడవలసివస్తున్నది. దేవాలయం చుట్టూ ప్రదక్షిణ చేసినట్లుగా డబ్బు సంచులతో ఆ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణ చేయవలసివస్తూన్నది. లేకపోతే ఏ వస్తువులు సప్లయ్ కావడంలేదు. ఈవిధమైన ఆర్టిఫిషియల్ కొరతను వారు సృష్టిస్తున్నారు. దీనిని పరిశీలించవలసిందిగా మంత్రిగారికి మనవిజేస్తున్నాను. దీనికొక ఉదాహరణకూడ నేను చెప్పగలను. బెజవాడలో అల్యూమినియం యిండస్ట్రీగల, జగన్నాథం సన్స్ తాలూకు మిత్రుడొకరు నాకు వున్నారు. వారికి కోకు సప్లయ్ కోటా వుంది. వారు జెన్యూయిన్ ట్రేడర్స్. ఆ కోటా దానిక్రింద వారికి సప్లయ్ అవుతూవున్నది. నాలుగైదు మాసాలక్రిందట యింకొకాయన పేరుకు అది మార్చారు. అంతకుముందు నిలవ వున్నప్పటికి, లేదని చెప్పేస్తున్నారు. దీనివలన ఆడిపార్టుమెంటు ఆర్టిఫిషియల్ కొరతను సృష్టిస్తూన్నారనే విషయం స్పష్టం అవుతుంది, తత్ఫలితంగా వారు 3 నెలలు పని చేయకుండా ఆగిపోవలసివస్తుంది. ఈ పరిస్థితులనన్నీ సరిజేయవలసిందిగా మంత్రిగారిదృష్టికి తీసుకువస్తున్నాను.

The Minister for Industries [*Dr. M. N. Lakshminarasayya*] : The hard coke is in short supply in the Andhra Pradesh, The Deputy Coal Controller has only allotted 27 wagons per month i. e., 324 wagons per year to meet the requirments of the whole Andhra Pradesh State. These 27 wagons consist of 14 wagons of bye-product coke (B. P. and 13 wagons of Beehive Hard Coke (B. H.) The bye-product coke which is also called Hard Coke is of superior quality than that of B. P. coke. B. P. coke is used in engineering workshops and foundries as its ash content is less and heat content is more.

Out of the 324 wagons which is the annual quota of B. P: and B: H. of Andhra Pradesh, we are alloting 74 wagons per annum to meet the requirments of the Vijayawada area of this quality of Coal.

As against the above supplies the demand so far registered with us as recommended by the Asst. Director of Industries and Commerce, Vijayawada is as follows.

		Wagons per month.
1,	Consumers drawing on regular monthly cards	7.
2.	Consumers drawing on casual permits (adhoc quota).	2.
3.	Wagon load allottees.	14.
	Total.	23

Thus the hard coke demand in Vijayawada is 23 wagons per moth as registered with the Director of Controlled Commodities. that is to say 276 wagons per year. Against this demand of 276 wagons per year, the supplies which are being effected as explained above is only 74 wagons per year i. e., about 26 percent.

The position of the supply for hard coke all over India is difficult. Every effort is being made to prevail on the Deputy Coal Controller, Calcutta in person as well as through correspondence for enhancement of the quota of hard coke. The scarcity of hard coke is not only confined to Vijayawada; it was all over the State wherever the hard coke is consumed in Andhra Pradesh.

So far as steam coal is concerned, there is no difficulty. Consumers are getting their requirments of this quality of coal.

PAPERS LAID ON THE TABLE

Order No. 1 dated the 20th March, 1963 made by the Delimitation Commission

The Chief Minister (Sri N. Sanjeeva Reddy) : I beg to lay on the table under sub-section (3) of Section 10 of the Delimitation Commission Act, 1962 a copy of the Order No. 1 dated the 20th March, 1963 made by the Delimitation Commission in pursuance of Clasre (a) of Section 8 of the Delimitation Commission Act, 1962.

Mr. Deputy Speaker : Paper laid on the Table.

శ్రీ కె. యల్. నరసింహారావు : ఈ డిలిమిటేషన్‌కు సంబంధించిన ఆర్డరు ప్లేస్ చేస్తున్నారు. ఇప్పుడు యింకా పాపులేషన్ పెరిగింది. మనవద్ద పార్లమెంటు స్ట్రెంగ్త్ తగ్గుతున్నది. అందుకు మనం ఎవరినైనా ఏర్పాటు చేశామా, చేస్తే వారు ఎవరు; ఆ విషయాన్ని డిస్కషన్‌లోకి తీసుకుంటారా; అయితే ఎప్పుడు ?

Sri N: Sanjiva Reddy:–I do not know. The Delimitation Commission is taking action in this regard.

Our representatives are there. Some people from the Legislative Assembly have also been nominated. The members of the opposition are also there. They will consider all the aspects and take a decision.

ANNUAL FINANCIAL STATEMENT FOR 1963-64 AND A SUPPLEMENTARY FINANCIAL STATEMENT FOR 1962-63 OF THE ANDHRA PRADESH ELECTRICITY BOARD.

Dr. M. N. Lakshminarasayya (Deputising Sri A. C. Subba Reddy, Minister for Irrigation & power) :

Sir, I beg to lay on the Table under sub-section (3) of Section 61 of the Electricity (Supply) Act 1948 (Central Act 54 of 1948) a copy of the annual financial statement

for 1963—64 and a supplementary financial statement for 1962-1963 of the Andhra Pradesh State Electricity Board.

Mr. Deputy Speaker : Paper laid on the Table.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: On a point of order, Sir. ఇందులో ఒక బడ్జెటు మాత్రమే యిచ్చారు, కాని 6 వ పేజీలో ఏది వుందో చూడండి. "The annual statement and the supplementary statement, if any together with copies of the report and proceedings shall be placed by the Board before the State Electricity Consultative Council. According to what is contained here the Annual Financial Statement and the Supplementary Financial Statement for 1962-63 were placed before the Andhra Pradesh State Electricity Board Consultative Council at its meeting held on 22-3-1963 as required under Section 16 (6) of the Electricity Supply Act.

According to Section 16(6) the Board shall place before the State Electricity Council, the annual financial statement and supplementary statement, if any before submitting such statement to the State Government under Section ... together with copies of reports and proceedings. కనుక ఆ రెంటిని వారు place చేయవలసి వుంది. అసలు యిది ఫిబ్రవరి నెలలో place చేయవలసినది. చర్చ చేయడానికికూడా దానిలో అవకాశం వుంది ఇది మీ నోటీసుకు తీసుకువస్తున్నాను.

Mr. Deputy Speaker:-Last time you were telling that because of late printing delay was caused.

Sri Vavilala Gopalakrishnayya:- If they are placed earlier we can discuss.

Mr. Deputy Speaker:-When it is placed on the Table you can discuss.

Sri Vavilala Gopalakrishnayya:-When it is placed on the Table of the House we must have an opportunity for discussion. We must have all the material but not an incomplete one. According to Section 16 (96) copies of the reports and proceedings also must have been placed concerning the Electricity Consultative Council.

Dr. M. N. Lakshminarasayya:–I will find out what the fact is and let you know.

Sri E. Ayyapu Reddy: So far as the point of order raised by Sri Vavilala Gopalakrishnayya is concerced, I also support him. There is a statutory requirement. It is subject to discussion by the members of the House. There is time now for discussion. Probably in the next sitting it will have to be discussed.

Deputy Speaker: We will consider this and give you reply. You please consult the Ministers and tell us.

GOVERNMENT MOTION

Re--Amendment to the Schedule to the Andhra Pradesh Motor Vehicles (Taxation of Passengers and Goods) Act, 1952 adopted.

The Minister for Labour and Transport (Sri B. V. Gurumurthi) : Sir, I beg to move:

That in pursuance of sub-section (2) of Section 4 of the Andhra Pradesh Motor Vehicles,(Taxation of Passengers and Goods) Act 1952 (Act XVI of 1952), the following draft rule amending the scheduled of the said Act which it is proposed to make in exercise of the powers conferred by the special section be approved.

DRAFT RULE.

In the said schedule, in rule 1- (i) sub-rules (3) and (4) shall be omitted; and (ii) (sub-rule 5) shall be omitted and this shall be deemed to have come into force on the 1st April 1962."

Mr. Deputy Speaker: Motion moved.

Sri B. V. Gurumurthi:– I submit that a self-explanatory note has been circulated to the members which gives the details necessitating the moving of this motion.

If any further clarification is necessary, I would like to give all the information that I have at my command at the end.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : అధ్యక్షా, మంత్రిగారు నోట్ యిచ్చామన్నారు. మాకు యివ్వలేదు. అందువల్ల రేపటికి వాయిదావేస్తే......

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఇట్ యీజ్ ప్లేస్డ్ ఆన్ ది టేబిల్ అన్నారు. ఇట్ హేజ్ బీన్ ఆల్రడీ సర్క్యులేటెడ్.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : ఇక్కడ టేబిల్ మీద పెట్టారు. ఇంతకుముందు మాకు సర్క్యులేట్ చేయలేదు. ఒకటవ ఏప్రిల్ 1962 నుంచి రిట్రాస్పెక్టివ్ ఇఫెక్టుతో అప్రూవల్ పొందడానికి తెచ్చారు. మేము స్టడీ చేయలేదు కనుక రేపటికి వాయిదా వేయాలని కోరుతున్నాను.

శ్రీ బి. వి. గురుమూర్తి : ఇది చాల సింపుల్ మోషను. చాల క్లియరుగా ఎక్స్ప్లయిను చేయబడింది. నేను కావాలంటే దీనినిగురించి ఎక్స్ప్లయిను చేస్తాను. ఆంధ్ర స్టేటు ఫస్ట్ అక్టోబరు 1953 లో ఏర్పాటైన తరువాత కాంపోజిట్ మదరాసు ఏరియాలోవుండే రూట్స్ ఇంటర్ స్టేట్ రూట్స్ అయినవి. కొన్ని ఆంధ్రలో వున్నాయి, కొన్ని మైసూరుకు పోయాయి — కొన్ని ఇంటర్ స్టేటు రూట్సుగా వున్నాయి. ఆంధ్రప్రభుత్వం మద్రాసుప్రభుత్వంతో, మైసూరుప్రభుత్వంతో ఒక వర్కింగ్ అరేంజిమెంటకు వచ్చింది. ఆ ప్రకారం 31 డిసెంబరు 1953, 31 మార్చి 1954, 30 జూన్ 1954 స్టేటు కేరేజిలకు సంబంధించి, అదేవిధంగా పబ్లిక్ కారియర్స్కు సంబంధించి 30 సెప్టెంబరు 1954, 31 డిసెంబరు 1954, 31 మార్చి 1955— ఈ పీరియడ్స్లో ఒక వర్కింగ్ అరేంజిమెంటుకు మదరాసుతో వచ్చింది. "at the rates existing in the composite Madras State at the places where they were usually paying the tax prior to 1st October 1953." మదరాసు స్టేటులోవున్న రేట్ ఆఫ్ టాక్సేషను అదేవిధంగా వుంచాలి, బస్సులు, లారీలు వర్తించాలని ఒక వర్కింగ్ అరేంజిమెంటుకు వచ్చారు. అదే అరేంజిమెంటును దృష్టిలో వుంచుకొని— షెడ్యూలులో రూల్ ఒకటికి సబ్ రూల్ 3 ఇన్కార్పొరేట్ చేయబడింది. అదేవిధంగా మైసూరు రాష్ట్రంతోకూడ ఒక వర్కింగ్ అరేంజిమెంటుకు వచ్చింది. దీనికి సంబంధించికూడ ఎక్స్ప్లనేటరీనోటులో యివ్వబడింది. మైసూరుతోకూడ అదే కండిషనులతో సబ్ క్లాజు నాలుగులో ఇన్కార్పొరేట్ చేయబడింది. ఈ రెండుకూడ అవుట్ లివ్డ్ దైర్ యుటిలిటీ. వాటి ఉద్దేశాలు నెర

వేరాయి. మనకు ఎంత రావాలో అంత వచ్చింది. వారికెంత టాక్సు రావాలో వారికి వెళ్ళింది. అవి యిక షెడ్యూలులో వుండవలసిన అవసరంలేదు కనుక ఇప్పుడు ఒమిట్ చేయాలనే వుద్దేశం వుంది. సబ్ క్లాజు 3 మరియు 4 అవి. ఇంటర్ స్టేటు మోటారు ట్రాన్స్‌పోర్టులో–సింగిల్ పాయింటు అయితే ఆపరేటర్సుకు రిలీఫ్ వుంటుందనే వుద్దేశంతో మదరాసు ప్రభుత్వంతో కొన్ని షరతులమీద ఒప్పందం జరిగింది. స్టేజి కారేజీలకు సంబంధించి మైలుకు ఇంత చొప్పున–మదరాసు స్టేటులో ఎన్నిమైళ్లుంటే అన్నిమైళ్ళకు వారికి, ఆంధ్ర స్టేటులో వున్న మైళ్ళ ప్రకారం మనకు—ఆ మొత్తం అమౌంటు డిస్ట్రిబ్యూట్ చేసుకోవాలి. లారీలకు సంబంధించి నంతవరకు 50 : 50 బేసిస్‌మీద మదరాసు, ఆంధ్ర వేరు చేసుకోవాలి అని మన ప్రభుత్వం మదరాసు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. మన లారీలు మదరాసు స్టేటుకు ఎక్కువ సంఖ్యలో పోతున్నాయి. అక్కడనుంచి ఇక్కడకు వచ్చే లారీలు తక్కువ కనుక మనకు నష్టమవుతున్నదనే ఉద్దేశంతో యీ అరేంజిమెంటు 1-4-1962 నుంచి కాన్సిల్ చేసుకోబడింది. మొదట ఒక ఒప్పందం చేసుకొని సబ్-రూల్‌లో చేర్చి లీగల్ శాంక్టిటీ యిచ్చినతరువాత—50 పర్సంటు ఎప్పుడూకూడ మనమే యిస్తున్నాము, మనకు వచ్చేది లేదు, కాబట్టి మనకు నష్టం అవుతొందని–ఆ ఒప్పందాన్ని కాన్సిల్ చేసుకున్నాము. దానికి లీగల్ శాంక్టిటీ యివ్వడానికి అది డిలీట్ చేస్తే బాగుంటుందనే ఉద్దేశంతో యీ మోషను తేబడింది. అంతకంటే ఏమీ లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: డీమ్డ్ టు హావ్ కం ఇంటు ఫోర్స్ ఆన్ ఫస్ట్ ఏప్రిల్ 1962 అన్నారు. It is said, "In the said schedule, in rule 1 (i) sub-rules (3) and (4) shall be omitted; and (ii) (Sub-rule 5) shall be omitted and this shall be deemed to have come into force on the 1st April, 1962." ఇది రెండింటికీనా, ఒకదానికేనా ?

శ్రీ బి. వి. గురుమూర్తి: Sub-rules (3) and (4) have outlived their utility and have become infructuous. కాన్సిల్ చేసినదానికి లీగల్ డ్రెసింగ్ యివ్వకపోతే వారు ఆక్షేపణ లేవదీయవచ్చు. దానిని మీట్ కావడానికి యిది అవసరమని మనవి చేస్తున్నాను.

Mr. Deputy Speakar:–The question is:

"That in pursuance of sub-section (2) of Section 4 of the Andhra Pradesh Motor Vehicles (Taxation of Passen-

gers and Goods) Act 1952 (Act XVI of 1952), the following draft rule amending the schedule of the said Act which it is proposed to make in exercise of the powers conferred by the special section be approved.

Draft rule.

In the said schedule, in the rule (1) sub-rules (3) and (4) shall be omitted; and (ii) (Sub rule 5) shall be omitted and this shall be deemed to have come into force on the 1st April 1962."

The motion was adopted.

GOVERNMENT BILL

The Andhra Pradesh Corneal Grafting Bill, 1963.

The Minister for Medical and Health (Sri S. R: Y: Sivarama Prassd) Mr. 'Deputy Speaker, Sir, I beg to move: That leave he granted to introduce the Andhra Pradesh Corneal Grafting Bill, 1963.

Mr. Deputy Speaker: Motion moved.

శ్రీ వై. శివరామప్రసాద్ : అధ్యక్షా: కార్నియల్ గ్రాఫ్టింగు, సర్జరీలో ప్రపంచమంతా బాగా ముందుకువస్తోంది. మన దేశంలో మాత్రం కొంచెం వెనుక బడివుంది. కళ్ల డొనేషను సరిగా రావడం లేదు. దిక్కుమాలినవారిదగ్గరనుంచి, ఎవరూ క్లెయిమ్ చేయని బాడీల దగ్గరనుంచి కళ్ళుతీసుకొని స్టోర్ చేస్తున్నాము. ఇవి చాల తక్కువగా వున్నాయి. కొంతమంది తమ మరణానంతరం ఇంకొకరి ఉపయోగానికై తమ కళ్ళను యివ్వడానికి సిద్ధంగా వుంటారు. అటువంటి చాల మంది దాతలుంటారు. అట్టి దాతలు యిచ్చిన కళ్లు తీసుకోడంలో లీగల్ డిఫికల్టీస్ లేకుండా చేయాలనే వుద్దేశంతో దీనిని ప్రవేశపెట్టాము. శాంక్షను యివ్వాలని కోరుతున్నాను.

Mr. Deputy Speaker:–The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Corneal Grafting Bill, 1963."

The motion was adopted.

POINT OF INFORMATION.

Re:–Supply of copies of the Techno–Economic survey of Andhra Pradesh.

శ్రీ కె. రామచంద్రారెడ్డి : ఈ సమావేశం రెండు రోజులలో అయిపోతోంది. మాకు టెక్నో ఇకనామిక్ సర్వే ఆఫ్ ఆంధ్రప్రదేశ్ యిస్తామని చెప్పారు. ఎం. ఎల్. సీ లకు కొత్త క్వార్టర్సులో యిచ్చారు. మాకుకూడ యిప్పించాలని కోరుతున్నాను.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : ఇంతకుముందే నేను మంత్రిగారితో మాట్లాడినాను. ఒక సందర్భంలో ఇతర స్టేటువారికికూడ కొన్ని కాపీలు సప్లయి చేశారు; అందుకు అంగీకరించారు. మాకు పోస్టులో అయినా పంపించే ఏర్పాటు చేయించవలసిందిగా కోరుతున్నాను.

డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య : అది సరైనదికాదు. కౌన్సిలులో ఎవరూ పంచిపెట్టలేదు. కౌన్సిలు మెంబర్సు, అసెంబ్లీ మెంబర్సు, పార్లమెంటు మెంబర్సు ఒక కమిటీలో సమావేశమైనప్పుడు పంచిపెట్టారు. నేను మద్రాసు వెళ్ళినప్పుడు అక్కడ ఛేంబర్ ఆఫ్ కామర్సు వారికి కొన్ని కాపీలు యిచ్చాము. కౌన్సిలులో యిచ్చారు అంటే అక్కడ యిస్తే యిక్కడకూడ యివ్వడం న్యాయం అనుకున్నాను. కాని ఇప్పుడు చాలినన్ని కాపీలు ప్రింటయిలేవు. ఒక పుస్తకానికి 30 రూపాయలు అవుతుంది.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : మంత్రిగారు ఇచ్చిన **information correct** కాదు. లెజిస్లేచర్ సెక్రటేరియట్ నుంచి సప్లై కానిమాట నిజమే. డిపార్టుమెంటు వారు హాస్టలులో ప్రతిగదిలోనికి వెళ్ళి కాపీలు ఇచ్చారు. కవున్సిలులో మా సభ్యులు కూడా ఉన్నారు. వారిలో గదులలో ఉన్నవారికి లభించాయి. ఆ పద్ధతిలో జరిగింది.

Mr. Deputy Speaker: The Department has not distributed it?

Dr. M. N. Lakshminarsiah: No.

Mr. Deputy Speaker: Is it convenient to give it?

Dr. M. N. Lakshminarasiah: I have no knowledge of it.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : చెన్నపట్నంలో Chamber of Commerce వారికి కూడా ఇచ్చాము అంటున్నారు, అమాత్రమైనా మేము చేయమా ?

Mr. Deputy Speaker: Can you get it distributed?

Dr. M. N. Lakshminarsiah: It involves lot of amount and labour. I do not know. Anyway I will consider it. That is all I can say. At any rate, it cannot be supplied in two days.

Mr. Deputy Speaker: They don't want it in two days. It is a valuble book, and Members would like to have a copy of it.

Dr. M. N. Lakshminarsiah: I will consider it; I will consult the department and all friends. It is a costly book.

Mr. Deputy Speaker: When the House wants, cost is not the matter. It is an important book. You can send it to the postal addresses of the members, if it is not inconvenient.

Dr. M. N. Lakshminarsiah: All right, Sir.

శ్రీ వి. సత్యనారాయణ : Calling attention motions చాలా ఇస్తున్నారు. మంత్రులు స్టేటుమెంట్లు చదువుతున్నారు. పెద్ద స్టేటుమెంట్లుకూడా ఉంటున్నాయి. వాటి కాపీలు సప్లైచేస్తే బాగుంటుంది. ప్రెస్ వారికి ఇచ్చినట్లే శాసనసభ్యులకుకూడా ఇస్తే బాగుంటుంది. అందులో తెలుసుకోవలసినవి, అవసరమైనవి ఉంటూంటాయి. మాకుకూడా సప్లై చేయించాలని కోరుతున్నాను.

Mr. Deputy Speaker:–They have been read out in the House. They are also printed in the Proceedings.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : సంవత్సరానికి లోపుగా ప్రొసీడింగ్సు కాపీలు మాకు సప్లై కావడమనేది ఉండదు. అందులో వుంటుంది కాబట్టి చూసుకోవచ్చు అనే వాదనకు విలువ లేకుండా పోతుంది. ప్రింటింగ్ లోపం కావచ్చు; మరొకటి కావచ్చు. మొత్తం సభ్యులకు సప్లై చేయడం ఏమైనా నోటీసు ఇచ్చిన సభ్యునికైనా సప్లైచేస్తే బాగుంటుంది. ఆ విషయం ఆలోచిస్తారా ?

Dr. M. N. Lakshminarsiah:–Recently we had a meeting in the Assembly Buildings in the presence of the Hon. Speaker. We have come to some agreement that by June we will supply all these things.

GOVERNMENT BILLS

THE ANDHRA PRADESH APPROPRIATION BILL, 1963.

THE ANDHRA PRADESH APPROPRIATION (No. 2) BILL, 1963.

The Minister for Finance (Sri K. Brahmananda Reddy): Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation Bill, 1963, be read a first time:"

"That the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1963, be read a first time."

Mr.Deputy Speaker: Motions moved:

శ్రీ కె. గోవిందరావు: అధ్యక్షా, బడ్జెటు డిమాండ్లు అన్నింటిపై చర్చలు పూర్తి అయాయి. డిమాండ్లపై వోటింగ్ కూడా అయిపోయింది. అప్రాప్రియేషన్ బిల్లు సందర్భంలో ఈ బడ్జెటు ప్రభావం ప్రజలపై ఏవిధంగా ఉంటుందో ఆలోచించవలసి ఉంటుంది. మనరాష్ట్రి అభివృద్ధిగూర్చి అనుకున్నపుడు నదీజలాల సమస్య ఆలోచనలోనికి రావడం సహజం. వాటినిగురించి తరువాత చర్చ ఉన్నది కాబట్టి వివరాలలోనికి పోను. గుల్హాతీ కమిషన్ రిపోర్టుపై కేంద్రనిర్ణయం వచ్చినతరువాత రకరకాలైన అభిప్రాయాలు వస్తున్నసంగతి తెలిసినదే. కొంతమంది ఎ. సి. సుబ్బారెడ్డి గారికి consolation prize ఇవ్వవచ్చునని అంటున్నారు. ఈ సమస్యలో మనం అనుకున్నవి సాధించామని మిగిలిన నాగార్జునసాగర్ రెండవదశకూడా సాధించవచ్చునని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. మరికొంతమంది అనుకున్నంత **damage** జరుగలేదు; ఆ మేరకు సంతోషించవచ్చునుకదా అంటున్నారు. ఏమైనప్పటికి, వివరాలలోనికి పోకపోయినా, 1951 ఎగ్రిమెంటు ప్రకారం మనకు రావలసిన ఆయకట్టు సాగులోనికి రావడంలేదనేది నిర్వివాదమైన విషయం. కొన్ని లక్షల ఎకరాలు ఆంధ్రదేశంలో సాగులోనికి రావలసినవి రాలేదనడంలో ఎటువంటి సందేహంలేదు. పరిశ్రమల విషయంలోకూడా పెద్దగా మనకు వచ్చేవికావని బడ్జెటు చర్చలలో అనేకమంది చెప్పారు. మంత్రిగారుకూడా అంగీకరించడం జరిగింది. **Fertilizer**

plants రెండూ మనకు పైప్రివేటు సెక్టారులోనే వచ్చాయి. అవికూడా ఎప్పుడు వస్తాయో తెలియదు. మూడు నాలుగు సంవత్సరాలలోపల కమిషన్‌లోనికి వచ్చే టట్లు లేదు. సుబ్రహ్మణ్యంగారు, మన పరిశ్రమల మంత్రిగారుకూడా చెప్పిన మరొక విషయం ఉన్నది. ఈవేళ పత్రికలలోకూడా ఉంది. కేంద్రంనుంచి ఒక బృందం వచ్చి ఒక దుక్క ఇనుము ఫ్యాక్టరీని విశాఖపట్టణంలో పెట్టడానికి ఆలోచన చేస్తున్నామని చెప్పారు. అంతవరకు సంతోషం. పత్రికలలో పతాక శీర్షికలు పడ్డాయి. విశాఖ పట్నం జిల్లావారు ఆ సంతోషంలోనుంచి నిస్పృహలోనికి వెళ్ళకుండా, పరిశ్రమల మంత్రిగారు follow up సాధిస్తారని అనుకుంటున్నాను. ఇంతకుముందు కూడా విశాఖపట్టణానికి dry dock వస్తుందనుకుంటే ఆఖరు నిముషంలో floating dock అయినది. మనకు ఉన్న limitations లోనే ప్రభుత్వం శ్రద్ధవహించి వెనుకబడిన ప్రాంతాలకు వచ్చే ఈ పరిశ్రమను సాధించడానికి పూనుకోవాలని విజ్ఞప్తి చేస్తు న్నాను. పన్నులనేవి పెద్దసమస్యగా తయారైనదని వేరే చెప్పవలసిన అవసరం లేదు. బడ్జెటు అంటే క్రొత్త పన్నులకు పర్యాయపదం అని నా అనుమానం. ఇంటి వద్ద నేను బయలుదేరుతున్నపుడే ఈసారి క్రొత్త పన్నులు ఏమిటండీ అని అడిగారు. ఈ సంవత్సరం కేంద్రప్రభుత్వం 270 కోట్లవరకు పన్నులు విధించింది. రాష్ట్ర ప్రభు త్వంకూడా మరికొన్ని పన్నులు వేయడం జరుగుతోంది. శాస్త్రీయమైన, సహేతుక మైన, న్యాయమైన పద్ధతిలో కాకుండా ఇష్టంవచ్చినట్లుగా, ప్రజల జీవన పరిస్థితులు ఏవిధంగా తారుమారు అవుతాయో ఆలోచించకుండా పన్నులు పేద, మధ్య తర గతి ప్రజానీకంపై వేయడం సవ్యమా అని అడుగుతున్నాను. పన్నులు వేయవద్దని నేను అనడంలేదు. లోక్‌సభలోను, ఈ సభలోనుకూడా పన్నులు ఇప్పటికే saturation point దాటిపోయాయి కాబట్టి అదనంగా పన్నులు విధించకుండా ప్రజల జీవిత పరిస్థితులు తల్లక్రిందులు కాకుండా ఇతర మార్గాలలో ఆదాయంవచ్చే పద్ధతు లను మేము చెప్పాము. అయినా ప్రభుత్వం roughshod గా పోతున్నది. కిరస నాయిలుపై పన్ను వేశారు, దాని ధర ఏవిధంగా పెరిగిందో తెలుసు. అయిదు రూపాయిలు అమ్మే కిరసనాయిలు డబ్బా ఎనిమిది రూపాయిలవరకు పెరిగింది. ఈవిధంగా ఆహారధాన్యాల ధరలు పెరుగుతున్నాయి; ఇతర జీవిత అవసర వస్తు వుల ధరలు పెరుగుతున్నాయి. మరొకప్రక్క నిరుద్యోగంకూడా పెరుగుతూనే ఉంది. మన ప్లానింగ్‌లో లోటు ఎక్కడ వచ్చిందో ఆలోచించవలసిన పరిస్థితి ఏర్ప డింది అనుకుంటాను. నిరుద్యోగవిషయమే తీసుకుందాం. ఇదివరకు ఉండే నిరుద్యోగం అట్లా ఉండగా క్రొత్తగా నిరుద్యోగాన్ని తయారు చేసుకున్నాము. గోల్డుకంట్రోలు ఆర్డరు ఫలితంగా స్వర్ణకారులకు నిరుద్యోగం వచ్చింది, వారి పరిస్థితి చాల అధ్వా న్నంగా ఉంది. ప్రతి పట్టణంలోను, గ్రామంలోను తిండిలేక విపరీతమైన బాధలను స్వర్ణకారులు లోనవుతున్నారు. వారు ఏ ఇతరవృత్తి అలవాటు లేనివారు. దీనమైన,

దుర్భరమైన పరిస్థితులలో ఉన్నారని చెప్పవలసిన అవసరంలేదు. ఈ సందర్భంలో గురుమూర్తిగారి ఆధ్వర్యాన ఒక కమిటీని వేసినట్లు పత్రికలలో చూచాము. వేసిన కమిటీ representative గా వున్నదా అనే విషయం అట్లా వుండగా, ఇటువంటి ప్రజల జీవన పరిస్థితులను తలక్రిందులు చేసే సమస్య వచ్చినపుడు రాజకీయ దృష్టితో కాకుండా గురుమూర్తిగారు Advisory Board అనండి, Relief Committee అనండి, అందులో అందరికి స్థానం కల్పించి సవ్యమైన పద్ధతుల్లో సమస్య పరిష్కారం చేయడానికి గట్టిగా ప్రయత్నం చేస్తారని నమ్ముతున్నాను. రెండున్నర లక్షల రూపాయిలు ఇందుకు కేటాయించారని పత్రికలలో వచ్చింది. ఈ సమస్యను పరిష్కారం చేయడానికి ఆ డబ్బు ఏమి సరిపోతుంది? హైదరాబాదు, సికిందరాబాదులోని వారలకు తప్ప మిగిలినవారికి ఇది ఖర్చుపెట్టే అవకాశం లేదని అనుకుంటున్నట్లు తెలుస్తోంది. నాకు స్పష్టమైన భోగట్టా తెలియదనుకోండి.

(Sri B. V. Siviah in the Chair.)

అయినప్పటికీ కూడా దీని గురించి piece-meal గా కళ్ళు తుడవడానికి చేసేపద్ధతి కాకుండా సవ్యమయిన పద్ధతిలో చేయాలని ఒకటి రెండు సూచనలు యిస్తున్నాను. వారికి ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ ఏ పని చేయడానికి అవకాశం ఉంటే ఆ పనికి Employment Exchanges లో priorities యిచ్చి ఉద్యోగాలు కలుగజేయడానికి ప్రయత్నించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇతర పనులు ఎక్కువ మంది చేయలేరు. 14 కేరట్ గోల్డు కేంద్రప్రభుత్వం తయారుచేసి అమ్ముతామని చెబుతున్నట్లు పత్రికలో వచ్చింది. అటువంటి అవకాశం ఉంటే 14 కేరట్ గోల్డును కోఆపరేటివ్ సొసైటీలద్వారా వారికి అమ్మి తయారయిన వస్తువులను అమ్మకం చేసే పూచీ ప్రభుత్వం వహించినప్పుడు ఆ సమస్య పరిష్కారం అవుతుంది గాని లేకపోతే ఏమాత్రం పరిష్కారం కాదనుకుంటాను. ఖాదీ అండ్ విలేజి ఇండస్ట్రీస్ కమిషను ఉంది. దానిక్రింద ఎక్కువ గ్రాంట్సు ఇచ్చి 'అయ్యా, చేసేయండి, కోఆపరేటివు సొసైటీను పెట్టేయండి' అని ఊరికనే అంటే ఉపయోగంలేదు. ఖాదీ అండ్ విలేజి ఇండస్ట్రీస్ కమీషనుద్వారా ఎలా లోన్సు ఇస్తున్నారో, అసిస్టెన్సు ఇస్తున్నారో ఆపద్ధతిలోనే గ్రాంట్సుయిచ్చి స్వర్ణకారుల సమస్యను పరిష్కరించడానికి పూనికైన గట్టి ప్రయత్నం చేస్తారని నమ్ముతున్నాను. అడ్మినిస్ట్రేటివు సర్వీసెస్ చాల ముఖ్యమైనవి. 118 కోట్ల రివిన్యూ డిమాండులో 3కే కోట్లు అడ్మినిస్ట్రేటివు సర్వీసెస్ క్రింద ఖర్చుచేస్తున్నాము. సర్వీసెస్ ఏవిధముగా ఉన్నాయనేది ముఖ్యం. రాష్ట్రంలో ఏ ప్రణాళిక అమలుజరగాలన్నా జాగ్రత్తగా, honest గా, clean గా అడ్మినిస్ట్రేషను జరగాలంటే సర్వీసెస్‌లో అసంతృప్తి లేకుండా చేయవలసిన అవసరముంది. సూపరింటెండెంటు మొదలుకొని చప్రాసీ వరకు ఏదో రకమయిన అసంతృప్తి ఉంటూనే

ఉంది. ఒకవైపునుంచి జీవన పరిస్థితులు చాల క్లిష్టంగా ఉండడం, ఇచ్చిన జీతం చాలకపోవడం, మరొకవైపునుంచి promotions and increments లేవు. Revision of Pay Scales లో అనేకమయిన anomalies ఉన్నవి. ఎంతకాలం anomalies ఆ విధముగానే ఉండాలి ? ఆరునెలల లోపుగా పూర్తిచేసి సర్వీసెస్‌లో సంతృప్తిని కలిగించవలసిన అవసరం ఎంతయినా ఉందని భావిస్తున్నాను. ఒకటి రెండు ఉదాహరణలు చెప్పదలచుకున్నాను. మైనరు ఇరిగేషను సిబ్బంది ఉంది. పూర్వం రివిన్యూ డిపార్టుమెంటు క్రింద ఉండేది. ఈరోజు ప్లానింగు డిపార్టుమెంటు చీఫ్ ఇంజనీరు. లోకల్ అడ్మినిస్ట్రేషను క్రిందికి ట్రాన్స్ఫరు చేశారు. వారికి regularization లేదు కదా. 20 సంవత్సరాలు సర్వీసు put up చేసినవారికి regularization లేదు, increments లేవు. వారికి ఏవిధముగా ఉంటుంది ? లెక్కలు మనవి చేస్తున్నాను. మైనరు ఇరిగేషను సూపర్‌వైజర్సు 21 పర్మనెంటు పోస్టులున్నాయి. అందులో ఒక్కరిని మాత్రమే confirm చేశారు. ఓవర్‌సీర్సు పోస్టులు 40 ఉన్నాయి. 20 మందిని మాత్రమే confirm చేశారు. ఆవిధముగా మైనరు ఇరిగేషను సిబ్బందిని ఎందుకు రెగ్యులరైజు చేయలేదో అర్థం కావడంలేదు. ఎలక్ట్రికల్ కార్పొరేషన్సు ఉన్నాయి. వాటిని నేషనలైజు చేశారు. రెండు మూడు సంవత్సరాలనుంచి ఆ సమస్య వస్తోంది. ఇరిగేషను మంత్రిగారికి పదేపదే చెబుతున్నాను. ఎలక్ట్రిక్ కార్పొరేషనులో బంట్రోతు మొదలుకొని అసిస్టెంటు ఇంజనీరువరకు రెగ్యులరైజేషను లేదు. ఇన్క్రిమెంటు లేదు. ఎందుకు ఆలస్యం అవుతోందో అర్థం కావడం లేదు. ఇరిగేషను మంత్రిగారు లిస్టులు పంపించాలని అడిగాము. లిస్టులు రాగానే రెగ్యులరైజు చేయడానికి ప్రయత్నం చేయాలని గట్టిగా చెప్పామని చెప్పారు. క్రిందటిసారి cut motions యిచ్చాము. ఈసారి cut motions యిచ్చాము. సంవత్సరకాలం అయినా డిపార్టుమెంటునుంచి మంత్రిగారికి భోగట్టా రాలేదంటే ఏమనాలో అర్థం కావడంలేదు. మంత్రిగారు పరిపాలన చేస్తున్నారో, డిపార్టుమెంటు చేస్తున్నదో ఎవరు సుపీరియరో అర్థం కావడంలేదు. సిన్సియరుగా తెప్పించే ప్రయత్నం చేశామని చెబుతున్నారు. తరువాత కరప్షనుగురించి ఒక విజ్ఞప్తి చేయదలచుకున్నాను. మాకు కొన్ని సందర్భాలలో కొన్ని విషయాలు తెలుస్తూ ఉంటాయి. అన్నింటికి Anti-Corruption Bureau వారివలె రుజువు సాక్ష్యం రెడీ చేయమని చెప్పాలంటే అసాధ్యమైన విషయం. ఏ శాసనసభ్యునికి అది సాధ్యం కాదు. సాధ్యమయినంతవరకు verify చేసి definite అయినంతవరకు చెబుతాము. అలా చెప్పినప్పుడు ఏమి జరుగుతోంది, స్పెసిఫిక్ కంప్లయింటు పెడితేతప్ప ఏమి చేయలేం అంటున్నారు. Specific గా చెబుదామంటే అధ్యక్షులవారు ఏమంటున్నారంటే పూర్తయిన భోగట్టా ఉంటే చెప్పండి, లేకపోతే serious allegations చేస్తున్నారు అంటున్నారు. బహుశా తమరు చెప్పడంలో ఉద్దేశ్యం ప్రివలెస్ చార్జెస్ చేయకూడ

దని అనుకుంటాను. అనవసరంగా ప్రివలస్‌గా అందరిపైన చేయడం తప్పు. అలా చేయాలని ఎవరమూ అనుకోవడంలేదు. మేముకూడా ఆలోచించుకొని బాధ్యతగా కొన్ని విషయాలను చెబుతున్నాం. ఇటువంటి సందర్భాలలో అన్యాయాలు జరిగిన వాటిని చెప్పడానికి పద్ధతిని నిర్దేశించి ఏరకమయిన పద్ధతిలో చెప్పాలో సరియైన నిర్వచనం చేస్తే యికముందు తేలికగా ఉంటుందని భావిస్తున్నాను. ఎందుకు చెబుతున్నానంటే కోఆపరేటివు షుగరు ఫ్యాక్టరీలో నేను ఒకటి చెప్పాను. మెషినరీ పర్చేజిలో అన్యాయాలు జరుగుతున్నాయని, అన్ని చోట్లానని చెప్పడంలేదు. మీదృష్టికి వచ్చిన ఒకటి రెండుచోట్ల మెషినరీ కొనడంలో, స్పేరుపార్టులు కొనడంలో ప్రయివేటువారు పుచ్చుకుంటున్నట్లు కోఆపరేటివు షుగరు ఫ్యాక్టరీవారు పుచ్చుకుంటున్నారని చెప్పినప్పుడు ఫైనాన్సు మినిస్టరుగారు **insufficient data** తో చెప్పడం బాగు లేదన్నారు. **Insufficient data** సమస్య కాదు. చెప్పినది రైటా తప్పా అని సమగ్రంగా పరిశీలించి రైటా తప్పా ఆలోచించి ఆపైన మంత్రిగారు చెబితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. అదేమీ లేకుండా **ex-parte judgement** యిస్తే చేయగలిగింది ఏమీ లేదు. అదేవిధముగా **molasses** వ్యాపారం **racket** అని చెబితే **un-parliamentary** అయితే వదిలేస్తాను. **Racket** కాదు. కొంతమంది మర్యాదస్థులే ఆ వ్యాపారం సాగిస్తున్నారు. కేంద్రప్రభుత్వం నిర్ణయించిన ధర టన్నుకి ఆరు రూపాయలు చొప్పున న్యాయంగా అమ్మాలి. చక్కెర ఫ్యాక్టరీవారు ఆరు రూపాయలకు అమ్మకం చేసేబదులు 100 రూపాయలవరకు అమ్ముతున్నారు. ఏ ఉద్దేశ్యంతో అమ్ముతున్నారో వేరే చెప్పవలసిన అవసరంలేదు. ఆరు రూపాయల ధర ఎక్కడ, నూరు రూపాయల ధర ఎక్కడ. ఈ సందర్భంలో కోఆపరేటివు షుగరు ఫ్యాక్టరీలు సహితం రాయల్టీలో టన్నుకి 40–50 రూపాయలు పుచ్చుకొంటున్నారు. వీటిపైన ఏదో ఒక **check** పెట్టండి. ధరయినా పెంచండి. సొసయిటీలకు దక్కుతుంది. మధ్యన బ్రోకర్సుకి ఎందుకు పోవలసిన అవసరం ఉంది. ఫారిన్ ఎక్సేచేంజికోసం పంపిస్తున్నామన్నారు. కొంత వెళ్ళుతుంది. కొంత **local consumption** కూడా ఉంది. ధర పెంచితే ఫ్యాక్టరీకయినా డబ్బు దక్కే అవకాశం ఉంటుంది. కరప్షను విషయం వచ్చినప్పుడు ఆల్ పార్టీ గవర్నమెంటు అయిపోతుంది, కమిటీలో అందరినీ వేస్తే అన్నారు. అట్లాంటి ప్రమాదం ఏమీలేదు. అడ్వయిజరీబోర్డును కరప్షనువిషయంలో వేస్తే జాగ్రత్తగా ఆలోచించడానికి బాగుంటుంది. మంత్రులు అనేక సందర్భాలలో **assurances** ఇస్తూ ఉంటారు. వారందరిపైన గౌరవభావముంది; వారి **assurances** పైన గౌరవముంది. తప్పకుండా అమలు జరుగుతాయని మా ఉద్దేశ్యము. వారి ఉద్దేశ్యము కూడా అదే అనుకుంటాను. కొన్ని సందర్భాలు వచ్చినపుడు మాత్రం దురదృష్టవశాత్తు అనుకున్న పద్ధతులలో **assurances** అమలుజరుగకపోవడం అనే ఒక అప్రియమయిన పని జరుగుచున్నది. ఒకటి రెండు ఘటనలు చెబుతాను. బిల్డింగ్సు

మంత్రిగారు సాధుస్వభావము కలిగినవారు. మేము చెప్పినవి వారు జాగ్రత్తగా నోట్ చేసుకుంటూ ఉంటారు. అంతవరకు సంతోషమే, ఆచరణలోకి వచ్చేటప్పటికి కొంచెం ఇబ్బందిగా ఉంది. అనకాపల్లి రైల్వే under-bridge గురించి సమస్య వచ్చింది. మ్యునిసిపలు కవున్సిలు తీర్మానంచేసి, "అయ్యా, స్టేటు గవర్నమెంటు ఖర్చు అవసరం లేకుండా ఆ వాటాకూడా మేమే చెల్లించుకొని మొత్తం approach roads construct చేస్తాం. కాబట్టి Under-bridge ని మూడవ ప్లానులో చేర్పించండి" అన్నారు. సంవత్సరంనుంచి చెబుతున్నాము. ఇంతకుముందు అసెంబ్లీలో చెప్పాము. ఈ అసెంబ్లీలో చెప్పారు. 27 వ తేదీన on the floor of the Assembly announce చేశారు, తప్పకుండా మూడవప్లానులో కలుపుతామన్నారు. ఆఫీసుకువెళ్ళి కనుక్కొంటే అది ఏమీలేదు. తెనాలికి ఇచ్చాము అని అన్నారు. సంతోషమే. అక్కడ ఇవ్వవద్దు అని అనడములేదు. న్యాయమైనచోట, అవసరమైనచోట ఇవ్వాలని మా కోరిక. డబ్బు ఖర్చు లేదు. మునిసిపాలిటీ తంటాలుపడుతుందన్నపుడు ఎందుకు ఇవ్వకూడదని మా కోరిక. ఇక కాళహస్తి కోఆపరేటివ్ లాండ్ మార్ట్ గేజి బ్యాంకు గురించి ప్రభుత్వము దృష్టికి తీసుకొనివస్తాను. రాజకీయ వివక్షత ఎప్పుడూ లేదని ఫైనాన్సు మినిష్టరుగారు చెప్పారు, సంతోషమే, ఆచరణలోకూడ అదేవిధముగా జరిగితే సంతోషిస్తాము. జరుగుతున్నది ఏమిటి ? ఆ బ్యాంకులో చేరిన మెజారిటీ సభ్యులను బయటపెట్టి బ్యాంకును register చేసి డైరెక్టర్లబోర్డును nominate చేయడము జరిగింది. రాజకీయ వివక్షత లేనినాడు రు 75,000/- లు share capital చెల్లించుకొన్న మెంబర్సు ఏ కారణాలవల్ల బయటవుంచారని అడుగుతున్నాను. అది న్యాయమైన పద్ధతికాదు. మంత్రిగారికి తెలియకపోవచ్చు కాబట్టి అటువంటివి లేకుండా చేయడానికి ప్రయత్నము చేయాలని మనవి చేస్తున్నాను.

ఇక రెవెన్యూ పద్దు. రెవెన్యూ మినిష్టరుగారికి specific గా అనేక complaints ఇస్తున్నాము. అవికూడ నేను చెప్పినట్లుగా అమలు జరిపితే సంతోషమే. విశాఖపట్టణం జిల్లాలో ఒక estate village వుంది. ఆ గ్రామములో 1-7-1945 తరువాత ఇచ్చిన పట్టాలన్నింటికి బోర్డు confirm చేస్తేతప్ప పట్టాలు కావు అని ప్రకాశం పంతులుగారు మంత్రిగావున్న కాలములో ఒక ఆర్డరు వచ్చినది. ఆ భూములు విలువ అయిన భూములు. House sites కి కూడ పనికివస్తాయి. అటువంటిదానిని ఒక ఉన్నతాధికారి binamy transaction లాంటిది జరిపి బోర్డుచేత ఆ పట్టాలను confirm చేయించడం జరిగింది. బోర్డు ఆమోదముద్ర వేసినది. ఇది చాల చిన్న complaint. చేయదలచుకొంటే మంత్రిగారు 2 నిమిషాలలో చేయవచ్చు. సంవత్సరమయి చెప్పినా ఇంతవరకు జరగలేదు, "ఎంత పెద్ద అధికారి అయినాసరే, ఏమైనసరే చేయవలసినదే. తప్పకుండా చూస్తాము" అని ఆర్థికమంత్రిగారు చెప్పారు. అలా జరగాలనే మా కోరిక. అలా జరిగితేనే మంత్రులు ఇచ్చిన

assurances పైన confidence పెరుగుతుంది అని మనవిచేస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి రెడ్డి రత్నమ్మ (రామాయన్ పేట): అధ్యక్షా, రామాయంపేట నియోజక వర్గములో నీటిపారుదల సౌకర్యములు లేవు. వ్యవసాయము అంతా బావులద్వారానే జరుగుతున్నది. ఎంత కష్టపడినప్పటికి ఒకప్రక్క పండడము, ఇకొంకప్రక్క పంట ఎండిపోవడము జరుగుతున్నది Electricity ఇచ్చినట్లయితే రైతులు బావులద్వారా సాగుచేసుకొనుటకు వీలు ఏర్పడుతుంది. బావులద్వారా సాగు చేసుకొనుటకు current కావాలని అక్కడి రైతాంగమంతా కోరినప్పటికి ఇంతవరకు ఏమీ జరగలేదు. ప్రజలకు ఆశచూపి రోజులు జరుపుతున్నాము. విత్తనాలు చల్లినదగ్గరనుంచి రైతులు మోట కట్టుకొని బ్రతుకుతున్నారు. కొన్నాళ్ల తరువాత ఆ ఎద్లు కటికవారిచేతికి పోతున్నవి. అందుచేత వెంటనే electricity ని బావుల ద్వారా వ్యవసాయం చేసుకొనే రైతాంగానికి ఇవ్వాలని మనవి చేస్తున్నాను. రామాయంపేట చౌరస్తాలో electricity centre కావాలని ప్రజలు కోరుతున్నారు. దీనివల్ల రామాయంపేటకేగాక అటు మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ ఇటు వడ్డియారం గ్రామాలకు సరఫరా అవుతుంది. ఈ విషయములో ప్రభుత్వం తగు శ్రద్ధ తీసుకోవాలని చెబుతూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం: అధ్యక్షా, ఆర్థికమంత్రిగారి చేతులలో మనము 236 కోట్లు రూపాయలు పెడుతున్నాము. కన్యాదానము చేసినతరువాత్త పిల్లను అత్తవారింటికి పంపిస్తూ అప్పగింతల సమయములో నాయనా, మీకు మా పిల్లను అప్పచెప్పాము. కాస్త కష్టపెట్టకుండా, అన్యాయము చెయ్యకుండా, పిల్లప్రాణానికి నొప్పి పెట్టకుండా, మీరు అసౌఖ్యము పొందకుండా జాగ్రత్తగా చూసుకోవాలనిచెప్పినమోస్తరుగా ఈ రాజ్యభారము వహించవలసినదని మనవి చేస్తున్నాను. ఇప్పుడున్న జాప్యాలను తగ్గించడానికి యత్నము చేయాలని మనవి చేస్తున్నాను. 4, 5 రోజులక్రిందట disciplinary proceedings విషయమై ఏదో ప్రశ్న వస్తే ఒక tabular statement ఇచ్చారు. ఉద్యోగస్థులమీద complaints Tribunal కి వెళ్ళినపుడు 4, 5 సంవత్సరాలవరకు తేలకపోతే వారికి, వారి కుటుంబములకు చాల కష్టముగా వుంటోంది. తరువాత వారిని restore చేస్తారనుకోండి. తాత్కాలికముగా 5, 6 సంవత్సరాలు act చేసి వారి అందరికి దిగులుదల వచ్చినట్లయితే వారందరికి కష్టముగా వుంటుంది. Tribunal Proceedings అన్నీ ఒక ఏడాది లోపుగా పూర్తి కావాలని మనోనిశ్చయానికి రావలసివుంది అని మనవి చేస్తున్నాను కష్టము వుంటుంది అనుకోండి. సాక్ష్యాలు వస్తాయా, తేదా అనేది తేలండి. తెప్పించుకోవాలి. సెషన్సు కేసులలో ఎలా తెప్పించుకొంటున్నామో అలాగే

సాక్ష్యాలు తెప్పించుకోవాలి. గవర్నమెంటు దగ్గర 1960 నుంచి 5, 6 files అలాగే వుండిపోయిన సంగతి మొన్న ఇచ్చిన స్టేటుమెంటులో వుంది. ఇది ఉద్యోగస్థులకు, డిపార్టుమెంటుకు, గవర్నమెంటుకు ఎంత ఇబ్బందిగా వుంటుందో ఆలోచించాలని కోరుతున్నాను. నిన్న వెంకటేశ్వర్లుగారు మాట్లాడుతూ సెంట్రల్ గవర్నమెంటు ఇక్కడ ఎవరినో prosecute చేయమని ఆదేశం ఇచ్చినట్లు, కాని మనవారు జాప్యం చేస్తున్నట్లు చెబితే అటువంటి ఆదేశం వున్నట్లు తెలియదని ముఖ్యమంత్రిగారు చెప్పారు. మాకుకూడ private గా ఏమీ ఫోగట్టాలేదు అనుకోండి. Minister of State for Finance భగత్‌గారు రాజ్యసభలో జవాబు చెప్పారు. పేపర్సులో వచ్చినది. 'Mr. Bhupesh Gupta alleged that the Economic Adviser to the Nizam of Hyderabad had purchased 10,630 TELCO shares from Government at rates lower than the market prices and transferred them to the Nizam's Charitable Trust. This has resulted in gain to the Nizam and loss to the Trust.' అని న్యూస్ పేపర్సులో వచ్చింది. Revenue Board Joint Secretary గారు వ్రాసిన ఉత్తరాలు, మన Chief Secretary గారు వ్రాసిన ఉత్తరాలు రాజ్యసభలో చదివారు. దానికి భగత్‌గారు ఇలా చెప్పారు. Mr. Bhagat said that Mr. Gupta had himself stated that the Centre had advised the Andhra Government to prosecute this person. Government of India had nothing to do with it. అని మరొక news paper లో వచ్చినది. ఆంధ్రప్రదేశ్‌కి ఇటువంటి ఫోగట్టా వచ్చినదా, లేదా అనేది మాకుకూడ చెబితే అనుమానాలు వుండవు. పెద్దపెద్ద అక్షరాలతో పత్రికలలో పడినది. అంతకన్న హెచ్చు interest ఏమీ లేదు. ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటుపైన రాజ్యసభ blame పెట్టకుండా వుండాలని, అటువంటి blame తెచ్చుకోకూడదని మనవి చేస్తున్నాను. ఇటువంటివాటన్నింటికి All India importance వస్తుంది. Telco shares అనేటప్పటికి పెద్ద పెద్ద మనుష్యులు involve అయ్యేసరికి field of effect చాల హెచ్చు అయిపోతున్నది. అటువంటి జాప్యము మన చేతులలో కాకూడదని మనవి చేస్తున్నాను. డిలేస్ అనేవిమామూలు ఎడ్మినిస్ట్రేషన్ మేటరే అనుకోండి. 1959—60 సీజనల్ అండ్ ట్రాన్స్‌రిపోర్టు మాకు ఇవాళ ఇచ్చారు. మేము దేనినిబట్టి అవునన్నదీ కాదన్నదీ గట్టిగా చెప్పగలం ? లేటెస్ట్ ఇన్ఫర్మేషన్ లేకపోతే స్టాటిస్టికల్‌గా లేకపోతే అసలే ముందుకుపోవటం ఇబ్బంది అవుతుంది.

మరో ముఖ్యవిషయం వుంది. నాదృష్టికి మూడు కేసులు వచ్చాయి. పెద్ద పోస్ట్‌లో వున్నవారిని చిన్న పోస్టులలోనికి ట్రాన్స్‌ఫర్ చేయుటం. అదేమిటని అడిగితే సేమ్ సేలరీ మీద చేస్తున్నాము కదా ఏమీ ఫరవాలేదని చెబుతున్నారు. అది సమ్మతమైన మాట కాదని మనవిచేస్తున్నాను. ఒక పోస్ట్ ఎబాలిష్ చేసినప్పుడు

సుపర్‌న్యూమరి పోస్‌చేయాలని మన రూల్సులో వున్నాయి. కాని అదికూడా పాటించలేదు. ఎమ్ప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌లో జరిగిన ఒక కేసు నా దృష్టికివచ్చింది. పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంటులో ఒక కేసు నాదృష్టికివచ్చింది. రిట్ పిటిషన్‌కు పోయిందొకటి. వీటన్నింటికి వాకు నచ్చిన జవాబు చిన్న ఉద్యోగం అయినా, స్టేటస్ తగ్గినా శాలరీతగ్గలేదుకదా, ఇబ్బంది లేదుకదా అని, అటువంటి జవాబు సవ్యంగా లేదని మనవిచేస్తున్నాను. సెక్రటరిగా వున్నవారిని తీసుకవచ్చి డిస్ట్రిక్ట్‌లో చిన్న ఉద్యోగిగా వేస్తే మనస్సు ఎంతకష్టంగా వుంటుందో ఆలోచించండి. ఎన్ని డిపార్టుమెంటులతో ఎన్ని కేసులు ఇలా జరుగుతున్నాయో లెక్కలు తెప్పించి అలా జరగకుండా చూడాలని నేను మనవి చేస్తున్నాను.

ఇక, బడ్జెటు విషయంచూస్తే-నిన్న సప్లిమెంటరి బడ్జెటు ఇచ్చారు. దానిలో ఎడిషినల్ ఎమౌంట్స్ అడిగారు. ఎందుకుహెచ్చుచేశారంటే రెండు కేసులలో తప్ప మిగిలిన వాటన్నింటికి **amount provided is not sufficient** అనిఅన్నారు. మరి మొట్టమొదటే ఎందుకు ఫోర్స్ చేయలేదు అని ప్రశ్నవేస్తే నాట్ సఫిషి. యంట్ అని అంటే రీజన్ ఏమిటో చెప్పరు. నాట్ సఫిషియంట్ అంటే అది రీజన్ కాదని నేను మనవిచేస్తున్నాను. ఇకనైనా మాకు భోగట్టా పంపించే టప్పుడు మంత్రిగారు ఇవన్నీ పరిశీలించవలసిందని నేను ప్రార్థిస్తున్నాను. పోలీసు డిపార్టుమెంటుకు మాత్రం ఇచ్చారు. వారికి డియర్‌నెస్ ఎలవెన్స్ మెర్జ్ చేశాము కాబట్టి ఎక్స్‌ట్రా 2 లక్షల చిల్లర అయినదన్నారు. ఆ హెడ్ క్రింద డియర్‌నెస్ ఎలవెన్స్ ఎంతవుందని చూస్తే 67 వేలు వుంది. అందుచేత రీజన్స్ సరిగా వ్రాయకపోతే మాకు కష్టంగా వుంటుంది. బడ్జెటు ఫ్రేమ్ చేసేటప్పుడు కమీటిలో నాన్ అఫిషియల్ మెంబర్స్ వుంటే. వారికి ట్రావెలింగ్ ఎలవెన్స్ ఇవ్వాలికదా అని వ్రాశారు. ఆసంగతి ముందుతెలియదా అంటే **it was not foreseen** అని అన్నారు. దానిని బట్టి బడ్జెటును ఎంత ఎవ్‌వర్డ్‌గా మన డిపార్టుమెంటువారు చూస్తున్నారో తెలుస్తుంది. అందువల్ల ఇటువంటివి కొంచెం జాగ్రత్తగా పరిశీలించవలసిందని నేను మనవి చేస్తున్నాను. మరో స్మాల్ ఐటమ్ చూడండి. గవర్నమెంటు హౌసెస్ ఫర్నిష్డ్ ఎమౌంట్‌ను గవర్నర్ గారి హాస్పిటాలిటి అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఛార్జెస్ క్రింద కలిపి వుంచారు. మినిష్టర్స్ హౌసెస్ ఫర్నిష్ చేయవలసిందే. కాని గవర్నర్ హాస్పిటాలిటి అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎక్స్‌పెన్డిచర్ క్రింద వుంటే 70 వేలు అయితే 4 లక్షల చిల్లర అని వేస్తే ఎవరైనా చూస్తే గుండె బ్రద్దలవుతుంది, ఇంత ఖర్చు పెడుతున్నారే అని. అలాంటివన్నీ జాగ్రత్తగా చూడాలని మనవిచేస్తున్నాను. ఎన్ని సంవత్సరాలు అయినప్పటికి రికరింగ్ ఎక్స్‌పెన్డిచర్ క్రిందవుండవలసినవి కంటింజెన్సీ క్రింద చూపిస్తున్నారు. ప్రతి

డిపార్టుమెంటుకు పెట్రోల్ అవసరమేకదా, దానిని కంటెజెన్సీలో ఎందుకు చూపవలసివచ్చింది? పెట్రోల్‌కు ఎంతఖర్చువుతుందో మాకుతెల్పితే మాకు తెలసేది కాదా. ఇటువంటివి చాలా కంటెజెన్సీలో చూపిస్తున్నారు.

(*Mr. Speaker in the Chair*)

రెంట్సు అండ్ టాక్సెస్ కూడ కంటెజెన్సీ క్రింద చూపించారు. రెంట్సు అండ్ టాక్సెస్ ఎంత ఇవ్వాలో మనకు తెలుస్తున్నప్పుడు వాటికి సెపరేట్ హెడ్డింగ్సు ఇస్తే బాగుంటుంది. ఆలిండియాకు పంపించినవి షెడ్యూల్‌లో కంటెజెన్సీస్ క్రింద చూపిస్తున్నారు మన దగ్గర సెపరేట్‌గా సబ్ హెడ్డిగ్సు ఇచ్చి చూపిస్తే బాగా తెలుస్తుంది. పోలీసు డిమాండులో వైర్‌లెస్ ప్లాంట్ మనకు పర్మెనెంటు అయిందే కదా, దానినికూడా కంటెజెన్సీక్రింద ఎందుకుచూపిస్తున్నారు? బీదవారికి స్కాలర్‌షిప్సు ఇస్తామని గవర్నమెంటు పాలసీగా నిర్ణయించుకొంది. అటువంటప్పుడు దానిని కంటెజెన్సీ క్రింద ఎందుకు చూపారు? ఏవైతే రికరింగ్ ఎక్సపెన్డిచర్‌గా వున్నయో, ఏవైతే ప్రతి డిపార్టుమెంటు రన్ చేయడానికి అవసరమో వాటన్నింటిని సపరేట్ హెడ్డింగ్సు క్రింద చూపిస్తే బాగుంటుంది. వీటన్నింటికంటె పెద్దది రోడ్ ట్రాన్స్‌పోర్ట్‌ను అదర్ చార్జెస్ క్రింద వేశారు. ఇది ఏమి న్యాయమని అడుగుతున్నాను. ఇంత పెద్ద పుస్తకంలో, ఇంత పెద్ద బడ్జెటు ఎస్టిమేట్సులో దాని మాటలేదు. ఆ పుస్తకంలో ప్లాన్ ప్రాజెక్టు అని మాత్రమే వ్రాశారుకాని, టోటల్ ఎమౌంటు వుందికాని డిటైల్సు లేవు. ఇలా పెట్టటంవల్ల లెజిస్లేషన్‌లో చర్చనుండి తప్పిపోతాయి. ఎలక్ట్రిసిటి బోర్డును అలాగే చూపారు. ఇది బుద్ధిపూర్వకంగా చేశారని నేను అనను. ఏకారణంచేతనో ఇట్లా జరిగింది కనుక తిరిగి మార్చ వలసినదని మనవి చేస్తున్నాను.

మరో విషయంచెప్పి సెలవు తీసుకొంటాను. మేము నేర్చియో, నేర్వకో ఎన్నుకోబడి ఇక్కడకు వచ్చాము. వచ్చిన తరువాత ఇక్కడ కూర్చునేవారందరికీ మంత్రులకు ఎంత స్వేచ్ఛాభావం వుంటుందో అంత స్వేచ్ఛాభావంతో మెలుగుకొనే అవకాశం గవర్నమెంటు మాకు కల్పించాలని మనవిచేస్తున్నాను. మేము కల్పించలేదా మీరెందుకలా అంటున్నారని అనవచ్చు. మంత్రిగారి పేరుకూడా చెప్పారు. "మీరు మీ ఇష్టం వచ్చినట్లు రిపోర్టులు వ్రాస్తారు, వారికి ఇద్దరు మనుష్యులు వున్నారు. వారికి పార్టీ లేదు, ఏమీలేదు, వారు మాట్లాడితే మీరు కాటికాయంత అక్షరాలతో మీరు అచ్చువేస్తున్నారు, మేము చెప్పింది తగ్గించి వేస్తున్నారు." అని చెబితే ప్రెస్‌వారికి మాపై ఎలాంటి ప్రభావం వుంటుంది? పేర్లతో సహా చెబితే ఇక్కడ మా స్వేచ్ఛాభావం తగ్గిపోతుందని మనవి చేస్తున్నాను. ఇకమీదనైనా

మా అందరకూ స్వేచ్ఛాభావం వచ్చేవిధంగా మంత్రుల ప్రవర్తనలో, వాక్య ధోరణిలో మార్పులు చేసుకోవాలని నేను మనవిచేస్తున్నాను. కాంప్సుకు వెళ్ళినప్పుడు బుద్ధి పూర్వకంగానో లేక అలవాటు చేతనో మంత్రులు అంటూవుంటారు కొన్ని కొన్ని మాటలు. నాకు స్వయంగా తెలుసు. వారు పార్టీవిచక్షణ తీసుకువస్తారు. వెళ్ళేవాడు గవర్నమెంటు దగ్గరకు వెడుతున్నాడు, మూడుకోట్ల ఆంధ్రులలో ఒకడైనవాడు మూడుకోట్ల ఆంధ్రులలో మంత్రి అయిన ఒకరివద్దకు వెడుతున్నాడు. అటువంటి సమయాల్లో ఇతడు ఏపార్టీవాడు అన్న ప్రశ్న మనస్సులో ఉదయించరాదు. ఉదయించినప్పటికీ పెదవిదాటి ఇతరులకురాకూడదు. నాకీ విధంగా ఇష్టంవచ్చిందని ఒకరు వెళ్ళి మంత్రిగారికి చెప్పుకొంటే మంత్రిగారు అతనితో నువ్వు విశ్వనాధంగారికి ఉత్తరం వ్రాసుకో, లచ్చన్నగారికి ఉత్తరం వ్రాసుకో, వారు ప్రశ్నలు వేస్తారు, అప్పుడు నీపని అవుతుందని చెబితే మా అందరకూ కష్టంగావుంటుంది. ఇది పొరపాటుగా జరిగిందనుకొంటాను. ఇక మీదటనైనా ఇటువంటివి రాకుండా చూడాలని ఈ ఆంధ్రప్రదేశ్ రధచక్రం ముందుకు వెళ్ళే మార్గానికి మా బలంకూడా ఇద్దాం అనే ఉద్దేశంతో ఇక్కడకు శాసన సభ్యులుగా వచ్చాము కాని ప్రత్యేకంగా ఒకరిమీద ద్వేషంచేతకాని, రోషంచేతకాని వచ్చినవారంకాము. భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలోకి ఆంధ్రప్రదేశ్ మకుటాయమానంగా వుండేటట్లుగా చేయాలనే ఉద్దేశంతోనే ఇక్కడకు వచ్చాము. ఇందాక చెప్పినట్లుగా 265 కోట్ల రూపాయల రాజ్యం (ప్రభుత్వ) చేతుల్లో పెట్టాము, కష్టములు లేకుండా ఈ సంవత్సరం పరిపాలనను సవ్యంగా నడిపి కీర్తి పొందండని మనవిచేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

Sri R. Dasaradha Rama Reddy: Mr. Speaker, Sir, A few days ago the hon. member from Sattenapalli has stated that the Government has been borrowing money on public credit without the sanction of the Legislature and that it will be necessary for the Legislature to sanction the same. In this connection, I wish to bring to the notice of the House the Constitutional provision. Article 293 of the Constitution of India says:

> "Subject to the provisions of this article, the executive power of a State extends to borrowing within the territory of India upon the security of the Consolidated Fund of the State within such limits, if

any, as may from time to time be fixed by the Legislature of such State by law and to the giving of guarantees within such limits, if any, as may be so fixed."

This provision is copied almost from the provision of the Government of India Act under Section 162. There fore, as the provision now stands or as it stood under the provision of the Government of India Act, as far as India is concerned, the power is not vested in the Legislature but is vested in the Executive.

As far as the United States of America is concerned, under its Constitution, the power is conferred on the Congress to borrow money on the credit of the United States of America. Similarly in Canada and Australia also the power is conferred on the Parliament of Canada or on the Parliament of Australia and in those places it is absolutely necessary, before money is borrowed on the public debt, that the sanction of the Legislature should be obtained and Government requires the authority of the House.

As far as India is concerned, my submission is that under the provisions of the Constitution, the Executive is absolutely empowered to borrow such debt without reference to the Legislature but at the same time if the Legislature so thinks to fix any limit then within that limit alone Government will have to operate.

There is one other matter, Sir, with regard to the irrigations scheme which has been sanctioned at the end of 1961 in Nellore District, known as Racherlapadu scheme in Kovvur taluk at a cost of Rs. 8 lakhs and it is approved by the Government. The proposal itself is in two parts. The first part consists of the Government spending Rs. 5,000/- for digging the channels to a certain extent and the second part consists of the efforts of the

several villagers to dig their own channels to carry water to their own lands. This scheme as suggested has been approved by the Government and also is being executed. My submission is that the proposal itself was made more than five years ago and several of the villagers who have then undertaken to dig these channels, and take water to their own fields now find difficult. They are offering to the Government that they will be willing to pay all the cost thereof if the Government is going to take it subsequent to the exeavation of the channels and water is made available to them by means of paying a certain amount in respect of each acre of land. I, therefore, suggest that the Government may reconsider the proposal. Since Government is now in possession of larger funds for minor irrigation, this may also be examined by the Government and the benefit may be given to the ten villagers who are entitled to water their lands, which is nearly more than half of the lands that are to be irrigated under the scheme.

I thank you, Sir, for having given me this opportunity.

శ్రీ బి. నాగభూషణరావు ; అధ్యక్షా, ఈబడ్జెటు సమావేశము అంతము కానున్నది. ఈ సందర్భములో కొన్ని ముఖ్యమైన విషయాల గురించి నేను మరల మీముందు పెట్టుచూ కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. లా అండ్ ఆర్డర్ విషయములో మనము డబ్బు ఏదైతే ఖర్చుపెట్టుతున్నామో అది వృధా అగుతున్నదేమోయని అనుకోవలసి యున్నది. కందుకుంటగ్రామ విషయంలో కాల్ ఎటెన్షన్ మోషిన్‌కు Chief Minister గారు చెప్పిన జవాబు నిజముగా నాకు సంతృప్తిని కలిగించలేదు. ఇద్దరు కానిస్టేబుల్స్‌ను కొట్టినారు, కాబట్టి అక్కడ సంఘర్షణ జరిగింది, అనడం చాలా అన్యాయంగా వుంది. ఆగ్రామములో రైతులు 400 వందల మంది 10 సంవత్సరాల నుండి అనుభవించుచున్న భూములనుండి తొలగించడానికి ఆ జాగీర్ దార్ చేసిన ప్రయత్నం వల్ల ఆయిద్దరు దెబ్బలు తిన్నారేమో గాని 400 మందిని మూడురోజులు వరుసగా పోలీసులుకాదు. మిలటరీ వాళ్ళచేత బాధించడం. ఎంత అన్యాయమో దానిని ప్రభుత్వము తిరిగి ఆలోచించాలి. 8 ఎకరాల పొలమువున్న వరిపంటకు ఈరోజువరకు కోతపడలేదు. దానిని కోయనివ్వడం లేదు. పోలీసులు అక్కడవుండి అటకాయించుతున్నారన్న విషయం ప్రభుత్వము తెలుసుకోవాలి. యిప్పటికైనా తిరిగి ఒకసారి పునరాలోచన

చేసి పోలీసులను అక్కడినుండి దూరం చేసి అక్కడి రైతులకు శాంతిని కలుగ చేయాలని, తమ పొలాలు దున్నుకొని సుఖంగా జీవించేనట్లు చేయాలని, పోలీసు డిపార్టుమెంటుకు మనవిచేయుచున్నాను. ప్రభుత్వముకూడా యీ విషయములో శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. లేకపోయినట్లయితే మనము ఈనాడు గ్రాంట్లు ఇవ్వడమే వృధా అవుతుందని చెప్పకతప్పడం లేదు.

ఇదే సందర్భములో వరంగల్ నగరములో ఏడవతారీఖురోజున అర్ధరాత్రి వేళ పోలీసుల సహాయంతో మస్తాన్ రెడ్డి బీదకార్మికునియొక్క భూమిని వశపరచు కున్న దుస్సంఘటన చాలా విచారకరం. హైదాబాదులో ప్రత్యేకపోలీస్ చాలా బాగా పనిచేస్తుందని మేము వింటున్నాము. Law and order maintain చేయడంలో, యిటువంటి శాఖ భారతదేశములో మొత్తం చాల బాగుంటుందని నేను కోరుతున్నాను.

Mr. Speaker: ఈ కేసులుకూడా పెండింగ్‌లో వున్నవా ?

శ్రీ బి. నాగభూషణరావు : సివిల్ కోర్టులో పెండింగ్‌గా వున్నవి. హైకోర్టు రైతులభూములని ఆర్డర్ వేసినది, తరువాత రైతులు పదిసంవత్సరాల నుండి వారి ఆధీనంలో ఆభూములు ఉంచుకున్నారు, కలెక్టరుగారికి పన్నులువారు చెల్లించుచున్నారు అది చెప్పితే కండ్లకునీళ్లు నాకే వస్తున్నాయి.

Mr. Speaker : సరె. అయితే నేను చెప్పేదేమిటంటే Has the Civil Court given any decision ?

Sri B. Nagabhushana Rao : Yes, Sir. The High Court has given it.

Mr. Speaker : Then it is all right. Finally it is settled.

శ్రీ బి. నాగభూషణరావు : అవునండి execute కాలేదు.

మిస్టర్ స్పీకర్ : కోర్టుద్వారా మీరు Executive Proceeding start చేయ వచ్చుగా ?

శ్రీ బి. నాగభూషణరావు : అక్కడ జరుతూనే వుందండి.

మిష్టర్ స్పీకర్ : మరి. ఇంకేమి ?

శ్రీ బి. నాగభూషణరావు: జరుగుచున్నదిగాని పోలీసులు అక్కడ దున్నుకోనకుండ చేస్తున్నారు. గనుక ఎట్లు దున్నమంటారు. పోలీసులు లేకపోతే దున్నుకుంటారు. పోలీసులు అక్కడ భయపెట్టి పొలములో కాలుపెట్టనివ్వరు.

Police are there to maintain law and order. If the High Court has given a Decree in your favour, the police are there to see that the Decree is executed. You seek protection of police.

Sri B. Nagabhushan Rao: But police is not giving aid. It is actually evicting them.

మిస్టర్ స్పీకర్: దయచేసి వినండి. Have you gone through the High Court Judgement?

శ్రీ బి. నాగభూషణరావు: ఎవ్వరు ......

Mr. Speaker: Once the High Court has given a decree you can start execution proceedings in the proper court and if you anticipate any trouble certainly you can seek protection of police.

Sri B. Nagabhushan Rao: Yes, Sir. The High Court has decided in their favour and the High Court has asked distribution of other land excluding those portions which are under the ryots and the collector has distributed it.

Mr. Speaker:- When the Decree is in your favour there is no difficulty in getting it executed.

శ్రీ బి. నాగభూషణరావు: భూమి దున్నవీయని యెడల ఎవరికి చెప్పుకోవాలి పోలీసులను అక్కడ దున్ననీయకుండ వుంచడమైనది. దున్నుకోనుటకు వీలున్నట్లయితే మీరన్నట్లు జరుగుచుండిగాని అసలు 400 మంది రైతులను భూమిలో కాలుపెట్టకుండ పోలీసులు వున్నారు ఎమిచేయాలి !

Mr. Speaker: How can the police obstruct the execution of the Decree? It amounts to contempt of Court.

Sri Bh. Nagabhushan Rao: It is actually being done, Sir.

Mr. Speaker: If that is so you could have brought it to the notice of the court itself. When a court has given a Decree you can see that the Decree is executed and if you require police help they are there to give you police help. On the other hand if they are themselves obstructing, then it amounts to contempt of court and you should have certainly brought it to the notice of the court.

శ్రీ బి. హెచ్. నాగభూషణరావు: పోలీసులు అటువైపువుంటె మేము ఎట్లు చేయించుకుంటాం ?

The cases are pending in the court. But meanwhile the ryots are in trouble.

Mr. Speaker: You can move the proper court for contempt of court. If the Decree officer of the court particularly the Amin or somebody, makes a report that the police are obstructing, certainly the concerned court will start contempt proceedings.

Sri Bh. Nagabhushan Rao: Then, we will move it in the High Court, Sir.

శ్రీ వంకా సత్యనారాయణ: అధ్యక్షా, కోర్టు రైతులకు అనుకూలంగా తీర్పు యిచ్చింది. అది Execute కాకుండా పోలీసులు అడ్డుపడుతున్నారు. అలాంటప్పుడు కోర్టు ఒక్కటే రక్షణా ? అసెంబ్లీ సభ్యులు ఆ విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చినప్పుడు ప్రభుత్వంకూడా తగుచర్యలు తీసుకొని కోర్టు తీర్పును అమలు జరుపు నట్లు చూడవలసిన బాధ్యత లేదా ? కోర్టుతీర్పులు అమలుకు కూడా కోర్టులకే వెళ్లవలసి వస్తే మరి పేదవారు కోర్టుతీర్పులను execute చేయించుకోవడం కష్టం అవుతుంది. కాబట్టి తమరు ఈ విషయంలో ప్రభుత్వాన్ని అమలు చేయవలసిందిగా ఆర్డరువేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

Mr. Speaker: The Government are there to maintain law and order and to execute the orders of the Court. Government are not there to defy Court; if they do so,

they will be liable for contempt of Court. Having got the decree to your favour, you must start execution proceedings through the Court and if the Government or anybody on behalf of Government obstruct, certainly they will be liable for contempt of Court.

మీకు అనుకూలంగా కోర్టు డిక్రీ యిచ్చింది. కాబట్టి దానిని అమలు జరిపే సందర్భంలో ఎవరైనా అడ్డు వస్తే వారిమీద contempt of Court proceedings క్రింద చర్య తీసుకుంటారు.

శ్రీ సి. బాలి రెడ్డి: దానిని గురించి ఎవరికీ ఎలాంటి సందేహమూలేదు. కాని న్యాయం వెంటనే జరగాలచి మాత్రం కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: ఇతర జిల్లాలను గురించి మాట్లాడుటకు సభ్యులకు హక్కు వున్నది.

Everybody has a right to refer not only to what is happening in this State but also what is happening in India provided it concerns the welfare of our people. Everybody has that inherent right given under the Constitution. You have got every right to say anything provided it is not defamatory or damaging.

ఒకవిషయం దృష్టిలో పెట్టుకోవాలి. మీకు తెలిసిన విషయాలను గురించి ఈ House లో చెప్పవచ్చు. కాని యితరుల చెప్పిన దానిని ఆధారముచేసికొని చెప్పినప్పుడు ఆ విషయాలయొక్క నిజానిజాలను బాగా తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది, ఎక్కడో కడప జిల్లాకు సంబంధించినవారు శ్రీకాకుళం జిల్లాకు సంబంధించిన విషయాలను గురించి యితరులు చెప్పేదానిని ఆధారంచేసుకొని చెప్పకూడదు. కాని నాగభూషణ రావుగారు చెప్పినటువంటిది అసమంజసము irrelevant అని చెప్పడంలేదు. మీరు కోర్టుకుపోయిన తరువాత మాకు అనుకూలంగా decree వున్నప్పుడు దానిని అమలు జరిపే సందర్భంలో పోలీసులు ఆటంకం కలిగిస్తే they are liable for contempt of court proceedings అని చెప్పుతున్నాను.

శ్రీ సి. బాలిరెడ్డి: (పులివెందల) తెలియని విషయాలను గురించి చెప్పడం కాదు. మామూలుగా పల్లెలలో యిండ్లను ఆక్రమించుకోవాలని వస్తుంది. ఆ

విధంగా ఆక్రమించుకోబోతే అవతల పార్టీవారు యింటికి ఎగాలు వేస్తారు. అప్పుడు మేముపోయి పోలీసులను అడిగితే వారు రావడంలేదు. మేము యింటిని ఆక్రమించుకోవలసిందిగా వచ్చినటువంటి ఆర్డరును—పోలీసు వారికి చూపించినా వారు, "మీరు వెళ్ళి కొట్లాడండి—ఆ తరువాత మేమువచ్చి కేసుపెడతామని చెబుతారు. ఇలాంటి సంఘటనలు చాలా జరుగుతూవుంటాయి.

మిష్టర్ స్పీకర్ : ఆ విషయాలు నాకుతెలుసు. పోలీసువారు సాధారణంగా ఏమైనా జరిగిందా అని అడుగుతారు. ఏమీ జరుగలేదని చెబితే రారు. మీరు కూనీలు చేసుకోండి తరువాత మేము వస్తాము అని చెబుతారు. ఇది కాంగ్రెసు ప్రభుత్వంలోనే జరగటంలేదు. పూర్వకాలంనుండి కూడ పోలీసు ప్రవర్తన అలాగే వున్నది. పోలీసులలోనూ ప్రజలలోనూ నీతిలేదు. కాబట్టి ఆ విధంగా జరుగుతున్నది. అందువల్ల ఒకప్పుడు ఒకరూ, మరొకప్పుడు మరొకరు victims కావచ్చు. ఇవన్నీ మామూలుగా పరిగే విషయాలే. ఎవరిచేయి పైచేయి అయితే వారిదే జరుగుతుంది. వాటిని గురించి Law and Order సరిగా maintain చెయ్యడం లేదని పోలీసువారు ఆవిధంగా ప్రవర్తిస్తున్నారంటే అది మామూలుగా జరిగేదే, నాగభూషణరావు గారు High Court తమకు అనుకూలంగా తీర్పు యిచ్చిందని అంటున్నారు. అందువల్ల ఆ decree execution కు కోర్టుద్వారా పోలీసు వారి సహాయాన్ని అడుగవచ్చునని చెబుతున్నాను.

శ్రీ బి, నాగభూషణరావు : అధ్యక్షా, నన్ను మీరు తప్పు అర్థంచేసుకున్నారు. Court of wards లో కేసు పెట్టబడింది. వారి వారసత్వ తగాదా తీర్చడానికి court of wards High Court కు refer చేశారు, రైతుల స్వాధీనంలోవున్న భూమిని వారికి వదలి పెట్టి వారికి Sales Certificate యివ్వాలనీ, మిగతా భూములను జాగీర్దారులకు పంచి పెట్టమని High Court తీర్పు యిచ్చింది. ఈ తీర్పును ఆధారం చేసుకొని Collector వారి భూములను allocate చేశారు. కాని జాగీర్దార్లు తమకు allocate చేసిన భూములలో ఈ రైతులకు యివ్వబడిన భూములుకూడా వున్నాయని వాటినిలాక్కొనుటకు ప్రయత్నంచేస్తున్నారు. ఆ విషయం గురించి Collector, R. D. O. enquiry చేసి వెళ్ళిన తరువాత ఆ రైతులను కొట్టారు. మరలా వారిని జైలులో పెట్టారు. ఆ విషయం గురించి ముఖ్యమంత్రిగారికి memorandum పంపినా యింతవరకూ ఎటువంటి చర్య తీసుకోలేదు. అయినా ఆ విషయంలో ఎక్కువగా press చేయకుండా అక్కడ వున్న పోలీసులను తీసివేయించి వచ్చే వర్షాకాలంలో అయినా ఆ భూములను రైతులు దున్నుకునే అవకాశాన్ని కల్గించి న్యాయం చేకూర్చాలని మీతో మనవి చేస్తున్నాను. ఇది సివిల్ నేచరు గాన సివిల్ కోర్టులకు వెళ్లివారుభూములను తీసు

కోవాలని ముఖ్యమంత్రిగారు చెప్పారు. అందుకు నాకేమీ అభ్యంతరంలేదు. వారు ఆవిధంగా కోర్టులకు వెళ్లడానికి సిద్ధంగా వున్నారు. కాని might is right అనే భావంతో డబ్బువున్నవారుగాన, guest house లో Superintendent అనే భావంతోనూ పోలీసుల అండతోనూ జాగీదార్లు రైతులను భూములనుండి తొలగింప ప్రయత్నించడ అక్రమం అని మనవి చేస్తున్నాను.

మిష్టర్ స్పీకర్ : మీవారు దాదాపు 400 మంది వెళ్ళి యిద్దరు పోలీసు constables ను కొట్టారు. అందువల్ల పోలీసు వారిని కొట్టినట్లు మంత్రిగారు అంటున్నారు. మీరు పోలీసులను ఆక్కడినుండి తీసి వేయండి, మాయిష్టంవచ్చిన ప్రకారం మేము చేసు కుంటాము, ఎక్కడో హైదరాబాదులో వున్న జాగీదార్లకు సంబంధం లేదు అంటున్నారు.

శ్రీ బి. నాగభూషణరావు : మా భూములకు గీత గీచి యిస్తే ఆ భూములనే దున్నుకుంటాము. వేరే భూములకు పోమని సభాముఖాన చెబుతున్నాను. కలెక్టరు గార్ని రాళ్ళు వేసి యిమ్మనండి......

మిష్టర్ స్పీకర్ : పోలీసువారు ఆ గ్రామంలో శాంతిని నెల కొల్పుటకు వారి duty లో ఆక్కడ వున్నారు. మీరు వారిని తీసెయ్యమంటున్నారు. వారు ఒక వేళ ఒక పార్టీతో కలసిపోయి అక్రమాలు చేస్తుంటే I can understand your view point.

శ్రీ బి. నాగభూషణరావు : రెవిన్యూ మంత్రిగారి అధ్వర్యంలో enquiry జరిపించి మాకు ఎంతవరకు హక్కు వుందని చెబితే అంతవరకే దున్నుకుంటాము. వచ్చే వర్షాకాలం లోపల ఆ enquiry పూర్తి అయ్యేట్లు చూడండి. అంతవరకూ మేము ఊరికేవుంటాము. ఆ వార్డులో మాకు ఎంత వుంటే అంతే యిప్పించండి. పందికుంట గ్రామంలో జరుగుతున్న ఈ అన్యాయాన్ని గురించి enquiry వెంటనే చేయించమని కోరుతున్నాను. ఇక వరంగల్లులో మస్తాన్ రెడ్డికి చెందిన దాదాపు 50 వేలు ఖరీదు చేయగల ఒక house plot ను దాదాపు వందమంది గుండాలు ఒక అర్ధరాత్రివేళ ఆక్రమించుకొని ఒక సాయిబుకు దానినియిప్పించారు. ఈ గుండాలకు పోలీసువారి మద్దతుకూడా వున్నది. Registration గాని మరి యితరమైన ఏ హక్కులు లేనటువంటి ఒక వ్యక్తికి Registration గల మరొక వ్యక్తినుండి ఈ విధంగా భూమిని లాక్కొని స్వాధీనం చేయడం చాల విచారకరం. 7 వ తారీఖున నేను ఈ house లో వున్నందున అచటికి పోలేక పోయాను. ఆ విషయం గురించి కలెక్టరుకు, I.G.P. కి memorandums telegrams పంపించారు. కాని యింతవరకు ఎటువంటి చర్యతీసుకోబడలేదు. అందువల్ల మస్తాన్

రెడ్డి అయన భార్య పిల్లలూ ఆ plot మీద నిలబడి రోజూ వందలాది ప్రజలకు తమ మొర చెప్పుకుంటున్నారు. కాని ఆలకించే వారు ఎవరూ లేరు. ఇలా ప్రవర్తిస్తున్నది ఈనాడు పోలీసు శాఖ. అయితే సిటీలో క్రొత్తగా ప్రారంభించిన Branches చాలా బాగా పని చేస్తున్నవి. కాబట్టి ఆ విషయంలో తగుచర్య తీసు కోవాలని కోరుతున్నాను. తరువాత వరంగల్లులో వెయ్యిమంది స్వర్ణ కారులు......

Mr. Speaker : We have discussed enough about them. ప్రతి రోజూ మనం ఆ విషయం గురించి మాట్లాడుతూనే వున్నాం.

శ్రీ బి. నాగభూషణరావు : ఒక్క విషయం మాత్రమే మనవి చేస్తాను, Co-operative Societies పెట్టి వారికి సహాయం చేయాలని కోరుతున్నాను. వరంగల్ మునిసిపాలిటీలో గత ఎన్నికలలో గెలిచిన సభ్యులు వున్నారు, క్రొత్తసభ్యులూ వున్నారు. దాని నిర్వాహణ పద్ధతిని గమనిస్తే చాలా విచారం వేస్తుంది. ఒక యింటికి permission గాని ఒక క్రొత్త రోడ్డు గాని ఒక నీటి కుళాయిగాని వేయరు. నీటి సప్లయి బహుదారుణంగా వుంది. 40 వేలమందికి సరిపోయే నీటిని లక్ష అరవై వేలమందికి యిప్పుడు యిస్తున్నారు. ఎండాకాలంలో ఒక గంట కూడా నీరు రావటంలేదు. అందువల్ల ఈ కౌన్సిల్‌ను supersede చేసి ప్రభుత్వమే రెండు మూడు సంవత్సరాలు పరిపాలిస్తే విజయవాడ బాగుపడినట్లు బాగుపడుతుందని నేను అభిప్రాయ పడుతున్నాను. వరంగల్లులో Engineering, Medical colleges పెట్టబడినవి. అది 1,5000 జనాభాగల పట్టణం. అంతేగాక 4,5 జిల్లాలనుండి అక్కడికి విద్యార్థులు వస్తున్నారు. కాని అక్కడ ఒక స్త్రీల కళాశాల లేనందున బాలికలు యిబ్బంది పడుతున్నారు. అందువల్ల ప్రభుత్వము మరొక్కసారి స్త్రీల కళాశాల స్థాపనగురించి ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు : (పాతపట్నం) అధ్యక్షా, ఈ Appropriation Bill ను నేను బలపరుస్తూ, కొన్ని ముఖ్యమైన విషయాలను మాత్రం మంత్రిగారి దృష్టికి తీసుకురావాలని అనుకొంటున్నాను. ముఖ్యంగా మన కాంగ్రెస్ ప్రభుత్వాలు దేశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను సాగిస్తున్నవి. సాధించలేదని ఎవరు అయినా అనుకొంటే, అది చాలా పొరపాటు. ఆంధ్రదేశం ఈ 10,15 సంవత్సరాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను సాధించుకొంటూ వస్తున్నది. అయితే కొన్ని ప్రదేశములందు అశ్రద్ధ చూపడమో, లేక అక్కడ ఉన్న పరిస్థితులనుబట్టి వాటిని అభివృద్ధి చేయలేక పోవటమో జరుగుతోంది. ఈ సందర్భంలో నేనుఒక ఉదాహరణ చెబుతాను. విశాఖపట్టణం- శ్రీకాకుళం జిల్లాలను తీసుకొందాము.

ఈ రెండుజిల్లాలు అభివృద్ధి చెందడానికి అక్కడ అనేకమైన నదులు, అనేకమైన అవకాశాలు ఉన్నాయి. రమారమి 20, 15 ముఖ్యనదులు ఉన్నాయి. ఆనదుల మీద చిన్నచిన్న ఆనకట్టలు కట్టుకొని అభివృద్ధి చేసుకొంటే, చాలా ఉపయోగపడ తవి. వీటియొక్క పాతచరిత్రను తీసుకొంటే, నూటికి 75 వంతులు జమీందారి ప్రాంతం అగుటచేత, బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కాలంలో కూడా ఇది అభివృద్ధి చెందడానికి వీలులేకపోయింది. అక్కడ గవర్నమెంటు తాలూకాలుఉంటే వాటి యొక్క అభివృద్ధికూడా సరిగ్గా జరుగలేదు. ఈ అన్ని కారణాలవల్ల ఎంతో విస్తీర్ణంగల ఈరెండు ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందలేకపోయాయి. ఇందుకు నేను ఒకసలహా చెప్పదలచుకొన్నాను. తెలంగాణా, రాయలసీమలు చాలా వెనుక బడిన ప్రాంతాలు. రాయలసీమకు ప్రత్యేకంగా అభివృద్ధి సంఘాన్ని వేయటంవల్ల అది కొంతవరకు అభివృద్ధి చెందడానికి అవకాశం వచ్చింది. ఈనాడు తెలంగాణా కూడా చాలా వెనుకబడిన ప్రాంతం. దానికి ప్రత్యేకంగా ఒక Regional Committeeని వేసి రక్షణలు కల్పిస్తూ అభివృద్ధి చేస్తున్నారు. అందుచేత ఆర్థికశాఖా మాత్యులు శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలకు ప్రత్యేకమైన అభివృద్ధి బోర్డులను వేసి, తర్వాత ఆరెండు జిల్లాల అభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నాను. అక్కడ అనేకమైన అవకాశాలుఉన్నాయి. వ్యవసాయ రంగంలో ఆంధ్రదేశానికి supply చేయవలసినంత పంటలు పండించి ఇవ్వగలవు కనుక ప్రభుత్వం ఒక అభివృద్ధిబోర్డును వేసి, దానికి 20కోట్లు రూపాయలు ఇచ్చినట్లయితే, 5 సంవత్సరాలలో ఈరెండు జిల్లాలు సస్యశ్యామలమై అనేకవిధాలుగా అభివృద్ధి చెందుతాయి. అక్కడ దారి ద్ర్యం అనేది లేకుండా పోతుంది. రెండువందలమైళ్ళ పొడవున సముద్రపుకోస్తా ఉంది. చేపల పరిశ్రమను అభివృద్ధి చేసుకోవడానికి అనేకమైన అవకాశాలుఉన్నాయి. వాటినికూడా అభివృద్ధి చేసుకోవచ్చు. ఈ రెంటిమధ్యను First Class అయిన భూములు ఉన్నవి. మరియు బాహుదా, మహేంద్ర-తనయి, వంశధార, నాగా వళి, స్వర్ణముఖి మొదలైన మహానదులు ఉన్నవి. విశాఖ పట్టణంలో వరాహా, శారదా మొదలైన నదులు ఉన్నవి. భగవంతుడు ఈ రెండు జిల్లాలకు అనేకమైన సౌకర్యములు యిచ్చాడు, కాని ఉపయోగించుకోవడంలో చాలా అశ్రద్ధజరుగు తోంది కాబట్టి ప్రభుత్వం ఈరెండుజిల్లాలకు ప్రత్యేకంగా Development Boardను వేయాలని కోరుతున్నాను. Village Officers విషయంలో ఒక్కవిషయం చెప్ప దలచుకొన్నాను. Village Officers కు వంశపారంపర్యహక్కులేదని సుప్రీమ్ కోర్టు తీర్పు యిచ్చిన తర్వాత దానిని అడ్డడానికి ఎవరికి హక్కులేదు. ఒకవైపు ప్రభుత్వం Village Officers ను తీసివేస్తాం అంటూనే, వాళ్ళను త్రిశంకుస్వర్గంలో పెట్టినట్టుగా ఉంచుతూ, వాళ్ళచేత పనులు చేయించలేకపోతోంది. ఈనాడు తాలూకాలలోని ఆఫీసర్లు, తహసీల్దార్లు ఏకారణం లేకుండా వాళ్ళను dismiss చేస్తు

న్నారు. ఏమైనా చార్జీలు ఉంటేdismiss చేయమనండి, Slackness of work అనే పేరుతో ఈనాడు ప్రభుత్వం ఎంతమంది తహసీల్దార్లను dismiss చేసింది, suspend చేసింది అని అడుగుతున్నాను. 10వేల రూపాయలు వసూలుచేసి, వెయ్యిన్నర రూపాయలు వసూలు చేయలేకపోతే slackness of work పేరుచెప్పి, ఎంతో మంది ఉద్యోగస్తులను You are removed from service అని అంటున్నారు. లేక పోతే suspend చేస్తున్నాం అంటున్నారు. Village Officersకు గౌరవమైన స్థానం ఇవ్వకుండా వారిని Revenue Inspectors, చేతుల్లోను, తహసీల్దార చేతుల్లోనుబానిసలుగా పెట్టడం ప్రభుత్వానికి న్యాయంకాదు. ప్రభుత్వం ఈవిషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని కోరుతున్నాను. గ్రామాలకు నాయకత్వం వహిస్తున్న Village Offiicers లో దొంగలు ఉంటే, తప్పుచేస్తే శిక్షించవచ్చు. మాకు ఏమీ అభ్యంతరము లేదు. ఈనాడు గ్రామాలకు నాయకత్వం వహిస్తూ, Democracy ని రక్షించడానికి పూనుకొంటున్నవారిని' మనం ఎవరో ఉద్యోగస్తులు, బానిసలుగా భావించడం మంచిదికాదని మనవి చేస్తున్నాను. ఇంకో ముఖ్యమైన విషయంఏమిటంటే నిన్న debateను wind up చేస్తూ ఒక కమ్యూనిస్టు సోదరుడు 4,5 గురిని ఎందుకు అరెస్టు చేయాలి. శాసనసభ్యులం తప్పించుకోవాలంటే తప్పించుకోగలం. 35వేలమంది కమ్యూనిస్టు సభ్యులు భూడా ప్రభుత్వానికి అన్యాయం చేయాలంటే చేయగలం అని ప్రభుత్వాన్ని చాలెంజి చేశారు.........

మేము ఏమైనా చేయగలం అన్నప్పుడు ఇక్కడఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం దాని నెంతమాత్రం అంగీకరించదు. వారు ఆవిధంగా చేయడానికి ప్రయత్నిస్తే కమ్యూనిస్టు పార్టీని wind చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇక్కడ పోలీసులుకూడా గట్టిగా ఉన్నారు. ప్రతివిషయంలోభూడా కాచుకొని ఉంటున్నారు. అందుచేతనే జడిపింపులకు ఈ ప్రభుత్వం జడవదని చెబుతున్నాను. ఇంకోవిషయం ఏమిటంటే Gold Control వచ్చిన తర్వాత, ప్రభుత్వం రైతులయొక్క పరిస్థితిని గురించి బాగా ఆలోచించాలని కోరుతున్నాను. రైతులకు పూర్తిరా పరపతిపోయి ఎక్కడా అప్పుపుట్టే పరిస్థితులు ఏర్పడటం లేదు. అందుచేత ఈ శాసనం ఢిల్లీప్రభుత్వం చేసింది, మనకు సంబంధ లేదని ఊరుకోకూడదు. దాని యొక్క affects మన ప్రజానీకం మీద పడుతున్నాయి. అందుచే మన ప్రభుత్వం, ఢిల్లీ ప్రభుత్వం బాగా ఆలోచించి రైతాంగానికి alternative గా Credit Fecilites కలుగజేయాలి. లేక ఏదో ఢిల్లీప్రభుత్వం చేసిందని ఊరుకొంటే రైతాంగం చాలా తీవ్రమైన పరిస్థితులకు గురి కావలసి ఉంటుంది. ఈ పరిస్థితి ఇట్లాగునే ఉంటే, ఇదే శాసనసభలో మరల morotorium pass చేయవలసిన పరిస్థితులు వస్తాయి. ప్రభుత్వం ఏది అయినా శాసనం చేసేప్పుడు, దానివల్ల ప్రజలకు కలుగబోయే ఇబ్బందులను,

వాటిని ఎదుర్కోడానికి తగిన ఏర్పాట్లు చేయాలి. ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నప్పుడు ప్రజలకు కలిగే కష్టాలను ఏవిధంగా సరిదిద్దుకోవాలో, ప్రభుత్వం ఎప్పటికప్పుడు జాగరూకతతో వ్యవహరిస్తూ ఉండాలి. నేను మరోకసారి ఆర్థికశాఖా మాత్యులకు మనవి చేస్తున్నాను, శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలు కలిపి రమారమి 40మంది శాసనసభ్యులం ఉన్నాం. 200 మైళ్ళ పొడవు కలిగిఉంది. దీనిని అభివృద్ధి చేసుకొంటే 4 ఏళ్ళలోనే ఫలితాలు పొందడానికి అవకాశం ఉంది. ఈ 5 సంవత్సరాలలో 100కోట్లు ఖర్చుపెట్టినట్లయితేః 10, 15 సంవత్సరాలలోనే ఆసోమ్మును తీర్చుకోగల శక్తి ఈ రెండు జిల్లాలకు వస్తుంది. కాబట్టి ఈ రెండు జిల్లాలకు వెంటనే Development Board లను స్థాపించాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు : అధ్యక్షా! నిన్న చర్చ సందర్భంలో, చర్చను ముగిస్తూ ఆదినారాయణరెడ్డి చెప్పింది ఏమిటంటె బైటఉన్న 35వేల కమ్యూనిస్టులు అంటే లేని భయం జైలులోఉన్న 20మంది సభ్యులకు ఎందుకు భయపడాలి కాబట్టి వాళ్లను విడుదల చేయాలని అన్నదానికి శ్రీ లక్ష్మణదాసు గారు అంత తీవ్రంగా విమర్శించడం, బెదిరించడం మంచిది కాదని నా అభిప్రాయం. ఇకపోతే నెలరోజులనుంచి బడ్జెట్ చర్చించి, pass చేసి, వివిధశాఖలకు డబ్బు కేటాయించడం జరిగింది. వాటిని మంజూరు చేయడం జరిగింది. దానిని ఖర్చుపెట్టడానికి ఆర్థిక మంత్రిగారిచేతికి అధికారం ఇస్తు, ఒక బిల్లునుకూడా ప్రవేశపెట్టాం. మరోవిషయం మనవి చేయదలచుకొన్నాను. మార్చిలో బడ్జెటును ఆమోదిస్తున్నాము. కాని ఆడబ్బును వివిధశాఖలకు కేటాయించడంలో చాలా జాప్యంజరుగుతోంది.Department కు వచ్చేటప్పటికి అమాసాలో, లేక మార్చి endingకు రావడం జరుగుతోంది. అది ఖర్చుకాక lapse కావటమో లేక expenditure కాలేదని explanation వస్తుందనే ఉద్దేశ్యంతోటి Bogus expeditione book చేయటమో జరుగుతోంది. కాబట్టి allotment Departmentకు జరిగేటప్పుడు వెంటవెంటనే April, May నెలలలో అందేటట్టు చేయాలని మనవి చేస్తున్నాను. పోతే నర్సింగ్ పేట తాలూకాలో Multi purpose project scheme అని ఒకటివుంది. అది Central scheme. దాన్నిగుఱించి ఒక 50వేల రూపాయలో లేక లక్షరూపాయలో Debt Redemption క్రింద ఏర్పాటుచేయడం జరిగింది. ఆ Scheme sanctionచేసి దాదాపు 5 సంవత్సరాలు అయింది. కాని ఇంతవరకు ఆడబ్బు కేటాయించడం జరగలేదు. దానికి కారణం ఏమిటంటే, Debt Redemptionక్రింద ఏ ప్రకారంగా దానిని అమలు పరచాలో ఇంతవరకు Rulesలేవు. ఈ విషయం 5 సంవత్సరాల నుండి ప్రభుత్వానికి తెల్పడం జరుగుతోంది. ఏ Rules ప్రకారంగా అక్కడి కోయ

లకు, Tribesకు పంపకం చేయాలని అడిగితే, ఇంతవరకు దానికి సమధానం రాలేదు. అందుచే ఆ Debt Redemption క్రింద allot చేసినటువంటి డబ్బును మిగతా కార్య క్రమాలకు divert చేయడం జరిగింది. కాబట్టి Central Government తెచ్చిన ఈ schemeను మన ప్రభుత్వం జాప్యం చేయటం వల్లా, లేక understading కాకపో వటంవల్లా లేక ప్రత్యేకపద్ధతిని సూచించకపోవటంవల్లా, ఆడబ్బును ఖర్చుపెట్టుకోలేక పోయింది. అగ్రికల్చర్ డిపార్టుమెంటు వుంది. దానిక్రింద కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్ట బోతున్నాము. Subsidy Wells క్రింద బోలెడు డబ్బు కేటాయించడం జరిగింది. వాస్తవంగా వాటికి ఇవ్వవలసిందే. కాని ఏ ఉద్దేశముతో ఈ డబ్బు ఇవ్వబడుతుందో, ఆ ఉద్దేశము నెరవేరుతుందో లేదో చూడవలసిన అవసరం వుంది. లేకపోతే ఎన్ని కోట్ల రూపాయలు కేటాయించినా లాభంలేదు. ఉదాహరణకు West Godavari District లో Package Plan Scheme అని ఏర్పాటు చేశాము. ఆ Schemeను మిగతా Districts కు కూడా విస్తరింపచేయాలని చూస్తున్నాము. ముందటి ఏడుకు నిరుడుకు production చూసుకుంటే 12% తగ్గిపోయింది. అలాగే Reclamation of Land కు seed farms కోసం ఎంత డబ్బు అయితే ఖర్చు పెడుతున్నామో దానికి తగ్గట్టు derive చేయలేకపోతున్నాము. ఈ Appropriation క్రింద ఎంత డబ్బు అయితే ఇవ్వబడుతుందో అది సద్వినియోగం కాకపోతే లాభంలేదు. Plans success చేయాలంటే ఎన్నో resources ఉన్నట్లు మిగతా Speakers కూడా చెప్పారు. ఒక్క విషయం ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను—Excise arrears, తక్కావి arrears, Sales Tax arrears, Income Tax arrears ఇంకా ఇతర బకాయీలు ప్రభుత్వానికి పెద్ద మొత్తములో రావలసివున్నాయి. ఈమధ్య ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ, Excise మంత్రిగారు, ఒక్క తెలంగాణా ప్రాంతములోనే March ending వరకు దాదాపు నాలుగుకోట్ల 18 లక్షల 11 వేల 55 రూపాయల 80 నయాపైసలు Excise arrears ఉన్నట్లు తెలిపారు. ఈ arrears దాదాపు పది సంవత్సరములనుండి ఉంటున్నాయి. కాని ప్రభుత్వం వసూలుచేయ పూనుకోలేదు. వరంగల్ లో Toddy Tappers' Association ఉంది. 3.50 లక్షల రూపాయిల బకాయి వుంది. ఇప్పటికి రెండు సంవత్సరములు అయింది. ఒక్క దమ్మిడి అయినా వసూలు చేయగలిగారా? అటువంటివి ఎన్నో ఉన్నాయి. ఇవి irrecoverable arrears అయితే, లేక ఇవ్వలేని పేదవారిదగ్గఱనుండి రావలసివున్నవైతే వేరే విషయం. కాని అలాకాదు. పేదవారి దగ్గఱనుండి రావలసిన డబ్బును ఏదో రూపములో, బలవంతంగనో, నిర్భంధంగనో, time లో వసూలు చేయడం జరుగుతుంది. ఈ విషయమై మంత్రిగారు సెలవిస్తారా? ఇక పోతే Minor Irrigation వుంది. జిల్లాపరి

షత్తులకు, పంచాయతి సమితులకు ఇచ్చారు. బాగానే వుంది. అక్కడ Staff లేక పోవడంవల్ల పనులు సక్రమంగా జరగడంలేదు, Central Government కూడా Minor Irrigation కోసం డబ్బు కేటాయిస్తుంది. Major Irrigation Projects కోసం కోట్లకొలది రూపాయలు ఖర్చు పెట్టడం జరుగుతుంది. కాని వెంటనే దానికి తగిన return లేకపోవడంవల్ల, అప్పులు, వాటికి వడ్డీ ఎక్కువ అవుతున్నాయి. Minor Irrigation కు ప్రత్యేక attention ఇచ్చి పూర్తి చేయకపోతే, అటు Major Projects వల్ల return లేక ఇటు Minor Projects వల్ల return లేక చాలా కష్టాలను ఎదుర్కొనవలసివస్తుంది. ముఖ్యంగా నర్సంపేట తాలూకా గురించి చెబుతున్నాను. అక్కడ Multi-Purpose Project Scheme వుంది. అయిదు సంవత్సరములనుండి, ఆరు లక్షల రూపాయలు కేటాయించినప్పటికి ఖర్చు కాకుండా వున్నవి. కారణం అక్కడ కొన్ని Bridges లేకపోవడం, Tribal area కు వెళ్ళ డానికి వీలులేని పరిస్థితి. అంతేగాకుండా ఈ అయిదు సంవత్సరముల కాలములో 2½ సవత్సరాలు వర్షాకాలంవల్ల అక్కడకు వెళ్ళలేని పరిస్థితి ఏర్పడింది. ఆ ఆరు లక్షల రూపాయలు మనకు రావలసివున్నవి. ఇంకా ఖర్చుపెట్టబడలేదు. Central Government కు కూడా దానిని extend చేయాలనే ఉద్దేశం ఉంది, మనము ఆ డబ్బును lapse చేసుకొనకుండా, ఆ Scheme ను ఆరు నెలలవరకో, ఒక సంవత్సరమువరకో extend చేసి ఖర్చుపెట్టడానికి ఉపాయాలు ఆలోచించాలి.

ఇక పోతే prohibition విషయం. దానిని scrap చేయాలని చాలాసార్లు చెప్పడం జరిగింది. 1-4-1961 వరకు Police Department వారు దానిని చూసుకొనేవారు. కాని 1-4-1961 తరువాతనుండి Prohibition Department చూసుకొంటుంది. 1-4-1961 నుండి 31-12-1961 వరకు దీనిపైన 21 లక్షల 30 వేల 970 రూపాయలు ఖర్చు అయినట్లు ప్రశ్నల సందర్భములో వెల్లడించడం జరిగింది. ఒకవైపు ఆదాయం పోయింది-రెండవవైపు Police Department maintain చేసినప్పుడు లేని ఖర్చును ఇప్పుడు సంపాయించుకొన్నాము. నీరా Societies ను auction చేస్తున్నాము. అది కల్లు రూపములో వస్తుందో మరే ఏ రూపములో వస్తుందో అందరికి తెలుసు. ఈ పై విషయాలను పునరాలోచించాలని మనవి చేస్తున్నాను. మనం Plans వేస్తున్నాము. దానికి కావలసిన డబ్బు కేటాయిస్తున్నాము. First Five Year Plan లో, మనము కేటాయించిన డబ్బుకు తగు returns వస్తున్నాయా? లేదా అని review చేసుకోవాలని, ఈ విధముగా వ్రాశారు. "The pace of development will depend largely upon the quality of public administration, the efficiency with which it works and the cooperation which it evokes." మొదటి రెండు పంచవర్ష ప్రణాళికలు గడిచిపోయినవి. కాని Administration లో చురుకుతనం రాలేదు. జాప్యం పోలేదు;

లంచగొండితనం పోలేదు. ఈ చురుకుతనం రానిదే, లంచగొండితనము పోనిదే ఎన్ని schemes వేసినప్పటికి ఫలితం దక్కదు — ఇక పోతే co-operation వుంది. వరంగల్‌లో Central Bank వుంది. ఒక సంవత్సరమునుండి దాని కార్యకలాపాలు nil. ఈ సంవత్సరము Medium Term Loans క్రింద ఒక్క రూపాయి కూడా పొందలేదు. Revenue Bank నుండి వచ్చిన allotment ను పూర్తిగా వినియోగించుకొనలేకపోయింది. అప్పులు వసూలు చేసుకోలేకపోతోంది. అందువల్ల Apex Bank అప్పులు ఇవ్వడంలేదు. ఈ వరంగల్ Central Bank పరిస్థితి అధ్వాన్నంగా వుంది. అందుకని Co-operative Minister గారు వెంటనే శ్రద్ధవహించి position ను clear చేయించి Medium Term Loans వచ్చునట్లు చేయగలరని మనవి చేస్తున్నాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి (మిడుతూరు): అధ్యక్షా, ప్రతి సంవత్సరము, బడ్జెటు పూర్తి కావడము, Appropriation Bill పైన ముద్ర వేయడము పరిపాటి అయిపోయింది. 20 వ శతాబ్దములో ఒక నవకవి ఈ విధంగా అన్నాడు—

"ఏ జాతి చరిత్ర చూచినా ఏమున్నది
గర్వకారణం
నరజాతి చరిత్ర సమస్తం పరపీడన
పరాయణత్వం" అని

అదేవిధంగా చెప్పాలంటే

"ఏ బడ్జెటు చరిత్ర చూచినా ఏమున్నది
గర్వకారణం
బడ్జెట్లు చరిత్ర సమస్తము పన్ను వేయు
విధానము మాత్రం"

అని చెప్పవచ్చు. ఆ విధంగా విశ్వనాధంగారి బడ్జెటు అని, బ్రహ్మానందరెడ్డిగారి బడ్జెటు అని, చెప్పుకొంటూ అందులో పన్ను వేయు విధానము ఎక్కడో ఒకచోట ఉంటుంది, ఈ విధంగా బడ్జెటు ప్రసంగాలు మామూలు అయిపోయినాయి, విమర్శలు మామూలు అయిపోయినాయి, విమర్శలకు ఇచ్చే ప్రత్యుత్తరాలు కూడా మామూలు అయిపోయినాయి. ఇంచుమించు పాత Gramaphone records వలె ఇవి పలచనై పోయినాయి, మరి కొత్త విధానము ఏమైనా ఉన్నదా అంటే నానాటికి పన్నుభారము యెక్కువ అవుతున్నది, ప్రభుత్వము యొక్క యంత్రాంగము ఎక్కువ అవుతున్నది. దానికి తగిన అభివృద్ధి కార్యక్రమము మాత్రం చాలా తక్కువగా కన్పడుతూ ఉంటుంది. 236 కోట్లు రూపాయలు కవ్యాదానం చేశామని విశ్వనాధంగారు చెప్పారు. ఆ 236 కోట్ల రూపాయలలో 118 కోట్ల రూపాయలు

ప్రభుత్వ యంత్రాంగం అపహరిస్తున్నది. ప్రణాళిక పెట్టుబడికి 55 కోట్ల రూ.లు మాత్రమే కన్పడుతుంది. ఆ 55 కోట్లలో. 10 కోట్లు నాగార్జునసాగర్ కు, 8½ కోట్లు విద్యుచ్ఛక్తికి పోతున్నది. 4½ కోట్లు ఇతర నీటిసరఫరాకు పోతున్నది. ఇక సామాన్యమైన మానవునికొరకు ఖర్చు పెట్టడానికి ఏమి మిగులుతుంది! నావంటి అల్పబుద్ధి వానికి ఈ బడ్జెటు అంకెల మహాసముద్రంలో మునిగి తేలితేకూడా కనిపించేది ఈ 55 కోట్ల రూపాయలే. తృతీయ పంచవర్ష ప్రణాళికలో ఈ పెట్టుబడిమాత్రం కన్పడుతుంది. మిగతాదంతా అదృశ్యమైపోయేదానిక్రింద మాత్రమే కన్పడుతుంది. ప్రభుత్వ యంత్రాంగం మాత్రం దినదినాభివృద్ధి చెందుతున్నది. నామటుకు నాకు ఇది మహా పెనుభూతంలా ఎక్కడ తయారవుతుందనే భయం లేకుండాపోలేదు. ఏ ఒక్కరి అదుపుఆజ్ఞలో లేకుండా పోయేంతటి విస్తారంగా అయిపోతుందేమో అనేటటువంటి అసహాయంకూడా లేకుండాపోలేదు. ఒక ఉదాహరణ చెప్పాలంటే, 1961—62 సంవత్సరంలో ఈ ప్రభుత్వానికి ఉన్నటువంటి వాహనాల ఖర్చు ఎంత అంటే, ఆ ప్రశ్నకు 25 వ తేదీన ఇచ్చిన ప్రత్యుత్తరంలో వాటికి అయినటువంటి petrol, repairs కు మాత్రం ఒక కోటి, 34 లక్షలు, (ఇంచుమించు 1 కోటి, 35 లక్షలు) అయిందని ఉన్నది. క్రిష్ణా గోదావరి నదులలో నీరు ఎంత విచ్చలవిడిగా పారుతుందో, అంతకంటె ఎక్కువ ధారాళంగా మన వాహనాలలో petrol పారుతున్నట్లు కన్పడుతున్నది. మరి ఇంత ఖర్చు ఏవిధంగా అవుతుందని ప్రశ్నించేదానికి విధానమేమీ కన్పించడంలేదు. ఇది కేవలం ఉదాహరణకుమాత్రమే చెప్పుతున్నాను. దీంట్లో ఎవరిని తప్పుపట్టేదానికి వీలులేకుండా ఉన్నది. యంత్రాంగం నడపవలసిందే. అది నడిచేదాంట్లో ఇంత ఖర్చు కావలసిందే. మరి దీనిని ఎవరు ఏవిధంగా అరికట్టగలరో ఎవరికీ అర్థం కావడంలేదు. ఈ 55 కోట్ల రూపాయలు పెట్టుబడిపెట్టి ఖర్చు పెట్టేదానికి 118 కోట్ల రూపాయలు ప్రభుత్వ యంత్రాంగముపై ఖర్చు అవుతున్నది. వెనుకటి ఒక వ్యక్తి ఒక న్యాయవాదిదగ్గరకు ఒక రూపాయ నోటు సరిగా ఉన్నదో లేదో చూపించుకొనడానికి పోతే, ఆ న్యాయవాది ఆ నోటు సరిగాఉన్నదని చెప్పి ఆ నోటును జేబిలో వేసుకొని ఒక అణా వాపసు ఇచ్చాడట. ఏమిటయ్యా అంటే నా సలహా fees 15 అణాలు పట్టుకొని ఒక అణా ఇస్తున్నానని అన్నాడట. ఆవిధంగా ఉన్నది ఈ ప్రభుత్వ బడ్జెట్ విధానము. పాలడబ్బాలు పంచిపెట్టేదానికన్ని జిల్లా ఆఫీసర్లు ఎక్కడెక్కడనో అడవులలోకిపోయి పంచిపెట్టుతూ ఉంటారు. పాలడబ్బాల ఖర్చు 50 రూపాయలు అయితే, వీరి T.A., D.A. లకు 60, 70 రూపాయలు అవుతుంది. మా జిల్లాలో వరదరాజ ప్రాజెక్టుకు శంఖుస్థాపన మహోత్సవానికి జరిగిన ఖర్చు 40 వేల రూపాయలు అయితే, ఆ కాలవ త్రవ్వినటువంటి దాని పొడుగు 4 అడుగులుకూడా ఉండదు. ఇలాంటివి జరుగుతున్నాయి. అది ఈ సంవత్సరమే జరిగింది. ఈ విధానం ఇప్పుడు క్రొత్తగా వచ్చినటువంటిదికాదు. తరతరాలుగా

వస్తున్నటువంటిది. దానియొక్క స్వరూపము పెరుగుతూనే ఉన్నది గాని మారడం లేదు, తరగడంలేదు. నేను రెండు సంవత్సరాలక్రిందటనే ఒక సూచన చేశాను. Finance Department లో Taxation Research శాఖ ఒకటి, కొంతమంది intellectuals తో పెట్టి ఈ వచ్చే డబ్బు ఎక్కడనుంచి వస్తున్నది, ఇది ఏవిధంగా ఖర్చు అవుతున్నది. ఒక రూపాయ మనము రైతుదగ్గర తీసుకొంటే, దాంట్లో పావలా భాగమైనా, రెండు అణాల భాగమైనా అతనికి వాపసు పోతున్నదా అని తెలుసుకోనేదానికి ఒక Research Department అవసరమని చెప్పుతున్నాను. అందులో మంచి తెలివైన economists ను ఇద్దరినో ముగ్గురినో వేయాలి. వారు అహోరాత్రులు దానిపైనే కృషి చేసేవారుగా ఉండడం అవసరము. ఇక పన్నుల విధానంలో ఒక ప్రశంసించదగినటువంటి ఒక యధార్థవాదాన్ని ఆర్థికశాఖామాత్యులు అలవరచుకొన్నందుకు వారిని అభినందిస్తున్నాను. నీరా సొసైటీలు వేలము వేయడానికి నిశ్చయించుకొన్నారు. ఇది చాలా హర్షించదగిన విషయము. ఆదర్శాలకోసం యథార్థాన్ని కప్పిపుచ్చుట, సత్యానికి ఒక ఆమడ దూరములో సాము గరిడీలు చేయడం పరిపాటి అయిపోయింది. అలాంటిది కాకుండా ఇప్పటికైనా గాని ఈ నీరా సొసైటీలను వేలము వేసేటటువంటి ఆ దృక్పథాన్ని అలవరచుకొన్నందుకు వారిని అభినందిస్తున్నాను. ఇక జిల్లాలలో ఉండేటటువంటి పరిపాలనా విధానంలో కొంతగాకపోతే కొంతఅయినా మార్పు తీసుకురావడం చాలా అవసరం. ఇప్పుడు సాధారణంగా జిల్లాకలెక్టర్లు ఒక జిల్లాకు వస్తారు, వారికి ఆ జిల్లా చరిత్ర తెలియదు, geography తెలియదు. అక్కడ ఉండే పరిస్థితులుగాని, ఆర్థిక సమస్యలుగాని తెలియదు. అక్కడ ఉన్న ప్రాజెక్టులుకూడా తెలియదు. అవి తెలుసుకోవాలన్నా, కనీసం ఆరునెలలు పడుతుంది; అర్థం చేసుకోనేదానికి అంతకు మించి పడుతుంది. ఇదంతా జరిగేటప్పటికి ఇంకోచోటికి transfer అయిపోతారు. ఈవిధంగా ఏ జిల్లాలోకూడా అక్కడి పరిస్థితులు అర్థంచేసుకొని స్థిమితంగా పని చేయడానికి వీలు ఉండదు. ఈ సంవత్సరం senior officers ను జిల్లా కలెక్టర్లుగా పంపించేదానికి ప్రభుత్వము యోచిస్తున్నదని విన్నాము. అది చాలా హర్షించదగిన విషయము. ఒక senior officer ను ఒక జిల్లాకు పంపించి, ఆ జిల్లా విషయంలో 2, 3 సంవత్సరాలవరకు అక్కడ జరిగే కార్యక్రమము అంతటికి నీవే బాధ్యుడవు, ఏమి జరిగినా, నీవే జవాబుదారి, కావాలంటే నీకు అనుగుణ్యమైన officers team select చేసుకో అనిచెప్పి, వారు కనీసం రెండునెలల కొకసారి progress report direct గా ప్రభుత్వానికి అందింపజేస్తే ఆవిధంగానైనా జిల్లాలోని కార్యక్రమం కొంత మెరుగుపడుతుందేమోనని ఆశిస్తున్నాను. ఏమైతేనేమి, ఇటుపైనగాని ఏలాంటి పన్నులు రైతుపైన పడకుండా ఉండాలనే తీర్మానాన్ని మనస్సులో పెట్టుకొని ప్రభుత్వ యంత్రాంగంమీద దుబారాఖర్చు తగ్గించుకొనేదానికి ప్రయత్నం

చేస్తూ పరిపాలనా విధానాన్ని పటిష్టం చేయగలరని ఆశిస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు కృతజ్ఞత తెలియపరుస్తూ విరమిస్తున్నాను.

శ్రీ ఎమ్. రామగోపాలరెడ్డి : (మైడారం) అధ్యక్షా, అయితే యిప్పుడు దేశంలో పెద్ద సంక్షోభం ఉన్నదని ప్రతివారికి తెలుసు. అదేదృష్టిలో పెట్టుకొని ప్రతివారూ పనిచేస్తే దేశం బాగుపడుతుంది. కుటిలనీతి వక్ర బుద్ధికి చైనా పాకిస్తాన్ దేశాలు పుట్టినిల్లు. ఆదేశాలు ఎప్పుడైనా మనమీదకు దండెత్తిరావచ్చును. యుద్ధం ఉన్నప్పుడే దాని తీవ్రత మనకు తెలుస్తుంది. వర్షం పడినపుడే ఎంతవర్షం పడుతున్నదో మనకు తెలుస్తుంది-ఆకాశంలో మేఘాలు ఉన్నప్పుడు ఎంతవర్షం పడుతుందో మనకు తెలియదు. పెద్ద వర్షమే పడుతుందో, తుఫానే వస్తుందో, చిన్న చిన్న చినుకులే పడతాయో మనకు తెలియదు—అట్లాగే ఎప్పుడు-ఎంత తీవ్రమైన యుద్ధం వస్తుందో మనకు తెలియదు. మనం ప్రతివిషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఇప్పుడు మనదేశం ఆర్థికంగా బాగాలేదు. ఇతర దేశాలనుండి తెచ్చిన అప్పులు 5 వేల కోట్ల రూపాయలవరకు ఉన్నట్లు అంచనావేశారు. ఈ సంవత్సరాంతానికి ఆ అప్పు 7 వేల కోట్ల రూపాయలు అవుతుందని అంచనా. ఆంధ్ర ప్రదేశ్‌కు 300 కోట్ల రూపాయలు అప్పు ఉన్నది. ఈ విధంగా అన్నిరాష్ట్రాల యొక్క అప్పు కూడకలుపుకొంటే మొత్తం 14వేల కోట్ల రూపాయలు అవుతుంది. మొత్తం సెంట్రల్ గవర్నమెంట్ ఆదాయమంతా 8, 9 సంవత్సరములు పూర్తిగా చెల్లించినా తీరనంతటి అప్పు మనకు ఉన్నది. ఇంత అప్పు ఉన్నప్పుడు—మన దేశాభివృద్ధికి చాలా జాగ్రత్తగా పనిచేయాలి. టాక్సెస్ వేయటంవల్ల దేశం పాడైపోతుందని అంటున్నారు-టాక్సెస్ వేస్తే దేశం పాడు కాదు. ప్రజలు పనిచెయకపోతే దేశం పాడవుతుంది. ఎవరైతే ఎపిక్యూరియస్ ఫిలాసఫీలో నడుస్తూ ఉంటారో, ఎవరైతే ప్లెజర్ లవింగ్ పీపులుగా ఉంటారో, ఆ దేశం పాడైపోతుంది. ప్రజలు కష్టపడి హెచ్చు ఉత్పత్తిచేసి, పొదుపుతో జీవించే దేశం ముందుకు పోతుంది. ఇంగ్లండ్ దేశం, ఆధీనంలో భారతదేశం ఉన్నప్పుడు పెద్ద సామ్రాంజ్యంగా ఉన్నప్పుడు ఎన్నో అప్పులతో ఋణపడి ఉన్న వాస్తవం మనకు తెలును. ఇప్పుడు ఏదేశానికి ఆదేశము విడిపోయి స్వతంత్రం పొందిన తర్వాత—ఇంగ్లండ్ దేశం ఎంతో అభివృద్ధి పొంది మనకు 132 కోట్ల రూపాయలు అప్పు ఇచ్చింది. వెస్టుజర్మనీ 148 కోట్ల రూపాయలు అప్పుపెట్టింది. 2వ ప్రపంచయుద్ధంలో సర్వనాశనమై, పాడైపోయిన జర్మనీదేశం—18, 19 సంవత్సరాలలోపల ఎంతో అభివృద్ధిచెంది, మనకు అప్పు పెట్టగలిగినంత పరిస్థితికి రావటానికి కారణం ఏమిటి? ఆ దేశంలో బాగా కష్టపడి పనిచేసే ప్రజలు ఉన్నారు. మనదేశంలో మన ప్రజలుకూడా చాలా కష్టపడవలసి ఉంటుంది. కష్టపడకపోతే ప్రయోజనంలేదు. మనదేశంలో ప్రజలు "కష్టపడే" అలవాటు ఉంది, కాని కష్టంచేసే అలవాటులేదు. మనదేశంలోని ప్రజలకు

కష్టంచేసే అలవాటు కల్పించమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రౌతుకొద్దిగుఱ్ఱం అన్నట్లు—పరిపాలన చేసేవారిని బట్టి ప్రభుత్వం నడుస్తుంది. ప్రభుత్వాన్నిసక్రమంగా నడిపే బాధ్యత మంత్రులపై ఉన్నది. మన దేశంలో అన్ని పార్టీలు ఒప్పుకొన్న సిద్ధాంతాలు కొన్నిఉన్నవి. మనదేశం ప్రజాస్వామ్య దేశమన్నది అందరూ ఒప్పుకొన్నారు—మన ప్లానింగ్ సోషలిస్టు ప్లానింగ్ అని, మనది నాన్ ఎలైన్‌మెంట్ పాలసీ అని అన్నిపార్టీలు ఒప్పుకొన్నవి. అప్పుడప్పుడు గౌతు లచ్చన్నగారి పార్టీమాత్రం వాటిని వ్యతిరేకించటం జరుగుతున్నది—వాళ్ళు రాజకీయవేత్తలయినా, మంచిని చెడుగా చెడును మంచిగా చిత్రించే స్వభావం వాళ్లకు ఉన్నది. అయితే వారుతప్ప ప్రతివారు యీ మూడు మూలసిద్ధాంతాలను ఒప్పుకొన్నారు. ఇక వాటి ఇమ్ప్లిమెంటేషన్‌లో ఏమీ తగాదాఉండదు—ఆసిద్ధాంతాలను ఇమ్ప్లిమెంట్ చేసేబాధ్యత మంత్రులపై ఉన్నది. ఎగ్రికల్చరల్ ప్రొడక్షన్ 6% పెరగాలన్నారు. ప్రతి సంవత్సరం 5 లక్షల టన్నుల ధాన్యం ఎక్కువ కావాలన్నారు. 5 లక్షల టన్నుల ధాన్యంధర 20 కోట్ల రూపాయలు ఔతుంది. రైతులకు 20 కోట్ల రూపాయల అదనపు ఆదాయం చూపించినపుడు, అదనపు భూమిశిస్తు చట్టంద్వారా 5 కోట్ల రూపాయలు రైతులు ప్రభుత్వానికి ఇవ్వటానికి ఏవరికీ అభ్యంతరం ఉండదు. ఎవరికైనా 100 లాభం చూపిస్తే—అందులో 50 రూపాయలు ఇచ్చేవారు యీ దేశంలో లేకపోలేదు—"గవర్నమెంటు చేసే పనులవల్ల మాకు 20 కోట్ల రూపాయలు అదనంగా ఆదాయం వస్తున్నది—అందులో నాలుగోవంతు మనం న్యాయంగా ప్రభుత్వానికి ఇవ్వాలి" అనే అభిప్రాయం రైతులలో కలగాలి—మనం న్యాయంచేసినట్లు ప్రతిమనిషి ఒప్పుకొనేటట్లు చూడవలసిన బాధ్యత ప్రభుత్వమీదఉంది. ప్రభుత్వం ఆబాధ్యత నెరవేర్చవలసిందిగా కోరుతూ, ప్రభుత్వానికి పార్టీతరఫున పూర్తిసహకారమిస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, బడ్జెటు సెషన్ ఇక ఒకటి రెండు రోజుల్లో ముగియబోతున్నది. స్పీకర్ గారికి, డిప్యూటీస్పీకర్ గారికి, స్టాఫ్‌కు నా **thanks** చెబుతున్నాను. ప్రజలను బాగా ఎడ్యుకేటు చేస్తున్న ప్రెస్‌ను నేను అభినందిస్తున్నాను. ప్రెస్ ప్రజలను ఎడ్యుకేటు చేస్తున్నందుకు ప్రజలు కృతజ్ఞులై ఉంటారని, ఇతరుల బెదిరింపులకుభయపడకుండా ప్రెస్ ఇంకా ప్రజలను ఎడ్యుకేటుచేసి డెమాక్రసీని ఇంకాఉన్నతస్థాయికి తీసుకపోవటానికి కృషిచేస్తారని ఆశిస్తున్నాను. వారుచేస్తున్నకృషికి నాధన్యవాదాలు అర్పిస్తున్నాను. కొందరుశాసన సభ్యుల జీతాలు పెంచమని అడుగు తున్నారు—మనపై మనం పన్నువేసుకొనే పద్ధతి కాబట్టి మనమే మన ఆదాయాన్ని పెంచుకునే పద్ధతి చేస్తే—దానికి ప్రజలలో చాలా వ్యతిరేకతవస్తుంది. శాసనసభ్యుల జీతాలు పెెచ్చుచేయటం

చాలా పొరపాటవుతుందని చెబుతున్నాను. ఎప్రొప్రియేషన్ బిల్లు సందర్భంలో—ఇచ్చినడబ్బు ఎంతవరకు సద్వినియోగం చేస్తున్నారన్నది ప్రధానమైన విషయము. మన ఎప్రొప్రియేషన్‌లో చూపిస్తున్న ఎమౌంటు అంతా ఖర్చుచేస్తున్నామా అంటే లేదు. చాలా తక్కువ ఖర్చుచేస్తున్నాము—హెచ్చుడబ్బు ఓవర్ లాపింగ్ చేస్తున్నాము—పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీలో చెప్పినదానికి-అసలు జరుగుతున్న దానికి చాలా తేడా వస్తున్నది, అందువల్ల ఎడిషినల్‌గా ఖర్చుచేసే పద్ధతి మంచిదికాదు. ఎక్సెస్ మిగలటం చాలా పొరపాటు. అది రాంగ్ బడ్జెటు అవుతుందని నేను చెబుతున్నాను. అందువల్ల కేంద్రప్రభుత్వం బడ్జెటు తయారుచేసే విషయంలో కొన్ని పద్ధతులు ఆలోచిస్తున్నారు. మనంకూడా అందుకు తీవ్రంగా ఆలోచించాలి. ఎడ్మినిస్ట్రేషన్ ఆడిట్ ఇంతవరకు లేదు. అది కావాలని కేంద్రప్రభుత్వం ఒప్పుకొన్నది. మనంకూడా ఆఎడ్మినిస్ట్రేషన్ ఆడిట్ ప్రారంభించవలసి యున్నది. ఇంతవరకు మనం వసూలు చేస్తున్న పన్నులమీద ఆడిట్ లేదు. ఎవరి దగ్గర ఎంత డబ్బు వసూలు చేస్తున్నారో, పన్నులద్వారా సక్రమంగా ఎంత ఆదాయం వస్తున్నదో—ఆడిటు చేసే పద్ధతి ఇప్పుడు లేదు—ఈవాళ ఖర్చు చేసినదానికే ఆడిటు ఉన్నది. పన్నులు వసూలు చేసినదానికికూడా ఆడిటు ఉంటాలని కోరుతున్నాను. ఫైనాన్స్ డిపార్టుమెంటులో ఫైనాన్షియల్ ఎడ్వయిజర్స్ అని కొందరినివేశారు. వారివల్ల ఏమీ ప్రయోజనం కనిపించటంలేదు.—ఓవర్ లాపింగ్ వగైరా—మళ్ళా యధాప్రకారం—రొటీన్ జరుగుతుంది. వారికొరకు అదనంగా డబ్బు మాత్రం ఖర్చవుతున్నది. వారిని వెంటనే తొలిగించవలసిన అవసరంఉంది. బడ్జెటు పేపర్సులో ఎకనమిక్ రెవ్యూ నామకహా ఇస్తున్నాము—అదిచాలదు. ఇంకాచాలా వివరంగా ఇవ్వాలి—ఆ విధంగా మహారాష్ట్రం ఇస్తున్నది. వైట్ పేపర్ అనిచెప్పి—మద్రాసు, ఒరిస్సా ప్రభుత్వాలు చాలా డిటెయిల్సు యిస్తున్నవి. వర్కింగ్ ప్రొగ్రెస్ అని—గుజరాత్ ప్రభుత్వం యిస్తున్నది, కేరళ ప్రభుత్వం ఇస్తున్నది. వారు ఎక్కువఇన్ఫర్మేషన్ ఇస్తున్నారు. ఒక డిమాండు వచ్చినపుడు—ఆ డిమాండుకు సంబంధించిన డిపార్టుమెటుకు చెందిన పూర్తి సమాచారము—అప్పటివరకు అందులో జరిగిన పరిణామాలు, ఖర్చులు-వివరంగా తెలిపితే మేము వివరంగా చర్చించటానికి అవకాశం ఉంటుంది. బడ్జెటింగ్—ఎస్టిమేట్సుకు—సంబంధించి పరిశీలించటానికి ప్లీడర్ అనే వారిని పార్లమెంటు ఎపాయింటు చేసింది. ఆయన చాలా వివరంగా రిపోర్టుయిచ్చారు. దానిని ఇంప్లిమెంటు చేయటానికి మనం ప్రయత్నం చేయక పోతే డెమాక్రసీలో యీ ఎకౌంటు—దెబ్బతింటుందని చెప్పుతున్నాను. ఎకనమిక్ క్లారిఫికేషన్ ఇంతవరకు మనం చేయలేదు. ఇంత పెద్ద పెద్ద పుస్తకాలు మోయలేకుండా ఉండే పద్ధతి తప్పితే —ఎకనమిక్ క్లారిఫికేషన్-బడ్జెటింగ్‌లో ఇంతవరకు రాలేదు. బడ్జెటు మెమోరాండం ఏదో మహాసముద్రంగా-ఇస్తున్నారు. గత

సంవత్సరము బడ్జెటు యే—తిరిగి ఈ సంవత్సరం-రెపిటిషన్‌గా వస్తున్నది. బడ్జెటు జిస్ట్‌గా ఇచ్చేటట్లుగా-ఎక్కువ ఇన్‌ఫర్మేషన్ ఇచ్చేటట్లుగా ఉండాలి-స్టీరియోగ్రాఫిగా బడ్జెటు ఇవ్వటం పనికిరాదు. మనం ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్సు విడిగా ఇవ్వటం లేదు—సెంట్రల్ గవర్న మెంటు, గుజరాత్ గవర్న మెంటు-క్యాపిటల్ ఎకౌంటులో ఎంత ఖర్చు అయిందో. ఏ ఏ ఎకౌంటులో ఎంత ఖర్చు అవుతుందో చూపిస్తూ-వేరే ఫైనాన్షియల్ స్టేటుమెంట్స్-ప్రత్యేకంగాఇస్తున్నారు.

ఇంకొక ముఖ్య విషయం. మన పార్లమెంటరీ control నుంచి పోతున్నటు వంటిది ఒకటి ఉన్నది. పెద్ద పెద్ద మొత్తాలు Boards క్రింద ఏర్పరస్తున్నాము. ఆ Boards మీద control మనకు లేదు. ఎప్పుడో వస్తుంది. అది statutory గా అమలు జరగాల్సి నటువంటిది యింతవరకు జరగలేదు. మొన్న కూడా నేను మనవి చేశాను. Statutory ఉన్నటువంటి functions కు ముందు తీసుకరావలసిన budget తీసుకరారు. ఆ report 5 సంవత్సరాలకో 6 సంవత్సరాలకో వస్తుంది. 6 నెలలు లోగా తీసుకు రాకపోయినట్లయితే న్యాయం కాదు అని లోక్ సభ ఖచ్చితంగా చెప్పింది. కేంద్రప్రభుత్వం రోజు రోజుకు మన హక్కుల్ని తీసుకుంటున్నది. ఇంతవరకు మనం వేస్తున్నటువంటి sales tax ను వాళ్లు తీసుకోవాలని ఆలోచిస్తున్నారు. క్రొత్తగా loans తెచ్చుకునే పద్ధతికూడ Central Government మేము తీసుకొని మీకు ఇస్తాము అంటున్నారు. వీళ్లకు ఉన్న resources ను ఉపయోగ పరచటానికి వీలు లేకుండా Centre యొక్క grants కోసం చూస్తున్నట్లుగానే central loansలో ఏభాగం యిస్తారోనని ఎదురు చూడాల్సి వస్తుంది. Central Government కు Public Accounts Committee, Estimates Committee ఒకమాట చెప్పారు. మీరు public loan తీసినప్పుడు ఎవరికీ చెప్పకుండా తీసుకుంటున్నారు. ఇది చాలాతప్పు. దీనిని శాసన పూర్వకంగా చేయక పోవడంతప్పు. U.S.A. Ceylone, France అట్లాగే five countries ఉన్నాయి. వాళ్ళు విధిగా పార్లమెంటుయొక్క అంగీకారం తీసుకోవాలి. Budget లో appropriationకు ఇంత ఖర్చు చేయాలని maximum amount అట్లాగే దీనికి కూడా ఒక maximum amount పెట్టుకొని ఆప్రకారం మీరు అప్పులకు వెళ్ళాల్సిందేగాని లేకపోతే నష్ట అవుతుందని చెప్పారు. ఈ పద్ధతి నేను యిదివరకు చెబితే తేలిక్తైంది. ఇవ్వాళ లోక్ సభలో ఉన్న Estimates Committee చెప్పింది. Planning Commission డబ్బు యిస్తున్నది. దాని purview లో లేకుండా accounts అన్నీ పోతున్నాయి. అందువల్ల accounts అన్నీ సరి చేసేటటువంటి పద్ధతికావాలి. ప్రతి department కు consultative committee ఏర్పరుస్తామని క్రిందట సమావేశంలో సంజీవరెడ్డి గారు

general budget speech లో చెప్పారు. కాని అది యింతవరకు అమలు జరప లేదు. అది అమలుజరపకుండా ఉన్నట్లయితే లేదా departments ఏ విధంగా నడుస్తున్నవో చెప్పడానికి అవకాశంలేకుండా ఉంటోంది. ఇప్పుడున్నటువంటి budget account అంతా మన perview లోకి రాకుండా పోయేటట్లయితే నష్టం వస్తుంది. రాబోయే ఖర్చులు దుర్వినియోగమై పోతాయి. ఇందాక అయ్యపు రెడ్డిగారు చాలా clear గా చెప్పినారు. మనం ఖర్చుచేసేదానికి, ప్రయోజనానికి, చాలా తేడా వస్తున్నది. నిన్ననే మహాలనోబిస్ కమిటీవారు ఒక్కమాట చెప్పారు. India లో ఉన్నటువంటి యింత planning ఎవరికి ఉపయోగపడుతున్నది అంటే 10 families కు 250 కోట్ల రూపాయలు companies పెట్టుకొనే వాళ్ళకు, 900 కంపెనీలకు వాళ్ళకు ఉంటున్నది. సామాన్య జనానికి ఏమి రావడం లేదని middle class అసంతృప్తులయి అల్లకల్లోలం అవుతున్నారని చెప్పారు. ఇప్పుడు డిఫెన్సు కూడా వచ్చింది. ప్లానింగేమన ధ్యేయం అయినప్పుడు planning defence రెండు కలసి నడపాలి. ఎంతజాగ్రత్తగా ఖర్చుచేస్తే, ఎంత economy observe చేస్తేఅంత దేశం సమృద్ధిఅవుతూ ఉంటుంది. అ విధంగా చేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

డా. టి. వి. యస్. చలపతిరావు : అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన Appropriation Bills ను నేను బలపరుస్తున్నాను. స్థూలంగా చూచినట్లయితే గత రెండు పంచవర్ష ప్రణాళికల కాలంలో అన్నిరంగాలలో చెప్పుకోదగినంత అభివృద్ధి జరగలేదని ఎవరూకూడ అనలేరు. గత బడ్జెటు కాలంనాటికి ఈరోజుకి చూసినట్లయితే పెద్ద పెద్ద ప్రాజెక్ట్సు విషయంలో కొన్ని ఘన విజయాలను సాధించాము అని చెప్పవచ్చును. Upper Silere project ను సామరస్యంతో పొరుగు రాష్ట్రి ముఖ్య మంత్రిగారితో సంప్రదింపులు జరిపి ఎలాసాధించింది మన అందరికి తెలుసు. దాదాపు సంవత్సరం పైనుంచి నదీజలాల సమస్య ఏవిధంగా ప్రజానీ కాన్ని ప్రభుత్వాన్ని ఆందోళన పరుస్తున్నది అందరికి తెలిసిన విషయమే. అందులో విశ్వనాథంగారు చెప్పినట్లు 100కి 100 పాళ్లు లాభంలేకపోయినా అతి తక్కువ లాభంతో బైట పడడం జరిగింది. దీనినిబట్టి చూసినట్లయితే అభివృద్ధిప్రణాళికలు సక్రమంగానే జరుగుతున్నాయి. ఒక్కవిషయం మాత్రం తప్పకుండా తమ దృష్టికి తీసుకురావాలి. Wastage ఎక్కువ ఉన్నమాట యదార్థమే. ఆ wastage ని prevent చేయాలి. ఈ స్కీమ్సు అన్ని బ్రిటిష్ వారి కాలంలో ఉన్న schedule rates ప్రకారం estimate చేయబడినాయి. అప్పటికి ఇప్పటికి సంబంధం లేకుండా ఉంది. రూపాయితో అయ్యేపనికి 10 రూపాయలుదాకా ఖర్చుచేయడం జరుగుతోంది. దానినిబట్టి deviations జరగడం చాలా అక్రమంగా వెళ్ళిపోవడం జరుగుతున్నది. ప్రభుత్వంవారు దానిని అరికట్ట వలెనని మనవి చేస్తున్నాను. గోదావర

సభ్యులు అయ్యపు రెడ్డిగారు చాల విజ్ఞతతో ప్రసంగించేశారు. ఆవిషయం గురించి మంత్రిగారు చెపుతారు. అయినప్పటికి ఒకవిషయం చెప్పడానికి తమ అనుమతి కోరుతున్నాను. విత్తనం ఒకటివేస్తె చెట్టు ఎప్పుడూ మరొకటి అవదు. గాంధిగారు చాల prophetic గా ఏనాడో చెప్పారు. ఏమాదిరి సమాజం మనం సృష్టించు కోవాలి, ఏమాదిరి ప్రభుత్వం నెలకొల్పవలె ననే దానిమీద చెప్పుతూ ఈనాడు ప్రపంచంలో Bureaucratic system of administration, centralised administration పెట్టు కున్నట్లయి తే సమాజంలో రెండురకాల citizens తయారు అవుతారని గాంధిగారు ఏనాడో చెప్పారు. ఒకరు paying people రెండవవారు tax eating people. ఇట్లాంటిది లేకుండా బైటపడాలి, 55 కోట్ల రూపాయలు అభివృద్ధి ప్రణాళికల క్రింద ఖర్చుచేయాలంటే 150 కోట్ల రూపాయలు ఖర్చు అయ్యే యంత్రాంగం ఆ system of adminiseration లో ఉన్నది. మన జాతిపిత గాంధిగారు చెప్పిన tax payers, tax eaters అనే రెండు sections లేకుండా Decentralization of Administration and production అతి త్వరితగతిని, అవకాశం ఉంటే మూడవ పంచవర్ష ప్రణాళికలోనేల చేసి మన ప్రజలను విశ్వశించి వారిలో ఉన్న నాయకత్వాన్ని విశ్వసించి వారికి బాధ్యతలు అప్పజెప్పిన రోజున అయ్యపురెడ్డిగారు చెప్పినట్లు administration cost తగ్గుతుందని నేను అభిప్రాయపడుతున్నాను. నానియోజక వర్గం గురించి 1, 2 విషయాలు చెప్పి సెలవు తీసుకుంటాను విజయవాడ పట్టణంలో Law and Order కొంత అభివృద్ధిజరిగింది. Hyderabad తరువాత wireless police station పెట్టి ఎక్కడనుంచి telephoneవచ్చినప్పటికి వెంటనే police van వచ్చి చాలవరకుఅక్కడ ఉన్నటువంటిఅరాచక శక్తులను అరికడుతున్నారుసంతోషమే ఈరోజున ప్రధానంగా decent civilised citizens of Vijayawada ను బాధపెడుతున్న వి-రోజురోజుకు జూదశాలల్లు, వ్యభిచార గృహాలు చాలా ఎక్కువైపోయినాయి, పోలీసువారు కృషిచేస్తున్నారు అనేదిన్నూ నిజమే. అయినప్పటికి ఈరెండింటిమీద వారిదృష్టిని కేంద్రీకరించి వచ్చే బడ్జెటు కాలం నాటికైనా ఈరెండు రంగాలలో అభివృద్ధి సాధించామని చెప్పగలుగుతారని ఆశిస్తున్నాను. మునిసిపాలిటీ వ్యవహారం cleanliness is next to godliness అని చెపుతారు. అలాంటి cleanliness విజయవాడ పట్టణంలో చాల అసంతృప్తికరంగా ఉన్నది కలరా మశూచి మొదలైన అంటువ్యాధులు వస్తున్నాయంటే ఆశ్చర్యంలేదు. పట్టణ వైశాల్యం 9 మైళ్లుఉంటే 3 మైళ్లు ఊడిచే sweepers కూడా లేరు drain cleaners అసలే లేరు దాదాపు 420 మంది drain cleaners కావాలి. మూడవవంతుకూడాలేరు. ఈలోపం తీర్చేదేమిటని ప్రభుత్వం త్రోసివేయ్యకుండా మునిసిపాలిటీకి general గా వచ్చేటటువంటి రు. 28 లక్షలలో 1961-62 సంవత్సరంలో దాదాపు

రు. 11 లక్షలు ఖర్చుచేసినా పట్టణంలో ఉండే 8 మైళ్ళ ప్రజలలో మూడు మైళ్ళ ప్రజలుకూడా చాల అసంతృప్తికరమైన sanction ఏర్పాటు చేయగలుగుచున్నది పురపాలకసంఘం ఈ సందర్భంలో ప్రభుత్వంవారు అది మాపనికాదని నిర్లక్ష్యంగా చూడకుండా, ఏమిచేస్తే పట్టణం యొక్క sanitation అభివృద్ధి అవుతుందో ఆలోచించి సత్వర చర్యలు తీసుకోవాలని సూచనచేస్తున్నాను. National Malaria Eradication కు అని అసెంబ్లి ఆమోదించిన demand లో దాదాపు 97 లక్షల రూపాయలు ఖర్చుచేస్తున్నారు. Insanitary కుప్పలు, మురిగిపోతున్న మురుగు కాలవలు పెట్టి దోమలమందు యిళ్లలో spray చేసినట్లయితే దోమలు చచ్చిపోవడంలేదు సరిగదా, దానికి వారు చెప్పే సమాధానం ఏమిటంటే ఈ mosquitos innocuous mosquitos అని చెప్పుతున్నారు అది ఎలా తెలుసు కున్నారో నాకుతెలియదు, Innoccous mosquitos అయితే కావచ్చుగాని చిన్ని సూక్ష్మజంతువు చేసే మోతతో ప్రజలకు నిద్ర, ఆరోగ్యానికి భంగం అవుతోంది. ఈమధ్య గౌరవసభ్యులు చెప్తూ రాజమండ్రిలో ఈదోమల బాధ పడలేక దానవాయి పేట ఖాళీచేసి పోయినారని ప్రభుత్వ దృష్టికి తీసుకవచ్చారు, Natsonal Malaria Eradication చేస్తున్నదో మన డబ్బును cradication చేస్తున్నదో ప్రభుత్వంవారు జాగ్రత్తగా పరిశీలించి insanitary conditions ఒక్క విజయవాడలోనే కాకుండా రాష్ట్రం మొత్తంమీద అన్ని రాష్ట్రాలలో ఉన్నవికనుక డబ్బును కేటాయించి ఆయా పురపాలక సంఘాలకు ఆర్థికస్తోమును యిస్తారని ఆశిస్తున్నాను. ఇవ్వమని తమద్వారా ప్రార్థిస్తున్నాను.

శ్రీ జె. మల్లారెడ్డి (సుల్తానాబాద్): అధ్యక్షా, గౌరవనీయులైన ఆర్థిక మంత్రిగారు ఈసారి నీరా shops వల్ల కొంత డబ్బు వస్తుందని, sales tax ద్వారా కొంత డబ్బు వస్తుందని పన్నులు వేస్తున్నారు. Sales tax ద్వారా ఏ డబ్బుఅయితే వస్తుందో అది ప్రజలమీద బాధాకరంగా ఉన్నదని చెప్పవలసివస్తున్నది. ఇదివరకు మన శాసనాలద్వారా ఎంతో రాబట్టవలసి ఉంది. అది సక్రమంగా అమలుపెట్టక మన రాష్ట్రం చాల నష్టపడుతున్నదని మనవి చేస్తున్నాను. 1950 వ సంవత్సరంలో తెలంగాణాకు సంబంధించినంతవరకు Tenancy Act ఏర్పాటు చేసినారు. ఇప్పుడు అది అమలు జరపకపోవడంవలన అనేకమైన భూములు, రైతులు ఒకరికొకరు stamps లేకుండా, registration లేకుండా మార్పిడి జరుపుతూ ఉన్నారు. ఇది ప్రభుత్వదృష్టికి రాలేదా? దానివల్ల registration, stamps కు రావలసినదంతా రాకుండా ఎంతో నష్టం అవుతున్నదనే విషయం ప్రభుత్వానికి ఎరుక లేదా అని అడుగుతున్నాను. రైతులు తమ భూములను యింకొకరికి మార్పిడి చేసుకోవాలంటే ఆర్.డి.ఓ. గారి అనుమతి కావాలి. కాని, నూటికి 99 మంది రిజిస్ట్రేషన్

స్టాంపులు లేకుండానే వ్యవహారం చేస్తున్నారు. అనుమతికొరకు వెళ్ళడంలేదు. ఈవిధంగా అనేకమైన భూములు మార్పులు జరిగాయి. పది ఏళ్ళబట్టి చూస్తే పది కోట్ల రూపాయిలవరకు యీవిధమైన నష్టం జరిగివుంటుందని మనవి చేస్తున్నాను. ఇప్పటికైనా లైసెన్సీఆక్టును మార్చి సక్రమంగా దానినిఅమలుజరపకపోయినట్లయితే యింకా నష్టం రావడానికి అవకాశముంటుంది. ఆ విధంగాచేస్తే మనం ప్రత్యేకంగా సేల్సుటాక్సు పన్ను వేయవలసిన అవసరమే వుండేదికాదు. ప్రభుత్వం వెంటనే యీ విషయంలో తగుశ్రద్ధ తీసుకొనవలసిందిగా మరొకసారి కోరుతున్నాను.

అధికోత్పత్తిని సాధించవలయునని మనం ఒకవైపున చెబుతున్నాం. దీనికి అనువైన ఆధునిక వ్యవసాయ పరికరాలు వారికి అందజేయడం, రైతులకు అవసరమైన పరిజ్ఞానం కలగజేయడానికి ప్రభుత్వం పూనుకోవాలి. ఈనాడు extension workers చాలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయితే రైతులకు ఆధునిక వ్యవసాయ విధానంలో పరిజ్ఞానాన్ని యివ్వడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సిబ్బంది ఎక్కువగా ఏమీలేదు. అతిస్వల్పం. 20 జిల్లాలలోకి వెళ్ళడానికి 213 వేన్‌కంటే ఎక్కువ లేవు. ఇందుకు కేటాయించిన సిబ్బంది, సొమ్ముకూడ తక్కువే. ఈ 20 జిల్లాలలో తిరగడానికి వారి పెట్రోలు ఖర్చుకే చాలడంలేదు. ఇది చాలా ముఖ్యమైన విషయం. అధికోత్పత్తి సాధనకు రైతులకు అన్ని విషయాలు తెలియజెప్పడానికిగాను యితోధికంగా కృషి చేయాలి.

మన అడవులను రక్షించుకోవాలి అంటున్నారు. అది చాలా మంచివిషయమే. దీనివలన వర్షాలు ఎక్కువగా పడడం జరుగుతుంది. అటవీసంపద అభివృద్ధి అయితే మనకు ఆదాయంకూడా ఎక్కువగా వస్తుంది. కాని ఈ అటవీప్రాంతాలలో జరుగుతున్న అవినీతినిచూస్తే మనం అడవులను రక్షిస్తున్నామా, నాశనంచేస్తున్నామా అని పిస్తుంది. ఫారెస్టుగార్డ్సును వేస్తారు. పెద్దపెద్ద అడవులు వారి అధీనంలోవుంటాయి వారికి 30, 40 రూపాయిలు జీతం యిస్తారు. అడవిని కాపాడమంటారు. రైతులంతా వారికి లంచాలు చెల్లిస్తుంటారు. ఆ డబ్బులోనుండి వారు చౌకీదార్లను నియమిస్తారు. ఎన్నో దొంగతనాలు అడవుల్లో జరుగుతున్నాయి. అడవీసంపద అంతా నాశనం అయిపోతున్నది. ఒక ప్రశ్నవేస్తే వ్యవసాయశాఖా మంత్రిగారు అత్యవసర పరిస్థితులవలన చౌకీదార్లను ఎక్కువచేసే ఆలోచన లేదని చెప్పారు. అత్యవసర పరిస్థితి పదేళ్ళు వుంటే యీ పదేళ్ళూ అటవీసంపద అంతా యిలా నాశనం అయిపోతుంటే చూస్తూ వూరుకోవటమేనా ? దేశరక్షణకు వినియోగించే యీ సంపదను కాపాడుకొనడంలో ప్రభుత్వం శ్రద్ధ వహించి సరియైన పద్ధతులు అమలుజరపడానికి ప్రయత్నించకపోతే మనం అనుకునేహాటికి భిన్నఫలితాలు వస్తాయని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యస్. వేమయ్య: అధ్యక్షా, ఈ సమావేశంలో చివరికి వచ్చేశాము. అనేకమంది మిత్రులు అనేక విషయాలు చెప్పారు. ముఖ్యంగా, అధ్యక్షస్థానంలో వున్న తమరు చాలా న్యాయంగా యీ సమావేశాన్ని జరిపారు. అందుకు మీకు మా అభినందనలు. పరిపాలనలోని అవకతవక విషయాలను కొన్ని సందర్భాలలో కోపంగా, గట్టిగా చెప్పినప్పుడు అది ప్రభుత్వంపై నేగాని, **Chair** పై కాదని తెలియ జేస్తున్నాను. వాటిని మీరు దృష్టిలో వుంచుకునే సమావేశాన్ని నడుపుకుంటూ వచ్చారు. అలాగే, లెజిస్లేచర్ స్టాఫ్, యితరశాఖల వుద్యోగులు, యిక్కడ మాతో బాటు కూర్చుని పనిచేసిన ప్రెస్‌వారికి మా పార్టీ తరపున అభినందనలు తెలువు తున్నాను.

ఈ సమయంలో మనముందువున్న ముఖ్యమైన విషయాలలో అతి ముఖ్య మైనది నదీజలాల సమస్య. దీనినిగురించి ఒక్కమాట మాత్రం చెప్పదలచుకున్నాను. మన ప్రభుత్వానికి కేంద్రంలో పలుకుబడి సన్నగిల్లినదని, నదీజలాలు, పరిశ్రమలు యితర అన్నివిషయాలలోను చాలా వీక్‌గా ప్రవర్తిస్తున్నదని మాత్రం నేను చెప్పి దానిని వదిలివేస్తున్నాను.

నదీజలాల సమస్యలో చాలా ప్రధానమైన సమస్యలు యిమిడివున్నాయి. తుంగభద్ర ఎగువ కాల్వ సంగతి తమకు తెలుసు. త్రాగడానికి నీరు కావాలి. కాని దీని విషయంలో మాత్రం ఎంతో ఆలస్యం జరుగుతున్నది. సరియైన కృషి జరిగితే యీపాటికి అయిపోయివుండేదని నేను చెప్పవలసివస్తున్నది.

అదికాక, నాగార్జునసాగర్ రెండవదశ వస్తుందా, రాదా అనే విషయంలో బాధ్యతగల వ్యక్తులు రకరకాలైన స్టేటుమెంట్సు చేస్తున్నారు. మా నెల్లూరుజిల్లాలో కావలి, కనుపూరు కాల్వలున్నాయి. ఎలక్షన్సుకు ముందు పునాదిరాళ్ళు వేశారు. ఇలా అనేకచోట్ల ఎలక్షన్సుకు ముందు పునాదిరాళ్లు వేస్తారు. ఆ తరువాత వాటి విషయమే యింక గమనించరు. ప్రజలను మభ్యపెట్టే వాగ్దానాలు చేస్తుంటారు. కేంద్రంనుండి రావలసిన ప్రొవిజన్ వున్నప్పటికి సకాలంలో స్కీమ్సు తయారుజేసి పంపకపోవడంవలన అవి రావడంలేదు. అనేక స్కీములకు సంబంధించి ప్రభుత్వం యీ విధంగా చేస్తున్నది. చిన్నచిన్న రైల్వే క్రాసింగ్ గేట్లు ఏర్పాటు విషయంలో కూడ యిదేవిధంగా జరుగుతున్నది. కేంద్రప్రభుత్వంలో మన ప్రభుత్వం పలుకుబడి ఎంత బలహీనంగా వుందో చెప్పడానికి యివి నేను వుదహరిస్తున్నాను,

గోల్డ్‌స్మిత్స్ సంగతి అందరూ చెప్పారు. ప్రభుత్వం వారిని గురించి ఒక ప్రోగ్రాం వేసుకొని యిమ్మీడియట్‌గా రిలీఫ్ యివ్వాలని కోరుతున్నాను. పన్నులు విషయం చాలమంది చెప్పారు. సోషలిస్టు తరహా సమాజం నిర్మించడానికి యీ బడ్జెటు

ఉపయోగపడుతుంది అంటే అదిమాత్రం నిజంకాదని, యీ పన్నుల భారంకూడ సామాన్యమైన ప్రజలమీదనే పడుతోందిగాని ధనవంతులు, కోటీశ్వరులు తప్పించుకు పోతున్నారని చెప్పవలసివుంది. నేనిప్పుడు వివరాలలోకి పోవడానికి వ్యవధి లేదు. కాని, యీ బడ్జటుమాత్రం సోషలిస్టుతరహా సమాజ నిర్మాణానికి పనికివచ్చేదిగా లేదనిమాత్రం మనవి జేస్తున్నాను. కేంద్రంలోగాని, మన రాష్ట్రంలోగాని మధ్య తరగతి ప్రజలు, సామాన్యప్రజలు బాధలకు, కష్టాలకు గురయ్యేవిధంగానే వుంది. అంతేగాని పేదలకు, మధ్యతరగతివారికి రిలీఫ్ యిచ్చే బడ్జటుగా మాత్రం కనబడుట లేదు. నేషనల్ డిఫెన్సుఫండు కలెక్షన్సు విషయంలో కొయిర్సీవ్ మెథడ్స్ లేవని, బలవంతం లేదని చెబుతున్నారు. ఎంతచెప్పినా బలవంతంగానే వసూలు చేయడం జరుగుతోంది. మేము కొన్ని సర్క్యులర్స్ సైట్ చేశాము. ఇటువంటి పద్ధతులు విరమించుకోమనికూడ కొన్ని సర్క్యులర్స్ వెళ్ళాయి. పేదలనుంచి, చిన్నరైతుల నుంచి వసూళ్ళు చేస్తున్నారు. 2 లక్షలు, 5 లక్షలు ప్రాపర్టీవున్న కొంతమంది మిత్రులను నేను కలిసినప్పుడు డిఫెన్సుకు ఎంత యిచ్చావు అని అడిగితే నేను ఏమీ యివ్వలేదు, నన్ను అడగలేదు, నేను యివ్వదలచుకోలేదు అంటున్నారు. ధనవంతులు ఒక దమ్మిడీకూడ యివ్వకుండా తప్పించుకుపోతున్నారు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు చాల త్యాగాలు చేశారు. భూస్వాములు, కోటీశ్వరులు చాల తక్కువ వారు దేశానికి ద్రోహం చేసినట్లవుతోంది. ఇప్పుడైనా కొయిర్సీవ్ పద్ధతులను మానుకోవాలని కోరుతున్నాను. ప్రొహిబిషను గురించి కొంతమంది మాట్లాడారు. నీరా సొసైటీలు వేలం వేయడం బాగుంది అంటున్నారు. ఒక్క యదార్థం ప్రభుత్వం గుర్తించాలి. నీరా సొసైటీ అని ఎంత చెప్పినప్పటికీ అది కల్లే అవుతుంది. కల్లు అంగళ్ళు అని చెప్పినట్లయితే చాల న్యాయంగా, ధర్మంగా వున్న యదార్థాన్ని ఒప్పుకున్నారని చెప్పవచ్చు. ఇంప్లిమెంటేషను సక్రమంగా లేదు. ప్రభుత్వం యిప్పటికైనా రెక్టిఫై చేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. నిరుద్యోగ సమస్య—అండర్ ఎంప్లాయ్‌మెంటు, అన్‌ఎంప్లాయిమెంటు వుంది. ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజీలద్వారా ఉద్యోగాలు దొరకడం లేదు. ఉద్యోగాలివ్వడంలో ఫేవరిటిజం, కాస్టిజం—తప్పనిసరిగా కనిపిస్తోంది. ఎక్కడ ఏమి జరిగిందో నిరూపించడానికి ఇప్పుడు టైము చాలదు, అనవసరంకూడాను. కులతత్వం అడ్మినిస్ట్రేషనులో బాగా ప్రబలిపోయింది. కులతత్వం, బంధుప్రీతి మున్నగునవి—వీటిని రెక్టిఫై చేసుకోకపోతే ప్రభుత్వానికే నష్టం వస్తుందని మనవి చేస్తున్నాను. లా అండ్ ఆర్డర్ విషయం వుంది. దీని ప్రభావం ఎక్కువగా సామాన్యరైతులమీద, పేదలమీద వుంటోంది. లా అండ్ ఆర్డరును సక్రమంగా అమలు చేయడంలేదు. దీనిగురించి అనేక ఉదంతాలున్నాయి. మొన్న కొండయ్యగారు మాట్లాడుతూ కొట్టపాలెంలో లారీమీద వచ్చి బస్సు ఆపి కొట్టారు. ఇదంతా కమ్యూనిస్టులు చేస్తున్నారు అన్నారు.

కమ్యూనిస్టులమీద ఆరోపించి వారు యీ వేదికను రాజకీయ ప్రయోజనాలకోసం ఉపయోగించుకున్నారు కాని ఆ పనిచేసినది కమ్యూనిస్టులుకాదు, అక్కడ భూస్వాములకు, అగ్రికల్చరల్ లేబరర్స్‌కు తకరారు వస్తున్నమాట నిజం. దానిని కమ్యూనిస్టుపార్టీమీద రుద్దడానికి ప్రయత్నం చేయడం సబబుకాదు. కాల్ అటెన్షన్ మోషనులోకూడ వారు యీ విషయం తెచ్చారు. దానికి ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పారు. ఆ గౌ. సభ్యులు ఒక భాగంమాత్రమే చెప్పి అంతకుపూర్వం జరిగిన యదార్థాన్నిమాత్రం కప్పిపుచ్చారు. విచారణకు కోర్టుదగ్గరకు వెళ్ళినప్పుడు మేజిస్ట్రేటు అక్కడ వుండగానే కోర్టులో ఎంటర్ అయ్యేటప్పుడు అడ్డంవస్తే అక్కడే కొట్టారు. భూస్వాములు కొట్టుతున్నారని మేజిస్ట్రేటుకు వెంటనే వెళ్ళి చెబితే వారు విచారిస్తానన్నారు. ఎక్కడ తకరారు జరిగినా కమ్యూనిస్టులు చేశారని; ఏ ఉద్యోగస్థులైనా న్యాయంగా పనిచేస్తే వారు కమ్యూనిస్టులని ఉద్యోగంలోంచి ఊడబెరకడానికి ప్రయత్నంచేయడం సబబుకాదు. దీనిని మంత్రిగారు ముఖ్యంగా ఆలోచించాలి. ఇటువంటి ఆరోపణలు వచ్చినప్పుడు వాటి పుట్టుపూర్వోత్తరాలు విచారించి న్యాయం చేయాలని కోరుతున్నాను. ఇక్కడ ఇప్పుడు ముగ్గురు మంత్రులున్నారు. ఒక్కొక్క మంత్రిగారికి సంబంధించి ఒక్కొక్క ఉదంతం చెప్పవచ్చు. మొన్న సోషల్ వెల్‌ఫేర్ బడ్జటు పాస్ అయింది. హరిజనులకు అపాయింట్‌మెంట్స్‌లో రిజర్వేషను వుందని, ప్రమోషన్సులో వుందని ఆర్థిక మంత్రిగారు చెప్పారు. తప్పకుండా అమలు చేస్తున్నామన్నారు. ఆ సిరా యింకా ఆరలేదు. ఆ రెండవరోజునే డెప్యూటీ రిజిస్ట్రారు పోస్టులు—గెజిటెడ్ పోస్టులు—59 వచ్చినట్లు తెలుస్తోంది. ఆర్థికమంత్రిగారు కో-ఆపరేషన్ మంత్రిగాకూడ వున్నారు. ఈ రిజర్వేషను ప్రమోషన్సులో అప్లయి కాదన్నారు. వారు చెప్పినమాటకు, చేసే చేతలకు ఎంత తేడా వుందో ఉదాహరణగా దీనిని చూడవచ్చు. ఇంప్లిమెంటు చేస్తున్నామని అసెంబ్లీలో చెప్పారు. కాని, 59 పోస్టులు వస్తే హరిజనులకుగాని, గిరిజనులకుగాని ఒక్కటికూడ యివ్వడం లేదు. లాండ్ మార్ట్‌గేజ్ బ్యాంక్ గురించి చెప్పారు. అక్కడ ఒక మంత్రి ప్రాబల్యం వహించి ఇన్‌ఫ్లుయన్స్ చేస్తుండబట్టి ఆ బ్యాంకు వ్యవహారం ఆవిధంగా వుంది. ఇండస్ట్రీస్ మంత్రిగారు వున్నారు, వారిశాఖలో వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ విషయం క్రిందటి మంత్రివర్గంనుంచి పెండింగులో వుంది. అది నెల్లూరుజిల్లా పాతురులోనిది. అక్కడ మరొక సెక్షనువారిని ఆ సొసైటీలో చేర్చుకోకుండా వుంటే వారు మమ్ములనుకూడ చేర్చుకోండి లేకపోతే ప్రత్యేకంగా సొసైటీ అయినా యివ్వండి అని వెయి రూపాయలు డిపాజిట్ చేశారు. ఉద్యోగస్థులు విచారించి అది న్యాయంగా జరగడంలేదని, సూపర్సీడ్ చేయాలని ఉత్తరువులు జారీ చేశారు. ఇక్కడ రిజిస్ట్రార్ ఆఫ్ కో. ఆపరేటివ్ సొసైటీ—మంత్రివర్యుల ఇంటర్‌ఫెరెన్స్ అన్నమాట—సూపర్ సెషను ఆర్డరుకు స్టే ఆర్డరిచ్చారు. అది వెకేట్

చేసి, ఏదో తేల్చి కొత్త సొసైటీ అయినా యిప్పండి అంటే ఎన్ని సంవత్సరాల నుంచో అది అట్లాగేవుంది. ఆ వీవర్స్ పరిస్థితి దుర్భరంగా వున్నదని అందరికీ తెలుసు. స్టే ఆర్డరు వెకేట్ చేయడానికి ఎన్ని సంవత్సరాలు పట్టింది? ఇక్కడ ఎంతమంది మంత్రులు దానిని గురించి — ఒకరు వెకేట్ చేయాలంటే ఒకరు సూపర్ సెషన్ ఆర్డరు వుండాలని—ప్రయత్నించారు. ఆ ఫైలుచూస్తే తెలుస్తుంది. వారి ఇంటర్ ఫెరెన్స్ వుందని చెప్పడానికి అనేక ఉదాహరణలివ్వవచ్చు. ఇది మచ్చుకు ఒకటిమాత్రమే. కృష్ణాజిల్లా గుడివాడ తాలూకాలో బొమ్మలూరు అనే గ్రామంలో హరిజనులు యిళ్ళస్థలాలకోసం దరఖాస్తులు పెట్టుకుంటే పద్దెనిమిది సంవత్సరాలనుంచి ప్రొసీజరంతా అయి, యిళ్ళస్థలాలు అక్వయిరుచేసి, అవార్డు పాస్ చేస్తే, సరిగా అవి యివ్వబోయే సమయంలో ఎలక్షనులు రావడం, మంత్రి వర్యులు ఇంటర్ ఫియర్ కావడం జరిగి అక్విజిషను ప్రొసీడింగ్స్ విత్ డ్రా చేసి పంపించడం జరిగింది. Interferenc ఏవిధంగాఉందో చెప్పడానికి అనేక విషయాలు చెప్పవచ్చును. ఈవిధ మైన interference దురదృష్టకరమని రాష్ట్రానికి కీడుచేస్తుందని మనవిచేస్తున్నాను. Financial Advisers అనే వారున్నారు. వారు ఎందుకు? ఏవిధంగా ఉపయోగిస్తున్నారు? ఇదంతా sheer waste. మరింత delays కావడమే కాని ఏమీ ప్రయోజనంలేదు. వారిని తీసివేయడమే మంచిదని మనవి చేస్తున్నాను. Delays విషయంలో అనేక ఉదాహరణలు చెప్పవచ్చును. 1921వ సంవత్సరం నుంచి ఇప్పటి వరకు pending గావున్న irrigation dispute మా నెల్లూరుజిల్లాలోనే ఉన్నది. 20 సంవత్సరాలనుంచి pending గాఉన్న ఇండ్ల స్థలాలకు సంబంధించిన references ఉన్నాయి. అన్నీ ఇక్కడ చెప్పడానికి వ్యవధిలేదు. Machinery గురించి అయ్యపురెడ్డిగారు చెప్పారు. machineryతో బాటు delays కూడా పెరుగుతున్నాయి. Red tapism వల్ల చాలా ఇబ్బంది కలుగుతున్నది. ఇక బంజరుభూములు విషయం, ఎమర్జెన్సీ కారణంగా పట్టాలు నిలిపివేసాము అన్నారు. ఆవిధంగా నిలిపి వేసినప్పటికీ అధికాహారోత్పత్తికి సహాయపడతాము అంటున్నప్పుడు సాగుకు లాయకీగావున్న భూములను పేదలకు టెంపరరీగానైన ఎందుకు ఇవ్వకూడదు? తరువాత జవానులు వచ్చినప్పుడు ఇవ్వవచ్చును. రిజర్వ్ చేయడం అంటే ఏమిటి? All lands are reserved to military people అని ఒక pen strokeతో వదలి పెట్టడమేనా? ఇది మంచిదికాదు. సామాన్యప్రజలకు పేదకూలీలకు ఈ ప్రభుత్వం సహాయపడడం లేదు అని ధనవంతులప్రక్కనే పాటుపడుతోందని చెప్పడానికి అనేక ఉదాహరణలున్నాయి. పేరారెడ్డిగారనే ఆయన 70 ఎకరాల బంజరు భూములను ఆక్రమించుకున్నాడు, ఆయన పెద్దభూస్వామి. అయనను తొలగించడానికి ప్రభు

త్వానికి ఎంతకు కుదరడంలేదు. ఆయనను తొలగించి బీదలకు distribute చేయా లంటే ఇంతవరకు జరగలేదు. ఇటువంటివెన్నో ఉంటాయి. Assignment stop చేసాము అంటారు ఆర్డర్లువేసి రిజర్వ్ చేస్తున్నామని చెప్పకముందే పట్టాలు ఇవ్వ డానికి అర్డర్లు పాసైన సందర్భాలలో పట్టాలు ఎందుకు ఇవ్వకూడదు? ఈ విష యంలో ప్రభుత్వreconsider చేయవలసి ఉన్నది. ఇకముందు భూములను మిలిటరీ వారికి రిజర్వ్‌చేసి ఇవ్వడానికి అభ్యంతరం లేదు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఎంతో ఉన్నతమైనదని ప్రభుత్వంతో సంబంధం లేకుండా పనిచేస్తూ ఉంటుందని అంటుం టారు. సర్వీస్ కమిషన్ purviewనుంచి ఈఈపోస్టులను exempt చేస్తున్నామని మన టేబిలుమీదకు కాగితాలు వస్తూనే ఉంటాయి. ఇది శాసన సభ్యులందరికీ తెలి సినదే. దీనిఅర్థం ఏమిటి ? సర్వీస్ కమిషన్ purviewలో నుంచి అనేక ఉద్యోగా లను ఎందుకు తప్పిస్తున్నారు? వారిఇష్టంవచ్చినవారిని వేసుకోడానికైకదా అని నేను అడుగుతున్నాను. Scheduled castes and scheduled tribes కు ఎక్కువ పర్సంటేజిరావాలని ఒక స్పెషల్ రిక్రూట్‌మెంటు పెట్టాలని ఆదేశము ఇచ్చారు. Scheduled castes and tribesకే exclusiveగా competitive examination పెడతారని మేము అనుకున్నాము. పత్రికలలోను వచ్చింది; గెజెటులోను పడింది, Examination conduct చేసేసరికి exclusiveగా వారికే జరగలేదు; మిగతా వారితో కలిపి common గా జరిగాయి. ఆవిధంగా Common examination పెట్టడడంవల్ల హరిజనులకు రావలసిన న్యాయమైన కోటా హరించుకుపోయినం దుకు చింతిస్తున్నాను. ప్రభుత్వం interfere అయినందుకు బాధపడుతూ ఇటువం టిది శ్రేయస్కరం కాదని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారి క్రింద social welfare portfolio ఉండేది. ఈ మధ్యనే transfer అయినది. ఆయనక్రింద నున్నపుడే State Advisory Board ఏర్పడింది. వారు ఈ పోర్టుఫోలియోను వదలుకునేమధ్యలో ఒకరైనా ఆ కమిటీని మీటింగ్‌కు పిలిచినట్లు లేదు. ఆ కమిటీ ఉందో, ఊడిపోయిందో; లేక క్రొత్తకమిటీని constitute చేస్తారో తెలియదు. అంతా అయోమయముగా ఉన్నది. Last moment ఈశాఖవారికి funds ఉండవు. నేను మొన్న ఆడైరెక్టరుగారి ఆఫీసుకు వెళ్ళితే జనం మార్కెటులో మాదిరి ఉన్నారు. స్కాలర్‌షిప్పులు, బోర్డింగ్ గ్రాంట్లు అన్నా last minute లో కాని రావు. ఏ డిపార్టుమెంటులోనైనా savings వుంటె మార్చి ఆఖరున సెలిగ్రా ములు వస్తాయి. అప్పుడు అలాటుచేసి last moment లో పంచాలంటే డైరెక్ట రుకు సాధ్యపడదు. పంచడానికి పేదవిద్యార్థులకు సరిపోదు. ఇటువంటి విధానం మంచిదికాదని సంవత్సరం మొదట్లోనే కాలేజీలు, స్కూళ్ళు తెరచినపుడే మొదటి quarter లోనే పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేయాలి. కేంద్రప్రభుత్వం ఇచ్చే స్కాలర్‌షిప్పులు 60% పైన మాత్రమే ఇవ్వడం జరిగింగి. చాలామంది

అప్లైచేసినవారికి రాలేదు. కేంద్ర ప్రభుత్వంనుంచి మనకు రావలసింది తీసుకురాకుండా పొరపాటు చేసామని భావిస్తున్నాను. Housing scheme అనేది గిరిజనులకు అవసరమైన స్కీము. దీనిని నిలిపివేసినట్లు తెలుస్తోంది. దీనిని నిలిపివేయడం సమంజసం కాదు. కేంద్రప్రభుత్వంనుంచి వచ్చే సహాయం తీసుకోవడానికి ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను, General administration department చాలా topheavy గా తయారైనది. గెజిటెడ్ ఆఫీసర్లసంఖ్య పెంచుతూనే ఉంటున్నారు. క్రింది staff మాత్రం తగ్గిపోతోంది. Economy అని చెబుతూనే ఉంటారు. peons మొదలుకొని చిన్న ఉద్యోగాలను తగ్గిస్తూంటారు. ఇది ఏమి economy అవుతుందో తెలియదు. ఇందులో చాలా wastage జరుగుతోంది. దానిని అరికట్టడానికంటూ చిన్న ఉద్యోగాలను తీసివేయడం సబబుకాదని top heavy administation లోనే economy తీసుకురావాలని మనవి చేస్తున్నాను. Accommodation controller ఇండ్లు ఇస్తున్నాడు. ఇండ్ల అలాటుమెంటు ఎవరికి జరుగుతోందో తెలియదు. అనేకమంది చిన్న ఉద్యోగులకు గుమాస్తాలకు ఇండ్లు దొరకవు. అనేకమంది చిన్న ఉద్యోగులు సంవత్సరాల పర్యంతం బాధపడుతూ తిరుగుతూనే వున్నారు. ఏవిధంగా పంచుతున్నారో అర్థం కావడం లేదు. అయితే ఏ I. C. S. ఆఫీసరువంటివాడో transfer అయివస్తే immediate గా House దొరుకుతోంది. జూనియర్ ఆఫీసరు అయినా ఇండ్లు దొరకవు. గుమాస్తాలసంగతి చెప్పనవసరం లేదు, జూనియర్ ఆఫీసరుకు అలాట్ చేసిన quartersలో సీనియరు ఆఫీసరులుంటున్నారు. ఈ విధానం మంచిదికాదు. ఎక్కువ జీతాలు ఉంటున్న వారు ప్రయివేటు ఇండ్లు తీసుకోగలరు, తక్కువ జీతాలున్నవారితో ఇండ్ల అలాటుమెంటు మొదలుపెట్టాలని కోరుతున్నాను. వ్యవసాయోత్పత్తి తగ్గిపోతున్నదని చెబుతున్నారే. అంకెలనుబట్టికూడా తగ్గిపోతున్నట్లే ఉంది. వ్యవసాయ కూలీల విషయం చాలా నిరాదరణగా ఉన్నది. Minimum Wges Act వారికి పెట్టినా implement చేయడానికి machinery ఉందా అని ప్రశ్నిస్తున్నాను. వారివిషయం చాలా నిర్లక్ష్యంగా వదలి వేస్తున్నారు. minimum wagesను implement చేయడమేకాకుండా ఇతర సదుపాయాలు కూడా కలుగచేయాలని మనవిచేస్తున్నాను. Social welfare క్రింద అన్ని హాస్టల్సును ప్రభుత్వం తీసుకుంటామన్నారు. ఎందువల్ల తీసుకోలేదు? ఆ హాస్టల్సును తీసుకుంటామని చెప్పి ఎన్నికలముందు ఎవరో రిప్రజెంటు చేయడం వల్ల cancel చేసారు. ఈ విధంగా ఎందుకు వెనుకకు పోవలసి వచ్చిందని ప్రశ్నిస్తున్నాను. ఇందులో అనేక దుబారాలు జరుగుతున్నాయి. జనగామ హాస్టలులో పిల్లలకు డబ్బు యివ్వకుండానే ఇచ్చినట్లు ఫోర్జరీ చేసినట్లు మంత్రిగారికి complaint ఇచ్చారు. వెంటనే enquiry చేయించి misappropsiation పట్టుకోవడానికి ఎందుకు ఆలస్యం చేస్తున్నారో అర్థంకాదు. వెంటనే చర్య

తీసుకోవాలని మనవి చేస్తున్నాను. చిత్తూరుజిల్లాలో ఒక పెద్ద భూస్వామి ఉన్నారు. చిత్తూరు జిల్లాలో బి. వి. రెడ్డిగారు అనే ప్రముఖమైన ఆయన ఉద్యోగస్థులు తన బంధువులని వారిని ఉపయోగించుకుని విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారు. పోలీసులు మద్దతు యిస్తున్నారు. A. P. C. 1473 నంబరుగల ఆయనజీపు ఎప్పుడూ సర్కిల్ ఇనస్పెక్టరు దగ్గరనే ఉంటుంది. ప్రయివేటు వెహికిల్సు ఎందుకు ఉపయోగిస్తున్నారు? ఆయన చెప్పినమాటలను ఎందుకు చేస్తున్నారు. ఆవిధముగా డిపార్టుమెంటు బిహేవుచేయడం శ్రేయస్కరముకాదు. ఈవిధముగా పలుకుబడి కలిగిన ఒక భూస్వామి పోలీసులను ఉపయోగించుకొని తప్పుడు కేసులను పెట్టించి హెరాస్ చేస్తున్నారు. వెంటనే enquiry చేయించాలి. పోలీసులను ఉపయోగించడం ఏమిటో, దాడులు చేయడం దేనికోసం జరిగిందో విచారణ చేయాలి. క్లియర్ అడ్మినిస్ట్రేషన్ అంటున్నారు. నాప్రక్కన కూర్చున్న మిత్రులు శ్రీ రాఘవులు గారు పడిపోయినట్లు చిత్రించారు. న్యాయస్థానంలో శ్రీ రాఘవులుగారు గెలిచి నట్లు మెంబరుగా ఇక్కడ కూర్చున్నారు. అడ్మినిస్ట్రేషను క్లియరుగా లేదని చెప్ప డానికి ఈ ఉదాహరణ మనవి చేశాను. లక్ష్మణదాసుగారు రెండు మూడు విసుర్లు మూపైన విసిరారు. గాజుమేడలలో ఉన్నవారు రాళ్లు విసరకూడదు అనే సామెతను వారు అర్థం చేసుకోవాలి. డిటెన్యూల విషయం నిన్నకూడా వచ్చింది. వాక్ అవుటు కూడా చేశాము. ఒకరాష్ట్రంలో విడుదల చేశారు. ఇది కేంద్రవిధానంతో సంబం ధించినది కాదు. మావిధానం వేరు- విడుదల చేస్తామని స్పష్టంగా హామీ రాకపోవ డం దురదృష్టకరము. ఏక రాష్ట్రంలో విడుదల చేయకపోతే బాధపడేవారము కాదు. ఇంతగట్టిగా చెప్పవలసిన అవసరం వచ్చేదికాదు. ఇది మన ప్రభుత్వానికీ దేశానికి శ్రేయస్కరము కాదు. వారు ఏదో చేస్తారని అనుమానపడి detainచేయ డం శ్రేయస్కరం కాదు. అనేకమంది వ్యవసాయ కార్మికులు, రైతులు నాయక త్వంలేని కారణంవల్ల వారికి ఇబ్బంది కలుగుతోందని రిపోర్టులు వచ్చాయి. విడుదల చేయాలని విజ్ఞప్తులు తమద్వారా అందజేశాము. ఇంకా అందజేయడానికి సిద్ధంగా ఉన్నాము. కేంద్రానికిచెప్పి వెంటనే విడుదల చేయడానికి చర్యతీసుకోవాలని ఆవిధముగా విడుదల చేస్తే దేశానికి శ్రేయస్కరమని మనవిచేస్తూ శలవు తీసు కుంటున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అధ్యక్షా, ఈ రోజుతో ఈ శాసన సంతో బడ్జెటుకి సంబంధించిన చర్చలు, గత సుమారు 40 రోజులుగా జరుగుతున్నటు వంటి చర్చలు, అంతం అవుతాయి. నలభయి రోజులుగా తమరు, శాసనసభ్యులు, సిబ్బంది, ప్రెస్సు, రిపోర్టర్సు, శాసనసభకు సంబంధించిన అందరూకూడా విరామం లేకుండా గట్టిగా కృషిచేసినందుకు అభినందనీయులని మనవిచేస్తున్నాను. మామూలు గానే, అధ్యక్షా, తమరు బడ్జెటుకి సంబంధించిన చివరచర్చ కాబట్టి, జనరలు డిస్క

షను మాదిరిగా గౌరవసభ్యులకు అవకాశం యిచ్చినారు. నాకు వ్యవధి చాల తక్కువగా ఉంది కాబట్టి నా సమాధానమును కుదించుకోవలసిన అవసరం ఏర్పడింది. పెద్దలు శ్రీ విశ్వనాథముగారు మాట్లాడుతూ 236 కోట్ల పై చిల్లర విలువ గలిగిన కన్యాదానం చేస్తున్నామని చెప్పినారు. నిజమే, అధ్యక్షా. అయితే సంతోషంగా దానం చేస్తున్నారనే నమ్మకం ఉంది, విశ్వాసం ఉంది. నేను మనవి చేయగలిగింది ప్రభుత్వం తరఫున సున్నితముగా, గౌరవముగా చూచి ప్రజాక్షేమంలో సద్వినియోగం చేస్తామని మనవి చేస్తున్నాను. శ్రీ గోవిందరావుగారు ఇండస్ట్రీస్ సంగతి, కిరసనాయిలుపైన పన్ను సంగతి చెప్పారు. ఇదివరకు చర్చలలో ఆలోచించినాము. గోల్డుస్మిత్సు విషయమైకూడా గౌరవసభ్యులుచేత యిదివరకు చర్చ జరిగింది. ఇప్పుడు మరల ముగ్గురు నలుగురు అదే ప్రశ్నను ప్రభుత్వదృష్టికి తీసుకురావడం తటస్థించింది. దాని సందర్భంలోనే అప్పుడు రిప్లయి చెబుతూ చీఫ్ మినిష్టరుగారు కొన్ని విషయాలు చెప్పారు. కేవలం 2½ లక్షలు మాత్రమే కేటాయించినారన్నారు. ఇది ఒక సమస్యగా తయారైనది. దీనిని సానుభూతితో ప్రభుత్వం పరిశీలించవలసిన అగత్యం ఉంది. దానిలో సందేహం ఏమాత్రంలేదు. ఇప్పుడు ఏర్పరచుకొన్న స్కీమ్సు సుమారు 2½ లక్షలు ఉంటుందని ఇండస్ట్రీస్ మంత్రిగారు చెబు తున్నారు. **Unemployment** కలిగిన సిట్యుయేషనును సరి చేయడానికి **employment** సౌకర్యం కలుగజేయడానికి కోఆపరేటివు సంఘాలద్వారా ఇతర కార్యక్రమాలద్వారా అదనంగా కొన్ని లక్షలు రూపాయలు కేటాయించవలసిన అవసరం ఏర్పడినా ప్రభుత్వం వెనుదీయదని మనవి చేస్తున్నాను. ఎందుకంటే ఇది ప్రత్యేక పరిస్థితులలో ఏర్పడిన విషయం. ఇటువంటి సందర్భంలో ప్రభుత్వము, మనం అందరంకూడా వారికి సహాయం చేయవలసిన బాధ్యత ఉంది. వారే అడ్మినిస్ట్రేటివు సర్వీసెస్‌కి సుమారు 30 కోట్ల పై చిల్లర అయినదని చెబుతున్నారు. ఆదాయంయొక్క ratio చూస్తే హెచ్చు ఖర్చుయినదని చెబుతున్నారు. ఈ మాట చెబుతూనే మరల అనేకరకాలుగా సిబ్బందికి ఎక్కువ జీతాలు, అలవెన్సులు ఎక్కువ చేయాలనికూడా చెబుతున్నారు. మనం ఆంధ్రప్రదేశ్ ఏర్పడినతరువాత అందరికీ తెలిసిన విషయమే. 1959 లో చేసినాము. మరల 1961 లో కూడా చేసినాము. నేను ఇంకా విలేజి ఆఫీసర్సుకు తాత్కాలికంగా యిచ్చినవి కాకుండా సుమారు 7½ కోట్ల రూపాయలు పై చిల్లర ఖర్చుచేయడం జరిగింది. కొన్ని చిన్నవిషయాలు కాకుండా మనవి చేశాను. ఒకటి మనవి చేయగలుగుతాను. ఎప్పుడూ ప్రభుత్వ దృష్టిలో ఉంటున్నది. అనేకమయిన రిప్రజెంటేషన్సు వచ్చినప్పుడు చూస్తూనే ఉన్నాం. దానిని రివ్యూ చేస్తూనే ఉన్నాం. నాన్ గెజిటెడ్ సర్వీసులలో సాధ్యమైనంతవరకు ఉన్న పరిస్థితులలో **Contented services** ను పెట్టుకోవాలనే ప్రభుత్వ దృష్టి అని మనవి చేస్తున్నాను. ఈమధ్య ఏర్పడిన గవర్నమెంటు సర్వెంట్సు

కన్స్యూమర్సు స్టోర్సుకికూడా ప్రభుత్వం చాలా డబ్బు వెచ్చిస్తున్నది. దానిని successful చేయాలని తద్వారా vicious circle లో పడకుండా, నాలుగు రూపాయలు హెచ్చుచేసినా అనుభవం లేకుండాపోవడం బాగులేదని ప్రభుత్వం యిచ్చే సహాయం వారి చేతులలో ఉపయోగపడే విధముగా మనం ఒక పెద్ద స్కీము ఏ రాష్ట్రంలో తలపెట్టని స్కీము తలపెట్టినాము. ఇప్పటికి 25 వేల ఉద్యోగులకు సహాకరించేది పైలటు స్కీముగా మొదలుపెట్టినాము. షేరు డిపాజిట్లు, షేరు కేపిటలు కంట్రిబ్యూషను, సిబ్బంది సహాయము, గొడౌను రెంటు, స్టేటు బ్యాంకు దగ్గరనుంచి, Cash credit accommodation వీటన్నిటికి కోటి రూపాయలుదాకా ఖర్చవుతుంది. కోటి రూపాయలు ఖర్చులక్రింద కాకపోయినప్పటికి non-gazetted services ఉపయోగముకొరకు ఖర్చు అవుతున్నది. The rupee of the non-gazetted employee must be able to purchase more అని ఇదివరలోనే చెప్పాను. అదే పద్ధతులలో పోతున్నాము. ఒక్కసారి తేలే విషయంకాదు. పరిస్థితులు వచ్చినపుడు, మన పరిస్థితి బాగుపడినపుడు ఆలోచించబడే విషయమే. అన్యాయము జరిగిందనికాని, overlook అయినది అనికాని revision కి deserve అయిన కేసులు వున్నపుడు కాని ప్రభుత్వము ఆలోచించి సహాయము చేసే సంకల్పముతో వుంది అని మనవిచేస్తున్నాను, మొలాసిస్ విషయం చెప్పారు. కేంద్రప్రభుత్వానికి చెబుతున్నాము. మధ్యవారు రు 6/- లకు కొని రు 70/-, రు 80/- లకు అమ్ముకొనడము అన్యాయం. అటు ఫ్యాక్టరీకి, ఇటు ప్రభుత్వానికి రాకుండా పోతోందని కేంద్రప్రభుత్వము దృష్టికి తీసుకొనివచ్చాము. ఈమధ్య ఫ్యాక్టరీల వారంతా కలసి మొలాసిస్ వినియోగము చేసుకొనడానికి ఒక ఫ్యాక్టరీ పెట్టుకొంటాము అని అన్నారు. పెట్టుకోండి, సహాయము చేస్తాము అని చెప్పాము. తరువాత ప్రప్రథమముగా రెడ్డి రత్నమ్మగారు చక్కగా 4 నిమిషాలు మాట్లాడారు. గ్రామాలలో బావులకు electricity ని విరివిగా ఇవ్వాలని చెప్పారు. నిజమే. కొంతవరకు రీజినల్ కమిటీ ఫండు అనుకోండి. ప్రభుత్వముయొక్క ఫండు అనుకోండి. ఏమైనప్పటికి తెలంగాణాలోని గ్రామాలకు విరివిగా ఇచ్చే అవకాశాలు కలుగుతున్నవి. ఆంధ్ర ఏరియాలో స్థంభించిపోయిన సంగతి electricity demands సమయములో అందరు తెలుసుకొనివుంటారు. అందుచేత వీలున్నంతవరకు ప్రయత్నము చేస్తామని మనవి చేస్తున్నాను. Disciplinary Proceedings విషయములో కొంచెము ఆలస్యమవుతోందని విశ్వనాథంగారు చెప్పారు. ప్రభుత్వానికి రూలు వుంది. Suspension అయితే 6 మాసాలలోపల తేలిపోవాలని వుంది. అనేక కారణాలు files చూస్తున్నపుడు తెలుస్తుంది. వారికికూడ అనుభవమే. ఆ తప్పుచేసిన ఆఫీసరు కోరిన కోరికలవల్ల ఆలస్యము జరుగుతున్నది. ఈ విషయములో ఎంత ముందుకు సాగడానికి వీలుంటే అంతవరకు చేయవలసిన అవసరము వుంది. Telco shares

Economic Adviser to Nizam purchase చేశాడనే విషయము గురించి చెప్పారు. ప్రభుత్వ ఆలోచనలో వుంది. మొత్తము అక్కౌంట్సును audit చేసి Trust యొక్క డబ్బు సద్వినియోగం అయినదా లేదా అని చూసుకోవలసి వుంటుంది. ఏ సందర్భములో అయినా misuse అయివుంటే audit జరిగినతరువాత చూసుకోవలసి వుంటుంది. Supplementary Demands లో 2 మాటలు చెప్పు తున్నారు. జరుగుతున్న additional expenditure కి కారణాలు విపులముగా వ్రాస్తే బాగుంటుందని చెప్పారు. సామాన్యముగా క్లుప్తముగా కారణాలు చెప్ప డము జరుగుతున్నది. వచ్చేసారి విపులముగా కావాలంటే చెప్పడానికి అభ్యంతరము వుండదు. Expenditure of a permanent nature contingency లో పెడు తున్నారని చెప్పారు, చాల items separate గా mention చేసి వున్నవి Detailed గా కావలసివస్తే వారికి ఇస్తాను. చూడవచ్చు. ఈ Plan book లో R.T.C. కి separate item గా mention చేయబడివుంది. Mining Corporation సంగతి మనవిచేసివున్నాము. అయితే అవి industrial enterprises అనే Head క్రింద వుంది. Schemes of 3rd Five Year Plan included in Budget estimates for 1963-64 లో వుంది అని మనవి చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Planning లో ఇచ్చిన details లో వుంది కాని major budget details లో లేదని మా మనవి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అది Planned item. Plan scheme కాబట్టి industrial enterprises 1963-64 లో కేటాయించబడినదానిలో చూపబడివుంది. తరువాత కొన్నివిషయాలలో సభ్యులకు స్వేచ్ఛ కావాలని చెప్పారు. తప్పకుండా స్వేచ్ఛ వుంది. స్వేచ్ఛ లేకుండా ఏమీలేదని మనవి చేస్తున్నాను. మేము tours కి వెళ్ళినపుడు అనేకమంది వచ్చి representations ఇస్తూ వుంటారు. ఇచ్చినవారు ఏ పార్టీవారు అని ప్రశ్న వెయ్యము. మొహము చూసి కనిపెడితే కనిపెట్టవచ్చు కాని ఏ పార్టీవారు అని అడిగే దృష్టితో చూడము. తరువాత వావిలాల గోపాల కృష్ణయ్యగారు raise చేసిన పాయింట్లకు దశరథరామిరెడ్డిగారు సమాధానము చెప్పారు. నాగభూషణరావు మాట్లాడుతున్న సమయములో మధ్యలో ఆపి తమరే సమాధానము చెప్పారు. ఏ కోర్టు ఆర్డర్సు అయినా executive అమలు జరిపినపుడే గౌరవము వస్తుంది. అప్పుడే democracy నడుస్తుంది. లేకపోతే కష్టము. వరంగల్లు మునిసిపాలిటీని supersede చేయాలని చెప్పారు. వారు చెప్పినా, నేను వారితో ఏకీభవించినా supersede కావడము కష్టము. క్షమించలేని తప్పులుంటే చేయవలసి నదే. సరియైన కారణాలు చూపించాలి అని మనవిచేస్తున్నాను. వరంగల్లులో స్త్రీల కళాశాల పెట్టమన్నారు. వారంతా చందాలు వసూలుచేసి ఇస్తే ఆక్షేపణ లేదు.

ఇప్పుడు ఇంజనీరింగు కాలేజి, మెడికల్ కాలేజి, హాస్పిటల్ వున్నది. 1956 లో చూసిన వరంగల్లుకు ఇప్పటి వరంగల్లుకు రూపురేఖలు మారిపోయినవి. Important place. స్త్రీల కళాశాల వుండవలసిన అగత్యము వుంది. కాకినాడ, కర్నూలులో చేసినమాదిరి కొంతమంది పెద్దలు ముందుకువచ్చి సహాయముచేస్తే ప్రభుత్వము దోహదమిచ్చి కళాశాలను ఏర్పరిచే పరిస్థితులను కల్పించుకోడానికి అవకాశము వుంటుంది. గ్రామోద్యోగులు త్రిశంకు స్వర్గములో వున్నారు అని లక్ష్మణదాసుగారు చెప్పారు. క్రిందకో, పైకో తీసుకొనిపోయే ప్రయత్నము మనము చేద్దాము. వెంకటేశ్వర రావుగారు excise arrears గురించి చెప్పారు. Excise arrears, sales Tax arrears, Land revenue Rrreears కొంతవరకు వున్నవి. Land Revenue arrears గత సంవత్సరం కొంత collect చేసాము. ఈ సంవత్సరం collect చేస్తున్నాము. Sales Tax arrears స్టేలు లేనివాటన్నింటిని వెంటనే వసూలుచేయాలని ఉత్తర్వులు ఇవ్వబడినవి. Excise arrears కి సంబంధించి పెద్దవారిని చూసి భయపడుతున్నారు తగుచర్య తీసుకొనడములేదు అని అన్నారు. అటువంటి మాటకు అవకాశం లేకుండా అనవసరమయిన stay ఇవ్వకుండా వసూలుచేయాలని, ఏదయినా వేలము పెట్టినపుడు bidders రాకుండాచేస్తే ప్రభుత్వము తరఫునే కొనవలసినదని ఉత్తర్వులు ఇవ్వడం జరిగినది. తీసుకోవలసిన చర్యలు తీసుకొంటున్నాము. కమీషనర్లను పిలిచి arrears వుండడము మంచిదికాదు, వసూలు చేయాలని పదేపదే చెబుతున్నాము అని మనవిచేస్తున్నాను. Administration quality పెంచాలన్నారు. Quantity పెరుగుతున్నది. Quantity తో పాటు Quality కూడా పెరగాలని ప్రయత్నం చేస్తున్నాం. Organization methods తీసికొంటున్నాము, research చేయుస్తున్నాము, delays cut down కావటానికి, files jump కావటానికి......

శ్రీ యస్. వేమయ్య: Quantity పెరుగుతున్నది కాని quality పెరగటం లేదు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: Quantity ఏక్ దమ్‌న ఒకటికి 10 రెట్లు అయినప్పుడు ఆ ratio లోనే quality కూడా పెరుగుతునే వుంది.

అయ్యపురెడ్డిగారు బాలకవి. కొంత కవిత్వంకూడా చెప్పారు. బడ్జెటు సమావేశాలు ఏమిటి, ఇది చేయాలి, అది చేయాలి అని opposition వారు అంటారు, చేస్తాం చూస్తాం అని ప్రభుత్వం చెబుతూ వుంటుంది. ఇదంతా గ్రామఫోన్ రికార్డు మాదిరిగా వుందన్నారు. ఇట్లాగే వుంటుంది కాని కొత్తగా invest చేసి తీసుకువచ్చేది ఏమీలేదు. వెహికిల్స్‌కు ఎక్కువ డబ్బు అవుతోందన్నారు. ప్రభుత్వంలో అనేక డిపార్టుమెంట్స్‌కు Vehicles కావలసిందే, ఒక్క Police department లో

కొన్ని వేల Vehicles వున్నాయి, మొత్తం అన్ని డిపార్టుమెంటులలో కొన్ని వేల Vehicles పని చేస్తున్నప్పుడు ఖర్చు తగ్గదు. కొందరు గౌరవసభ్యులు యింకా అధికారులకు Vehicles ఇవ్వాలి. ఇస్తేనేకాని పని చేయరు, అని చెప్పారు. అది సక్రమమై వుండవచ్చు, న్యాయమై వుండవచ్చు, అవసరమై వుండవచ్చు, అయినా ఎమర్జన్సిలో కొంత తగ్గించాము. ఎమర్జన్సిలో జీప్స్ కొనాలన్నా దొరకటంలేదు. అదికూడా ఉపయోగంగానే వుంది. ఏదైనా department అడిగితే లేదు బాబూ అని చెప్పటానికి అనుకూలంగా వుంది. టాక్సేషన్ ఎలా జరుగుతున్నదో research చేయాలన్నారు. ఇది ఒక ఎడిషినల్ ఎక్స్‌పెన్డిచర్. నీరా సొసైటీలు పెడుతున్నందుకు అభినందించారు. వారికి నా నమస్కారాలు.

రాంగోపాలరెడ్డిగారు మూడు మూలసిద్ధాంతాలను స్థూలంగా చెప్పారు. వాటిని నేను వివరంగా ఆలోచించవలసిన అవసరం వుంటుంది.

గోపాలకృష్ణయ్యగారు లెజిస్లేటర్స్‌కు ఎక్కువ salary ఇవ్వవద్దన్నారు. శాసనసభ్యులు ఏదో డబ్బుకోసం పని చేస్తున్నారు అనే మాటకాదు. వున్న పరిస్థితులలో కొన్ని సౌకర్యాలను వేరే కొన్ని ఇతర కారణాలవల్ల కలుగచేయనప్పుడు ఆ సౌకర్యాలను వారి అంతట వారే కలుగచేసుకొనటానికి అవకాశం వుండేటట్లు మేము చేస్తున్నాము తప్ప ఏదో శాసనసభ్యులు కొన్ని వేలు ఖర్చుపెట్టి దానిమీద ఆధారపడి వచ్చారు అనే ఉద్దేశంతో వచ్చారని అనుకోవటం పొరబాటు. ఒకవేళ మేము కొంచెం ఎక్కువ ఇవ్వటానికి ఆమోదించినా ఇష్టంలేనివారు తీసికోకపోతే తప్పులేదు. తప్పకుండా తీసికోకుండా వుండవచ్చు. ఈరోజు నేను నా శాలరీని సరెండర్ చేస్తానంటే మీరు ఆక్షేపణ చెప్పరు. కంగ్రాట్యులేట్ చేస్తూ ఉత్తరం వ్రాస్తారు. వున్న విషయాన్ని మనం ఆలోచించాలి. కేవలం ప్రాపగాండా వాల్యూకోసం కాదు. గౌరవసభ్యులు 40 రోజులు ఇక్కడవుండి, పనిచేసి, నిద్రాహారాలు మాని, భార్యాపిల్లలను వదిలిపెట్టి ఇక్కడ పనిచేస్తున్నప్పుడు వారికి పోస్టేజ్ అనుకోండి, యింకో సౌకర్యం అనుకోండి, ఏదో నాల్గు రూపాయలు ఇచ్చే సౌకర్యం కలుగచేసుకొంటే కేవలం జీతంకొరకే చేస్తున్నామనే భావంతో గౌరవసభ్యులు వుండరాదు, ప్రజలు వుండరాదని నేను భావిస్తున్నాను. ప్రజలు మనగురించి వేరుగా అనుకోరని నేను అనుకొంటాను. బడ్జెటింగ్ గురించి వారు అనేకసార్లు చెప్పిందే మళ్ళీ చెప్పారు. రశీదులు వచ్చినప్పుడు ఆడిట్ పెట్టమని చెప్పారు. అది ఎక్సైజ్ ఫారెస్టు డిపార్టుమెంటులలో ఏ. జి. గారు మొదలుపెట్టారు. క్రమక్రమంగా మిగిలిన డిపార్టుమెంట్స్‌కు వస్తుందనుకొంటాను.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావుగారు డిసెంట్రలైజేషన్ గురించి, బెజవాడలో డ్రైనేజ్ గురించి, మలేరియా గురించి మాట్లాడారు. మలేరియా ఎరాడికేషన్ స్కీము ఒకటి రెండు సంవత్సరాలలో అవుతుందనుకొంటున్నాము.

మల్లారెడ్డిగారు Registration శాఖలో కొన్ని కోట్ల రూపాయలు నష్టం వస్తున్నదని చెప్పారు. Under valuation వల్ల అని వారు చెప్పివుంటారనుకొంటున్నాను. అది కొంతవరకు నిజమేననుకోవాలి.

వేమయ్యగారు సోషలిస్టిక్ పాట్రన్ బడ్జెటు కాదన్నారు. సోషలిస్టిక్ పాట్రన్ బడ్జెటు అంటే ఏమిటో నాకు తెలియదు. Land reforms ఏమిటి, Co-operative farming ఏమిటి, హరిజన్, గిరిజన్, బాక్‌వర్డ్ క్లాస్‌లయొక్క ఎడ్వాన్స్‌మెన్ ఏమి, కంపల్సరి ఎడ్యుకేషన్‌ఏమి, ఓల్డేజ్ పెన్షన్‌ఏమి, ఫ్రీ ఎడ్యుకేషన్‌ఏమి, మెరిట్ స్కాలర్‌షిప్స్ ఏమి, కార్మికులకు సహాయం చేయటం ఏమి, మినిమమ్ వేజెస్ అమలు చేయటంఏమి ఇవన్నీ సోషలిస్టిక్ పాట్రన్ కాకపోతే ఏమిటి ? These are all matters which are conducive to the creation of socialistic pattern of society. ఇవన్నీ మొత్తం ఆలోచించుకొని మనం చేసే కార్యక్రమం–It is leading towards that. Unemployment గురించిచెప్పారు. నిజమే. 1958 వరకు చేయమని చెబుతున్నారు. ఇప్పుడున్న కష్టపరిస్థితులలో అది సాధ్యంకాదేమో. We can't blow hot and cold, Sir. Deputy Registrar యొక్క promotion విషయంలో G.O. పాటిస్తే గత 9, 10 సంవత్సరాలనుండి service లో వున్న అనేక కులాలవారిని, అనేక మతాలవారిని, 1,50,200 మందిని ఏక్‌దమ్ సూపర్‌సీడ్ చేసి వారికి కల్పించాలంటే మనసులో బాధగా వుంది. ఎవరైనా ఉద్యోగంలో చేరినవారు సక్రమంగా, న్యాయంగా, నీతిగా ప్రమోషన్ వస్తుందనే సంకల్పంతో చేస్తున్నారు. Conditions being equal గా వున్నప్పుడు కాస్త సహాయం చేయటానికి అవకాశం వుంటుంది కాని 10 సంవత్సరాలనుండి service లో వున్న 200 మందిని సూపర్‌సీడ్‌చేసి ఇలా చేయటం కష్టమైనమాట. కొంతమంది హరిజన్స్‌కు రాలేదని చెప్పారు. రాకపోతే తిరిగి విచారిస్తాము. మరీ ఇంతమందికి ఒక్కసారిగా అన్యాయంచేసి ఎవరినోతెచ్చి నెత్తిమీద పెట్టకుండా ఏదైనా న్యాయం చేయగలిగి వుంటే తప్పకుండా చేస్తామని మనవిచేస్తున్నాను.

Financial Advisers అనవసరం అన్నారు. వారికి ఎందుకు కోపం వచ్చిందో మరి. As a Finance Minister చెబుతున్నాను. ఫైనాన్షియల్ ఎడ్వైజర్‌లు లేకపోతే మాకు కంట్రోల్ వుంటుంది. అది డిపార్టుమెంట్స్ కోరినదే.

ఈ files ఒకటికి నాల్గుసార్లు ఇటూ అటూ తిరుగకుండా, ఏ departmentలో వున్న Financial Advisers అక్కడే ఆలోచించుకొని, అక్కడి సెక్రటరి, డిప్యూటి సెక్రటరి ఆలోచించుకొని తొందరగా కార్యక్రమం జరిపించటానికి సౌలభ్యంగా వుంటుందని delays ను తగ్గించటానికి పెట్టారు. వారు financial advisers గా కాకపోతే Assistant Secretary గానో, Deputy Secretary గానో వుంటారు. కేవలం ఉద్యోగం create చేయటం అనేమాట లేదు. ఎవరినో బైటవారిని తీసుకువచ్చి వేయటం కాదు. అసలు Finance department, thankless department 99% 'no' అనే చెప్పాల్సివస్తుంది. Finance Minister మిగిలిన మంత్రులందరికీ కష్టంగా వుండే మంత్రి. ఇది దురదృష్టం. Social Welfare Advisory Committee meet కాలేదన్నారు. కొత్తదో పాతదో నాకు తెలియదు. వున్నది meet అయ్యేటట్లు చేయవచ్చు. గౌరవ సభ్యులు చాలా విషయాలు చెప్పారు. వారు అనేక సూచనలు చేసినందుకు నా ధన్యవాదాలు చెబుతూ సెలవు తీసికొంటున్నాను,

Mr. Speaker: The question is:

That the Andhra Pradesh Appropriation Bill, 1963, be read a first time"

The motion was adopted.

Sri K. Brahmananda Reddy: I beg to move:

"That the Andhra Pradesh Appropriation Bill, 1963, be read a second time"

Mr. Speaker: Motion moved.

(Pause)

Mr. Speaker : The question is :

"That the Andhra Pradesh Appropriation Bill, 1963, be read a second time"

The motion was adopted.

Clause 2. The Schedule, Clause 1 and Preamble.

Mr. Speaker: The question is:

"That clause 2, the Schedule, Clause 1 and Preamble do stand part of the Bill"

The motion was adopted.

Clause 2, the Schedule, Clause 1 and Preamble were added to the Bill.

Sri K. Brahmananda Reddy: I beg to move:

'That the Andhra Pradesh Appropriation Bill, 1963, be read a third time"

Mr. Speaker: Motion moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: అధ్యక్షా ఇందాక నేనొక point అడిగాను. ఎలక్ట్రిసిటీ బోర్డు ఎక్కౌంట్స్ పెట్టినప్పుడు qualifiedగా పెట్టకుండా unqualified గా పెట్టారు. దానికి కావలసినవన్నీ పూర్తి చేయలేదు. ఈ విషయం డెప్యూటీ స్పీకర్ గారికి చెబితే మళ్ళీ జవాబు చెబుతామని అన్నారు. ఇది last minute. ఇప్పుడు తప్పితే ఇక దానికి సమయం లేదు.

Mr. Speaker. There is no question of giving reply now. You should have raised it before he finished his reply. Now we are in the third reading stage.

Sri Vavilala Gopalakrishnayya: This is the very time I have to raise it. ఎలక్ట్రిసిటీ బోర్డు ఎక్కౌంట్స్ ఫిబ్రవరిలో పెట్టవలసింది కాని తరువాత పెట్టారు.

Mr. Speaker: Now copies have been circulated. I think they were received this morning or so.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: పెట్టారు కాని rule ప్రకారం పెట్టలేదు దానిలో ప్రొసీడింగ్స్, మినిట్స్ పెట్టాలని వుంది. అది పెట్టలేదు. అవి పెట్టకపోతే పూర్తిగా పెట్టినట్లు కాదు.

Mr. Speaker: I well get it examined.

(Pause)

Mr. Speaker: The question is:

"That the Andhra Pradesh Appropriation Bill, 1963, be read a third time"

The motion was adopted.

Mr. Speaker: The question is:

"That the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1963 be read a first time."

The motion was adopted.

Sri K. Brahmananda Reddy: I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No. 2) Bill 1963, be read a second time"

Mr. Speaker: Motion moved.

(Pause)

Mr. Speaker: The question is:

"That the Andhra Pradesh Appropriation (No. 2) Bill 1963, be read a second time"

The motion was adopted.

Clause 2, The Schedule, Clause 1 and Preamble.

Mr. Speaker: The question is:

"That clause 2, the Schedule, Clause 1 and Preamble do stand part of the Bill"

The motion was adopted.

Clause 2, the Schedule, Clause 1 and Preamble were added to the Bill.

Sri K: Brahmananda Reddy: I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No, 2) Bill, 1963, be read a tnird time"

Mr. Speaker: Motion moved.

(Pause)

Mr: Speaker: The question is:

"That the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1963 be read a third time"

The motion was adopted.

"The Andhra Prodesh Cooperative Bank (Formation) Bill, 1963.

Sri K. Brahmananda Reddy: Sir, I have to move the Bill. In the evening today, I am engaged in the Upper House from 3 O' clock because the same Appropriation Bills will go there.

Mr. Speaker: In that case, you may move the Bill (Cooperative Bank Formation Bill) now and we will take up the discussion on it tomorrow.

Sri K. Brahmananda Reddy: I beg to move:

"That the Andhra Pradesh State Cooperative Bank (Formation) Bill, 1963 (as reported by the Regional Commitee) be read a second time."

Mr. Speaker: Motion moved.

Discussion will take place tomorrow.

The House now stands adjourned till 3 p.m. today.
1.30 p.m. (*The House adjourned till Three of the Clock*)

(The House reassembled at Three of the clock)

BUSINESS OF THE HOUSE

Sri N. Ramachandra Reddy: Sir, The Andhra Pradesh State Cooperative Bank (Formation) Bill 1963 which has been moved in the morning and the other Bills which stand in the name of Sri K. Brahmananda Reddy, Minister for Finance, i.e., Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1963 and the Andhra Pradesh Motor Spirit Taxation, (Amendment) Bill, 1963 may kindly be taken up tomorrow.

Sri Tenneti Viswanatham: While agreeing with the proposition made by the Minister, I want to say that the time allowed for the Sales Tax Bill is necessarily shortened. Can we not extend the session by one day?

Mr. Speaker: I have no objection if members agree.

Sri Tenneti Viswanatham: If we want more time for the Sales Tax Bill, the session has to be extended by one day; otherwise the discussion on Krishna-Godavari water has to be reduced.

Mr. Speaker: I don't want the time to be reduced for that. If members agree we can sit on the 31st evening also. Now the Minister for Agriculture will move the Andhra Pradesh Forest Laws (Amendment) Bill 1963.

GOVERNMENT BILLS

The Andhra Pradesh Forest Laws (Amendment) Bill, 1963

The Minister for Agriculture (Sri A. Balarami Reddy): Sir, I beg to move:

"That the Andhra Pradesh Forest Laws (Amendment) Bill, 1963 be read a first time."

Mr. Speaker: Motion moved.

శ్రీ ఎ .బలరామరెడ్డి: అధ్యక్షా, మన ఆంధ్రదేశములోని అడవులలో చాల అమూల్యమైనటువంటివృక్షజాతులున్నవి. వాటిలో ముఖ్యమైనటువంటివిచందనము, ఎర్రచందనము. ఇవి చాల ముఖ్యమైనటువంటివి. చందనములోనుండి తీసె నూనెకు విదేశాలలో చాల విలువగల ధర [illegible] విపరీతముగా పెరిగి పోతున్నది. ఈజాతికి చెందిన చెట్లు ముఖ్యముగా చిత్తూరు జిల్లాలోను, కడప జిల్లాలోను, తెలంగాణాలో వికారాబాదు తాండూరులలో ఎక్కువగా వున్నవి అదేవిధముగా ఎర్రచందనముకూడ విదేశ మార్కెటులో చాల విలువ కలిగి ఉంది. ముఖ్యముగా జపాను దేశంవారు మ్యూజిక్ **instruments** కు గాను ఎక్కువధర పెట్టి తీసుకుంటున్నారు. షుమారు మూడు వేలనుండి నాలుగువేలవరకు ఒక టన్ను లభ్యమగుతున్నాయి. అందుకుగాను దీని విలువ పెరిగింధనడానికి షే

మాత్రం సందేహములేదు. అందువల్ల వీటికి సంబంధించిన దొంగతనాలు మన అడవులలో ఎక్కువగా జరుగుతున్నాయన్న విషయం సభ్యులందరికీ తెలుసు. ఈ దొంగతనాలను అనేకసార్లు పట్టుకొనడంకూడ జరిగింది. కాని వీటిని అరికట్టడానికి మనవద్ద తగినంతగా శాసనాలు లేవు. ఇప్పుడువున్న Forest Acts ప్రకారం నేరస్థులకు విధించబడే penalties కంటె దొంగలించబడే సరుకులయొక్క విలువ హెచ్చుగా వున్నది. అందువల్ల ఈదొంగతనాలను అరికట్టడానికి కఠినమైన శిక్షలను విధించుటకు వీలుగా చట్టాన్ని సవరించుకోవలసి అవసరం ఏర్పడింది. అదే విధంగా యిప్పటి Act ప్రకారం పట్టుబడిన అటవీసంపద ఫలసాయం వగైరా స్వాధీనపరచుకొనుట అనేది నేరవిచారణ చేసే Magistrates విచక్షణకు వదలి వేయబడింది. అందువల్ల నేర విచారణ చేసే Magistrates చాల సందర్భాలలో నామమాత్రమైన penalties విధించడం, అమూల్యమైన కఱ్ఱను వారికి వదలి వేయడం జరుగుతున్నందున ప్రభుత్వానికి తీరని నష్టం వాటిల్లడమే గాక దొంగ తనాలు పెరిగేఅవకాశంకూడా ఉన్నది. అందువల్ల పట్టుబడినకఱ్ఱను ఫలసాయాన్ని తప్పనిసరిగా స్వాధీన పరచుకొనుటకు అవసరమైన నిబంధనలను ఏర్పాటు చేసుకోవాలి, అంతేగాక ఈనాడు చందనంకఱ్ఱ నిల్వచేసుకొనుటకు లైసెన్సుపొందే అవకాశం చట్టంలోలేదు. అయిదు కిలోలకంటె ఎక్కువ నిలవచేసుకోవాలంటే వారు ప్రభుత్వంనుండి లైసెన్సును పొందుటకు వీలుగా ఈబిల్లులో ఒక ప్రొవిజన్‌ను ఏర్పాటుచేయడం జరిగింది. ఈకఱ్ఱను ఎక్కువగా ఉపయోగిస్తున్న ఫ్యాక్టరీలకు వెళ్ళి లెక్కలను పరిశీలించుటకు మన ఉద్యోగులకు నేటి చట్టప్రకారం అవకాశం లేదు. దానికికూడా ప్రొవిజన్‌ను ఈచట్టములో కలిగించుకోవలసిన అవసరం వున్నది. కాబట్టి ఈవిషయాలు అన్నింటిని సక్రమంగా చర్చించి బిల్లును పాస్‌చేస్తే అమూల్యమైన అటవీసంపదను రక్షించుకొనడమేకాకుండా మన అడవులను ఎక్కువగా సంరక్షించుకొనుటకు వీలవుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. ఎల్. నరసింహారావు: అధ్యక్షా! ఇప్పుడు ఒకేక్లాజు ద్వారా అయిదారు sections ను arrange చేయడం జరుగుతున్నది. జనరల్‌గా ఒక section ఒక క్లాజుద్వారా అమెండుచేయడం ఆచారం. ఇక క్లాజు (II) లో A, B, C, D. అనిపెట్టి దాదాపు ఆ section ను అమెండుచేయటం confusion ను create చేస్తుంది. కాబట్టి ఇది సరైన పద్ధతికాదని భావిస్తున్నాను. దానిని గురించి మీరుకొంత clarify చేస్తే బాగుంటుంది.

Sri E. Ayyapu Reddy: The object of the amendment is clearly stated, Sir. It is quite clear that the Government intends to punish very severely those people who

smuggle red sandal and sandal wood. Sections 21 and 24 of the Forest Act have been amended. All the other amendments are only consequential amendments. There is not, as stated by the hon. member Sri K. L. Narsimha Rao, amendment of every section. Only sections 21 and 24 are sought to be amended and the others are merely consequential. Therefore the Bill, as it is, is quite in order.

Sri Tenneti Viswanatham: The point raised is not that the amendment is out of order, Mr. Speaker, if I may be permitted to say so. Since different sections are mentioned, why not give different numbers to the clauses so that it may be easily understood; otherwise the first impression gathered would be that these amendments relate only to a particular organic section of the entire Act. As they relate to different things, it is much better to give different numbers. There is nothing more that is needed. It is more a question of drafting elegance. We are not saying it is irregular, but certainly it gives us a wrong impression.

Mr. Speaker: Your suggestion is for more clarity of thought.

Sri Tenneti Viswanatham: Yes, Sir; that is the correct expression.

Sri. E. Ayyapu Reddy: We are supplied with copies of the existing Act and also the proposed amendments. It is quite clear and I do not find anythiug confusing or irregular about it.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : Irregular అనేసమస్య రానేలేదు. ఒక క్లాజుద్వారా ఆ section ను amend చేస్తూ అది consequential అంటున్నారు. ఏమైనప్పటికి ఇదివరకు అనుభవం ప్రకారం ఒక క్లాజుద్వారా ఒక section ను అమెండు చేయడం పరిపాటి. కాబట్టి ఏ section కు ఆ section వేరు వేరుగా

అమెండు చేయకుండా ఆ sections ను ఒక క్లాజుద్వారా అమెండు చేయడం సరి కాదని నాఅభిప్రాయం.

శ్రీ ఎ. వేంకటేశ్వరరావు : తెలంగాణా ప్రాంతానికి ఒక చట్ట మున్నది. ఆంధ్రప్రాంతానికి కూడా వేరే ఒక చట్టమున్నది. There are two separate and independent Acts. But, however the amending Act is one which is amending both the Acts at a time.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : Point of order క్రింద తెస్తున్నాను. హైదరాబాదులో Forest Act వున్నది. ఆంధ్రలో Forest Act వున్నది. ఈ రెండింటిని ఒక క్లాజుద్వారా అమెండు చేస్తున్నారు. ఈపద్ధతి రూల్సుకు అనుగుణం కాదనుకుంటాను.

Mr. Speaker: అది అనుగుణంగా లేదని అనుకుంటున్నానంటున్నారు. You are not able to quote the relevant rule on which you are relying for your position. No doubt what you say stands to reason. By one and the same Bill two Acts are sought to be amended—one that is in force in Telangana and the other in India. Is it proper, you ask. I too feel like that; but what is the provision under which we are doing it.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : మాకు doubt వుంది కాబట్టి మిమ్ములను అడుగుతున్నాము.

Mr. Speaker : ఆవిషయంగురించి వారినికూడా అడుగుతాను.

Sri Vavilala Gopalakrishnaiah: ఆయన point of order తెచ్చారుకదా.

Sri A. Venkateswara Rao : Point of order గానే లేవదీశాను.

Mr. Speaker: A point of order must relate to some kind of irregularity; if we are going against the rules or any existing laws, then of course any member can raise a point of order, saying that we are going against the rules. A point of order is raised generally when we are contravening the rules in force or any laws which are in

force. Every member cannot simply get up and say that he is raising a point of order. A point of order must relate to contravention of rules or existing laws. A point of information is different. Every member can ask for a point of information. A point of order is entirely different. So when you raise a point of order I want you to explain to the House as to how the contravention of the rules is made.

Sri Vavilala Gopalakrishnayya: When we amend a certain Act we can bring an amending Bill. Here we are amending two Acts in the same Bill.

Mr. Speaker: That is what Sri K.L. Narasimharao is saying. Till both the Acts are integrated and the law in respect of both Telangana and Andhra is made uniform there are two different Acts for Telangana and Andhra-whether by the same bill we can seek to amend two Acts— అనేది వారు చెప్పినారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : మీరు చెప్పింది నిజమే. వారు point of order ను raise చేస్తున్నారని నేను ఊరుకున్నాను. I too want to raise the point of order.

మిస్టర్. స్పీకర్ : నరసింహారావు ఆవిషయం గురించే చెప్పారు. ఒక్క బిల్లుతో రెండు యాక్ట్సును అమెండు చేస్తున్నారు.—it may not be regular అని వారు చెప్పారు. వేరు వేరు బిల్లులతో రెండు చట్టాలను అమెండు చేయవచ్చు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఇంకోటికూడా ఉన్నదండి. ఇతర Act ఏమైనా మనం తీసుకువచ్చి amend చేస్తూ ఉంటే, దానిలో entity కలిగినటువంటి రెండు Acts ను, separate గా ఉండవలసినవాటిని ఇక్కడ చేశారు. ఈ రెండు Separate Acts గా ఉన్నవి. ఇదివరకుకూడా కొన్నిసార్లు జరిగాయి. ఏమిటంటే తెలంగాణాలో ఉన్నటువంటి ఒక section, ఇంకో section కలిపారు. Major Act వేరే ఉంది. దాన్ని ఇక్కడకు తీసుకువచ్చారు, కాని ఇప్పుడు అట్లా కానేకాదు. ఒక Act తీసుకువచ్చి దానిలో ఏమైనా provision ఉంటే దాన్ని safety

కోసం, provision లో దాన్ని తప్పించటంకోసం తప్ప, దేనికి అది independent గానే ఉంటున్నది. కాని రెంటిని చేయటంవల్ల ఇది ఏ Act లోకి వస్తుందో తెలియకుండా ఉంది. ఇప్పుడు దీన్ని amend చేశాం అనుకోండి. Amend చేసినతర్వాత ఆ Act లోని Clause తీసుకొందాము. లేకపోయినట్లయితే రెండు Acts ఉన్నవి. అవి ఆంధ్ర Act ఒకటి, మద్రాసు Act ఒకటి, మరియొకటి తెలంగాణా act ఒకటి ఉన్నది. ఈ రెండింటికి కూడా separate acts ఉన్నవి. ఆ separate acts లోనే రెండు clauses పెట్టారు. మేజర్ contention లో మాత్రం అంతపెద్ద contest ఏమీలేదు. కానీ procedure లోకి వచ్చేసరికి, Legal point లోకి వచ్చేటప్పటికి చిక్కువస్తున్నది. రెండు acts ఒకటిగా చేసుకొని దానిలోకి తీసుకువస్తే పోయేది. కాని Major acts రెండు separate గా ఉంటున్నవి. ఆ సందర్భంలో నరసింహారావుగారు చెప్పినది substantial point అని తమకు submit చేస్తున్నాను.

శ్రీ ఎ. బలరామిరెడ్డి : అధ్యక్షా ! ఇవి ఒకే subject కు సంబంధించిన రెండు Acts. కాబట్టి, దీనిలో పొరపాటు ఏమీలేదు. Legal difficulty ఏమీలేదని తేలుతూంది. అంతే గాకుండా ఈ విధమైన ప్రిసిడెంట్ కూడా ఉన్నదని తేలింది. Central Finance Act కూడా ఇదేవిధంగా amend చేసినారట. అందువల్ల ఏమీ ఆక్షేపణ ఉండదని మనవి చేస్తున్నాను.

Mr. Speaker : That is a Central Act.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : Finance Act అంటే అందులోనే Income Tax Act, Excise Act అన్నీ amend చేశారు. బహుశా, ఈ రెండు Acts లోను ఒక act amend చేసేది ఏలాగు అనేదానికి మంత్రిగారు ఈ జవాబు తీసుకువచ్చి ఉంటారు అది సరే. ఇప్పుడు కావలసింది, ఇది clean గా ఉండటంకోసం అని, రెండు వేరే వేరే ఉండాలని, ఉంటే బాగుంటుందని అంతా అంటున్నారు. Subject లో ఏమీ తేడాలేదు. కాని Short Title మాత్రం అంత clean గా లేదు. దీనికి Long Title సరిగానే ఉంది. ఆ Short Title మాత్రం రేపు అచ్చు అయి వచ్చినతర్వాత, అది ఎవరు అయినా చూచినప్పుడు ఏ Act amend చేశారో తెలియదు. సరిగాఅర్థంకాదు. An act to amend the Forest Laws అని general గా ఒక Text Book heading మోస్తరుగా పెట్టి వేశారు. ఆ short title కూడా కొంచెం clean గా ఉండాలి. తరువాత sections కు renumbering ఇస్తే బాగుంటుంది, ఏ clause అయితే చేస్తున్నామో, ఆ clause కు clean గా Renumber

ఇవ్వటం, ఒక clause కు sub-clause వేయటం కొంచెం clean గా ఉంటే బాగుంటుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : వారు Finance Act తీసుకువచ్చాం అన్నారు. Finance Act అనేది original Act. అది ఎందువల్ల తీసుకువచ్చినట్లు ?

Mr. Speaker : That does not apply.

Sri E. Ayyapu Reddy: The objection of Hon'ble Member, Sri Viswanatham is that there is no clarity in the present Bill. I suggest that he can move amendments to clarify it, if he thinks he can better the Bill. Also if the other Hon'ble Members think that they can better the Bill they can move amendments.

Mr. Speaker: After all there is no dispute. The question is with regard to numbering of the Sections and to make the whole thing clear.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Clause వారి వచ్చినప్పుడు. general discussion చేస్తూ redraft చేస్తే బాగుంటుంది. General contention కి agree అయ్యాం. Details లోకి వచ్చినప్పుడు అది చేసుకోవచ్చు.

Mr. Speaker: We will do one thing. We will finish the discussion. Tomorrow in the Second Reading, in view of the suggestions made by the Hon'ble Members, we will try to get the whole thing redrafted. We will take it up tomorrow. After that it won't take much time and still if the Hon'ble Members want to move any amendments, they can move their amendments. Tomorrow we will see whether any alterations can be made and it won't take much time because the discussion will be over. In fact, I am seeing it for the first time.

Sri E. Ayyapu Reddy: In the Rules also the procedure is not fixed.

Mr. Speaker: We will get the whole thing examined.

Sri E. Ayyapu Reddy: If the Members find that the Bill is so hopelessly drafted, they can move their amendments. Members also can help;

Mr Speaker: Mr. Viswanatham and Mr. Ayyapu Reddy are lawyers and they can also help; they will sit together and help in the proper drafting of the Bill. We will accept it. Mr. A. Venkatesware Rao is also an Advocate.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు: అధ్యక్షా! ఇప్పుడు Forest Acts గురించి amendment తీసుకురావటం జరిగింది. In section 2 of the Amendment Act అందరు కోరిన విధంగానే ఉందనుకోండి. కాని Forest Produce అంటే, దాని యొక్క definition లో Sandal Wood లేకపోవటంవల్ల ఈ Amendment తీసుకురావటం జరిగింది. దానిలో ఎవరూ బేధించవలసిన పనిలేదు. Forest Produce మాత్రం దానిలో include చేయవలసి ఉంది. కాని ఇదే సందర్భంలో Forest Acts తెలంగాణా ప్రాంతములోను, ఆంధ్రప్రాంతములో ఏవిధంగా అమలు పరుస్తున్నది, వాటియొక్క provisions గురించి, ఎటువంటి amendment రావలసి ఉంది, వివరంగా చర్చించవలసి ఉంది. ముఖ్యంగా Forest areas ఎక్కువగా ఉన్నటువంటి వరంగల్ జిల్లా, కరీంనగర్ జిల్లా, ఆదిలాబాద్ జిల్లా, మరియు ఆంధ్రప్రాంతములో అడవులు ఎక్కువగా ఉన్న ప్రాంతములోను, Forest areas లో నివసిస్తున్న Tribal people ని Forest సిబ్బంది చాలావిధాలుగా కష్టాలు పెడుతోంది. అక్కడ నివసిస్తున్న Tribal జనంమీద దాదాపు 24 రకాలు పన్నులు వేస్తున్నారు. అవి legal గా ఇచ్చే పన్నులు కాదు. చీపురులమీద, కట్టెలమీద, ఇలాగే ఎన్నో రకాల illegal పన్నులువేసి వారినుండి collect చేస్తూన్నారు. పూర్వపు హైదరాబాదు గవర్నమెంటు ఉన్నప్పుడు, ఆంధ్రప్రదేశ్ ఏర్పడినతర్వాత Tribal people ప్రభుత్వం దగ్గరకు Representation రావటం, ఆలాగే ఆ ప్రాంతాలకు Tribal Officers వెళ్ళినప్పుడు వారి దృష్టికి అక్కడ జరుగుతున్న అన్యాయాలను తీసుకురావటం జరిగింది. 1953 లో వరంగల్ జిల్లాలో నర్సింపేట తాలూకాలోని అశోకనగర్ అనే గ్రామంలో ఒక Tribal Conference జరిపారు. అప్పుడు Minister గా ఉన్నటువంటి శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు ఆ సమావేశమునకు అధ్యక్షత వహించారు. దానికి అందరు కోయలు హాజరు అయి ఉపన్యాసములలో పాల్గొని,

వారి అవసరాలు ప్రభుత్వదృష్టికి తెచ్చారు. ఏ గ్రామాలు అయితే Forest area లో ఉన్నవో, వాళ్ళ ఇండ్లు ఉన్నంతవరకు వాటిని Reserve Forest area లో కలప లేదు. మిగతా భాగం అంతాకూడా చుట్టూ రిజర్వు Forest లో ఉంటుంది. కొన్ని కొన్ని ప్రాంతాలలో Reserve forest కాకపోయినప్పటికి, అక్కడ కోయలు cultivate చేసుకుంటున్నప్పటికి, Reserve forest గా మారిందని చెబుతూ, ప్రతి సంవత్సరము వారిపైన illegal penalties, Forest Department తరఫున వేయడం జరుగుతున్నది. అసలు, Forest Act క్రింద, ఒక ప్రాంతాన్ని Reserve forestగా declare చేయాలంటే, దానిగురించి notification issue చేయవలసి యుంటుంది. అట్లు notification లేకుండానే ఎన్నో ప్రాంతాలను reserve forest గా declare చేయడం జరిగింది. వారంతట వారే పోవడం, అక్కడ pillars ఏర్పాటు చేయడం, reserve forest గా declare చేస్తున్నాం అని చెప్పడంగాని notification మాత్రం లేదు. Forest ఉద్యోగస్థులు అక్కడ వుండే tribal people తో నానా రకాల వెట్టిచాకిరి చేయించుకోవడం, మరి వారిపై illegal taxes వేయడంవల్ల, forest లో దొంగతనం జరిగినప్పటికి, వారు రక్షణకు పూనుకొని Department పై సానుభూతి చూపించడంలేదు. Forest లో దొంగతనము చేసినవారిపై విధించే శిక్షలు కూడా ఒక నిర్దిష్టపద్ధతిలో లేవు. ఉదాహరణకు - ఎన్నో సందర్భములలో బండ్లతో యుక్తంగా seize చేసి Forest-Range Officer ముందు disposal కు పెడితే, పది సంవత్సరములు disposal గాకుండా ఉన్న ఘటనలు ఎన్నో ఉన్నాయని తెలుపుటకు చాలా విచారిస్తున్నాను. మేము ఆ ఆఫీసర్లవద్దకు వెళ్ళి auction అయిన చేయండి, లేకపోతే ప్రభుత్వానికి తెలిపి ఏరకంగానైన dispose చేయించండి, బండి పూర్తిగా చీకిపోయి, నొగలు విరిగిపోయినవి అంటే దొంగతనం చేసిన వారి బండ్లను ఈవిధంగా వుంచేట్లయితే మళ్ళీ ఇంకోసారి బండితో రారని ఆఫీసర్లు సమాధానం చెప్పడం జరిగింది. ఈ విధంగా జరిగితే, ప్రభుత్వానికి నష్టమూ, బండి తీసుకవచ్చిన రైతుకు నష్టము. పోనీ అట్లా దొంగతనం చేసినవారికి తగు శిక్ష విధిస్తున్నారంటే, ఏదో nominal గా విధిస్తారు. దొంగతనం చేసేవారిపైన ఎంత కఠినచర్య తీసుకొంటే అంత మంచిది, కాని అదే సందర్భములో Tribal People కు మాత్రం తగిన వసతులు కల్పించాలి. వారికి కలప అవసరముంటుంది. Reserve forest కు పోవితే వారి జీవితం నడవదు. అక్కడికి వెళ్ళితే forest-people పట్టుకుంటున్నారు. ప్రభుత్వముకూడా వారిని ఆ ఏరియాలోనుండి తీసి civil area లో పెట్టుటానికి ప్రయత్నం చేసింది. కాని అది సఫలం కాలేదు. ఎందుకంటే వారు అడవి జీవితమునకు అలవాటుపడినారు కాబట్టి civil ప్రాంతాలలో నివసించడం ఇష్టంలేక బయటికి వెళ్ళిపోయినారు. Minimum requirements of the people living in the forest area will be provided so that they may also arrest

those persons who are illegally cutting away timber and other things. అందుకొరకు ఆరకంగా చేయాలని మనవిచేస్తున్నాను. Sandal wood దొంగతనం చేసేవారికి one year with fine అనే provision ఈ Forest-Act లో పెట్టారు. కాని ఇదివరకున్న చట్టం ప్రకారం Magistrate Summary Enquiry చేసి, not exceeding Six months శిక్ష వేయడానికి provision వుండినది. కాని ఇప్పుడు ఈ provision ఈ offence కు one year with fine అని గాకుండా ఈ offence సందర్భములో—Whether it will be tried summarily or whether it will be tried as a warrant case or what is the position. That has not been provided and unless we provide for that there will be confusion.

The Forest Officials will prosecute the cases. They have no experience as far as this law is concerned. సామాన్యంగా ఇదివరకు నా అనుభవంలో 100-99 cases Court నుండి వదిలివేయడం జరుగుతుంది కాబట్టి ఇటువంటి cases పటిష్టంగా జరగాలంటే Police Prosecuting Officers కు అయినా entrust చేయాలి, లేకపోతే Lawyers ఏర్పాటుచేసి వారికి అటువంటి cases conduct చేసినందుఅకు remuneration ఇచ్చే అవకాశం కల్పించాలి. ఇప్పుడు ఈ Forest Act లో ఒక amendment తీసుకురాక కేవలం one year with fine అంటే అది ఎంతవరకు లాభకరంగా వుంటుందో తెలియదు. 'మీరు ఏ Section ఐతే amend చేస్తున్నారో దానిని చదువుతాను. All Timber of forest produce which is not the property of the Government' అనేది Section లో ఇదివరకు వుంది. Act లో ఏమి చేశారంటే 'which is the property of the Government' అన్నారు. Existing Act తరువాత embodying amendment లో చూస్తే which is not the Government product అని వ్రాశారు. బహుశః దాని అర్థము The property of the Government i.e. the forest produce must be seized అని ఉండాలి. కాని Act లో అది ఇచ్చారా? బహుశః పొరపాటు జరిగిందేమో చూడవలసిందని మనవి. అంతేగాకుండా దీనిలో ఇదివరకు కూడా వుండేది. All tools, carts and cattle used in committing any forest offences అని. ఈ cattle ను మీరు exempt చేస్తే బాగుంటుంది. ఎందుకంటే Cart 'యుక్తంగా పట్టుకుంటే, Cart disposal విషయమే గాకుండా, అసలు cattle ను ఏమిచేయాలో ఇందులో లేదు. కాబట్టి కనీసం cattle ను తీసివేసి వేరే రకంగా vigourous గా చేస్తే బాగుంటుందని మనవి. పోతే ఈ Amendment Act ఒకే Amendment Act కావడంవల్ల, రేపు reference సందర్భములో గాని, ఇతర సందర్భముల్లో గాని అది బాధాకరంగా వుంటుంది. ఆ విషయాన్ని పరిశీలన

చేయాలని, వీలైతే ప్రభుత్వము వేరువేరు Amending Bills ప్రవేశపెడితే బాగుంటుందని మనవి.

Sri E. Ayyapu Reddy: Mr. Speaker, Sir, there is no Member of the House who will differ from the object of this Bill. The object of the Bill is very laudable. For the last seven years there has been no amendment to the Forest Act. The Act is as old as 1882. Strictly speaking, the value of the forest produce has gone up very much and smuggling of forest goods especially teak and other valuable timber has become a very prosperous business in all forest villages. I am glad that at least now the Hon'ble Minister has come forward with an Amendment Bill to safeguard our forest wealth.

Now certain doubts have been cast by Mr. Venkateswar Rao with regard to the effect of the Act. He is doubtful whether summary procedure will be followed or warrant procedure will be followad. Under the Criminal Procedure Code, whenever no procedure is prescribed in the Act itself the procedure precribed in the Criminal Procedure Code is followed automatically and when imprisonment is ordinarily more than six months it becomes a warrant case and generally warrant procedure is followed and thers will be no difficulty and further clarifications will not be necessary on that point. In the present Bill as pointed out by Mr. Venkateswarrao, one thing requires further clarification. The present bill provides that hereafter any smuggler of sandalwood or redsandal wood will be punished with imprisonment for one year or fine of Rs. 1000. The present bill will not achieve its object unless a minimum punishment is provided. I have already given an amendment to that effect. I also learn that the Government itself is intending to move an amendment to that effect. By the same bill two Acts (one Act of Telangana and another Act of Ahdhra) are sought to be amended. This is causing confusion. My submission is this. The object is one and the same

the subject-matter is one and the same. When the bill is passed and when necessary amendments are effected in the respective Acts, there would not be any confusion. The bill is an amending bill and these amendments when carried out with the original enactment will not be confusing. I therefore support the motion of the hon. Member.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: అధ్యక్షా, మనకు forests చాలా సంపద ఇస్తున్నాయి. మన లెక్కలు బట్టిచూస్తే సంపద విలువ పెరిగినంతగా మన forest produce యొక్క income పెరగలేదని కన్పడుతుంది. ఉదాహరణకు, కలపగాని, చందనంగాని, timber గాని వీటి ధరలు మునుపటికంటె 3, 4 రెట్లు పెరిగినట్లు కన్పడుతున్నాయి గాని ఎందువల్లనో forests లెక్కలుచూస్తే, వీటివల్ల వచ్చే ఆదాయం పెరిగినట్లు కన్పించదు, అంతే ఉంటున్నది. ఇందులో evasion, connivance చాలా ఉన్నట్లు ఉన్నది. అధికారులు ఈ forest produce అంతా తగలి వేస్తున్న సంగతి మనకు తెలుసు. ఇదివరకు దీన్నిగురించి చర్చ జరిగినప్పుడు, దీనిని మేము అరికట్టలేము అని చెప్పారు. ఇప్పుడు ప్రపంచంలో మూడు సిద్ధాంతాలు ఉన్నట్లు తేలిపోయింది. భూమి ఒక వంతు, సముద్రము మూడు వంతులు ఉంటేనే గాని లేకపోతే సరిపోదు. అందువల్లనే ఆవిరి వస్తుందని ఒక సిద్ధాంతం ఉన్నది. తరువాత forest సిద్ధాంతం వచ్చేటప్పటికల్లా, one-third forest లేకపోయినట్లయితే ఆ ప్రాంతాలలో వర్షాలు కురియవు అంటారు. అందువల్ల, మొత్తంమీద వర్షానికి సముద్రము, forests ఉండాలని కన్పడుతున్నది. కాని ఈ forests కు ముఖ్యమైనటువంటి, బలము కలిగినటువంటి బ్రహ్మాండమైన చెట్లు ఎక్కడైతే ఉన్నాయో అక్కడ మహాకీకారణ్యంగా ఉంటుంది. ఆ లోపల ఏమి జరిగినా, ఎంత కొల్లగొట్టుకొనిపోయినా పరవాలేదు అనే స్థితిలో వాళ్లు wilderness లో ఉంటున్నారు. కాని Forest Department వారు ఆ areas లో చేయవలసిన పని ఉన్నది. అయితే ఆ forests లోకి చిన్నవాళ్లు పోయి దోచుకోగలరా అంటే, చిన్నవాళ్ళు చేయరు ఆ పని, forests లోకి పోయి massive గా destruction చేయాలంటే పెద్దవాళ్ళే ఆ పని చేయగలరు. కనుక ఆ పెద్దవాళ్ళనే పట్టుకోవాలి. Forest లో ముఖ్యంగా చందనము, రక్తచందనము ఈ రెండు చాలా valuable things. కాని, ఆమధ్య చర్చ వచ్చినప్పుడు తేలిపోయింది, మా చేతిలో అధికారం లేదన్నారు. అది నాకు అర్థం కాలేదు. ఎందువల్లనంటే, అంత విలువైన చందనమును ఎత్తుకొనిపోయినా కూడా ఏమిచేయడానికి వీలులేదంటారు. గాని forest లో కట్టెలు ఎత్తుకొనిపోతే వాళ్ళను పట్టుకొని జైలులో పెట్టిస్తారే, ఇదేమిటని. ఇది ఎట్లా ఉన్నదంటే బంగా

రపు వస్తువు తీసుకొనిపోతే శిక్ష లేదు గాని సామాన్యవస్తువు ఎత్తుకొనిపోతే అది దొంగతనం అవుతుందన్నమాట. కాని సాధ్యమైనంతవరకు వారినికూడా పట్టుకోడానికి ప్రయత్నం చేస్తాము అని ప్రభుత్వము ఈ బిల్లు తీసుకువచ్చినప్పుడు, ఆ పాత చరిత్ర ఎత్తడం న్యాయంకాదు. కాని దీంట్లో చిన్నవాళ్ళను అరికట్టడానికి ఇది వరకు ఎక్కడా చిక్కులేదు. వాళ్ళను పట్టుకొంటారు. కాని అమాంతంగా కొల్లగొట్టుకొని లారీలలో వేసుకొని పోతూఉంటే తెలిసి, పట్టుకోలేనిస్థితిలో ఉన్నారు అంటే ఇది శాసనముయొక్క నిస్సహాయతా, అధికార నిస్సహాయతా; లేకపోతే అధికారంలో పైన ఉన్నవాళ్ళ నిస్సహాయతా, లేకపోతే ఆ వచ్చి తీసుకొనిపోయే వాళ్ళ బలము అంటూరా? ఆ తీసుకొనిపోయేవాళ్ళ బలమే దీనికి కారణమని నా అనుమానం. కాని, ఎప్పుడైతే ఈ బిల్లు తీసుకువచ్చారో, ఆ motive గాని, intention గాని attribute చేయడం న్యాయంకాదు. అటువంటివారినికూడా పట్టుకోవాలనే ఈ బిల్లు తెచ్చామని అంటున్నారు. దీనిని అమలు పరచవలసిందే, దాంట్లో రెండవ అభిప్రాయంలేదు. అందులో ఇన్ని కిలోగ్రాములు అని limit ఏదో పెట్టారు. అది కోడిగుడ్డు అంత బంగారము అనే పద్ధతిలో ఉంటుంది. ఏమైనప్పటికీ, అధికారులయొక్క sincerity గనుక లేకపోయినట్లయితే, ఇది అమలు జరగడం చాలా కష్టము. ఎందువల్లనంటే చిన్నవస్తువు. అయితే కష్టము కానివ్వండి. పెద్ద వస్తువు అయితే అది చాలా ప్రమాదము, ఆఫీసరు ఎవరైనా ఉన్నట్లయితే చెప్పుతాడేమోనని. కార్వేటినగరం జమీందార్ల area లో నుంచి forests అన్నిటిలోకూడా మద్రాసు వ్యాపారస్తులు వచ్చేసి అక్కడ ఉన్నటువంటి forest officers తో connivance చేసుకొని బొగ్గుకోసమని forestsలోని మంచికర్రె ఎత్తుకొనిపోయారు. అది బహుశా మన మంత్రిగారికి తెలిసి ఉండవచ్చును. అప్పుడు మంత్రిగా ఉండిన తిమ్మారెడ్డిగారు strong గా చెప్పారు; ఆంధ్ర State వచ్చినతరువాత ఈ సమస్య పరిష్కారం చేస్తామని. ఆ విధంగా మద్రాసు State లో fuel లేకపోతే, ఇక్కడ నుంచి ఇంత costly కర్రెను బొగ్గులకోసం తీసుకొని పోతున్నారన్నమాట. ఇట్లాంటివి చాలా ఉన్నాయి. ఇది ఎందుకు చెప్పుతున్నానంటే, ఇది పైవాళ్ళ సమస్య కాదు, క్రిందవాళ్ళ సమస్య కాదు, ఇది పెద్దవాళ్ళ సమస్య. Forest Officers యొక్క cannivance తో జరిగితే మాత్రం, దీనివల్ల ఏమీ ప్రయోజనంలేదు. ఒకవేళ ఎవరినైనా పట్టుకొన్నాగూడా officers అంతా తప్పించుకొంటారు. చివరకు దొరికేది ఆ గార్డో లేక ఫారెస్టరో దొరుకుతారు. కనుక high level లో దీనిని పట్టుకోవాలి. ఎందుకంటే ఇది పెద్దవాళ్ళు చేసే పని. చాలా high level లో లంచాలు ఇవ్వడం, తీసుకోవడం జరుగుతుంది. ఈ లంచాలు fourth degit లో ఉంటాయి. కనుక దానికి కావలసిన ప్రయత్నం చేయాలి. అంతే కాకుండా, ఈ Forest Act చాలా regressiveగా ఉన్నది. రెండవది, one third forest

ఉండాలంటున్నారు. దానికి మాకేమీ అభ్యంతరం లేదు. కాని ఈ principle regeneration ఉన్నచోట్ల బాగా నేఉంటుంది. కాని చెట్టు చేమ షమీలేనటువంటిచోట మరుభూములలోకూడా forest తగ్గిపోయింది అంటే అర్థంలేదు. అందువల్ల ఇటువంటి false accounts, statistics ఉంటున్నాయి. ముఖ్యంగా forest regeneration ఎక్కడైతే కావడానికి వీలున్నదో అక్కడ ఈ principle ను violate చేస్తున్నారు. అక్కడ చెట్లను గనుక వృద్ధిచేసినట్లయితే, ఆ moisture అంతా వచ్చి వర్షము వస్తుంది. ఆ విధంగా చేయకపోతే మాత్రం ఏమీ ప్రయోజనంలేదు. లెక్కలలోనే ఉండిపోవలసిందే. తరువాత తెలంగాణా area లో ఉన్నటువంటి forests నుంచి, అట్లాగే నల్లమల forests లోను చాలా costly material ఉంటున్నది. దానికి ఈవేళ వచ్చేటటువంటి ఖరీదు చాలా తక్కువ. కనుక దానికి double, treble ఖరీదు తెచ్చుకోవడానికి ప్రయత్నం చేయాలని చెప్పుతూ బిల్లును బలపరుస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం: అధ్యక్షా, ఈ బిల్లులో short title definite గా ఉండాలి, ఏ Act ను amend చేస్తున్నామో అది mention చేయకుండా merely amendment of the forest laws అంటే పనికిరాదు. దేనిని amend చేస్తున్నామో అది ఆ short title లో వ్రాయాలి. తరువాత confiscation clause provide చేశామని చెప్పారు. కాని ఆ confiscation clause లో ఇదివరకు ఈ confiscation అనేటటువంటిది ఈ విధంగా ఉన్నది — "Such confiscation may be made in addition to any other punishment prescribed for any such offence". "In addition" అనేది ఉండాలి. కాని ఇప్పుడు ఈ మాట వదలివేశారు. ఎందుకు వదలివేశారో తెలియకుండా ఉన్నది. ఇది చాలా important అని నా అభిప్రాయము. Punishment, Confiscation రెండూ ఉండాలని ఇదివరకు ఉన్నది. ఇవి రెండూ ఇప్పుడు ఇందులోకూడా పెట్టాలి.

శ్రీ ఎ. బలరామిరెడ్డి: ఉన్నదండి.

శ్రీ తెన్నేటి విశ్వనాథం: మరి ఇక్కడ కన్పించదే. మాకు ఇచ్చినటువంటి amendments లో, 4వ page లో existing sub-section రెండు sub-clauses ఉన్నాయి. Amending దాంట్లో ఒకే sub-clause ఉన్నది.

శ్రీ ఎ. బలరామిరెడ్డి: ఆ రెండూ ఉండాలనే ఉద్దేశమండి.

శ్రీ తెన్నేటి విశ్వనాథం: మరి ఇప్పుడు అది కన్పించదు. ఆ clause ను వదలిపెట్టేశారు, ఇప్పుడు మాకు ఇచ్చినటువంటి amendments లో 4వ page లో

existing section లో రెండు sub-clauses ఉన్నాయి. కాని amending దాంట్లో ఒకటే sub-clause ఉన్నది. రెండవది తీసివేశారు.

శ్రీ ఎ. బలరామిరెడ్డి : ఇప్పుడు విశ్వనాథంగారు కాన్‌ఫిసికేషన్ గురించి చెప్పారు. ముందు కాన్‌ఫిసికేషన్ అన్నది—మేజిస్ట్రేట్ వారి డిస్క్రిషన్‌లో ఉండేది. ఇప్పుడు తప్పనిసరిగా కాన్‌ఫిసికేషన్ చేయాలనేటటువంటి నిబంధన యీ బిల్లులో రూపొందించామని వారికి నేను మనవిచేస్తున్నాను. అందులో ఏదైనా లోటు ఉంటే దానిని సవరించటానికి నాకు ఏమీ ఆక్షేపణ లేదు.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు : అధ్యక్షా, థర్డ్ పేజిలో 43 చదవండి. When any person is convicted of a forest offence all timber or forest produce in respect of which such offence has been committed and all tools, ropes, chains, boats, vehicles and cattle used in committing such offence shall be confiscated to the Government.

Mr. Speaker: Previously it was like this. Such confiscation may be in addition to any other punishment prescribed for such offence. Now the amending section is like this. When any person is convicted of a forest offence, all timber or forest produce in respect of which such offence has been committed and all tools, ropes, chains, boats, vehicles and cattle used in committing such offence shall be confiscated to the Government. It is mandatory. It was discretionary previously.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : 43 అయినా, 58 అయినా, ఎగ్జిస్టింగ్ దాంట్లో మరొక క్లాజు ఉంది. Such conviction may be in addition to any other punishment prescribed for such offence. That is in addition to punishment. Confiscation is in addition to the punishment previously. That is left to the discretion of the Magistrate. Now it is made compulsory అని—ఈ రెండింటిలో అది వదిలిపెట్టేశారు. మామూలు పనిష్‌మెంట్ గాక, కాన్‌ఫిసికేషన్ కూడ ఎడిషనల్‌గా ఉన్నదని—వారి మనసులో ఉన్నటువంటి అభిప్రాయము కాని అది omit చేసేశారు. Confiscation is not by itself punishment.

Mr. Speaker: It is in addition to punishment.

Sri Tenneti Viswanatham: That is in addition to punishment. Confiscation will be in addition to the punishment. Confiscation by itself is not punishment. The next question arises with regard to confiscation. That is omitted.

Mr. Speaker: Section 58 also is the same thing. As the amending Section now stands I think it brings out that meaning. When a person is convicted of the offence, then the question of confiscation arises. If he is not convicted, then the question of confiscation does not arise.

శ్రీ తెన్నేటి విశ్వనాథం: కాన్ఫిసికేషన్ కావలెను. మామూలు పనిష్‌మెంట్ కూడ కావలెను. అది మినిస్టర్‌గారి మైండ్‌లో ఉన్నది. నా మైండ్‌లో ఉన్నదికూడ అంతే.

Mr. Speaker: That was put in a separate clause in the original section. In the main section, the whole thing is put. You please read Section 43. When any person is convicted of forest offence, all timber or forest produce in respect of such offence has been committed and all tools, ropes, chains, boats, vehicles and cattle used in committing such offence shall be confiscated to the Government.

శ్రీ తెన్నేటి విశ్వనాథం: "పనిష్‌మెంట్" వదలివేశారు. కాన్ఫిసికేషన్ చేసి వదలిపెట్టాలని......

Mr. Speaker : The difference is this. Whareas in the original section, it was discretionary, here it is made compulsory. It brings out the meaning, If you think...

శ్రీ తెన్నేటి విశ్వనాథం: 43 లోను, 58 లోను ఒమిటెడ్ అన్నది తీసివేసి......

Mr. Speaker: 43 and 58 are the same thing.

శ్రీ తెన్నేటి విశ్వనాథం: ఒమిటెడ్ అన్న మాట వ్రాయలేదు.

Mr. Speaker: That is put in a separate clause in the original section.

శ్రీ తెన్నేటి విశ్వనాథం: ఇదివరకు ఉన్న ఎరేంజ్ మెంట్ మీరు చదువుతున్నారు.

Mr. Speaker: The only difference is it was discretionary previously whereas it is made compulsory now.

శ్రీ తెన్నేటి విశ్వనాథం: మొదటిదానిలోనూ అలాగే లాంగ్వేజ్ ఉంది.

Mr. Speaker: The difference is this. Whereas it was discretionary previously, it is made compulsory. That is all the difference.

శ్రీ తెన్నేటి విశ్వనాథం: వారు ఏమి చేసినా నాకు అభ్యంతరం లేదు. వారిని వదలిపెట్టినా నాకు అభ్యంతరం లేదు.

శ్రీ ఎ. బలరామిరెడ్డి: వారిని వదలిపెట్టాలని ఉద్దేశ్యం కాదు. వారికి ఫైన్ వేయటంతోబాటు, దొంగిలించబడిన సరుకునుకూడ కాన్ఫిస్కేట్ చేయాలనే ఉద్దేశ్యంతో యీ బిల్లును ప్రవేశపెట్టామని నేను మొదటనే మనవిచేశాను. అందుకు ఏమైనా పదాలు సవరించవలసిఉంటే; రేపు క్లాజుబైక్లాజు చర్చ సందర్భంలో సవరించేదానికి నాకు ఆక్షేపణ లేదు. నా ఉద్దేశ్యం మాత్రం అది అని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: మీ ఉద్దేశ్యం అదని వారుకూడ ఒప్పుకొంటున్నారు.

శ్రీ ఎ. బలరామిరెడ్డి: రేపు దానిని చూసి సవరించేదానికి నాకు ఆక్షేపణ లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: ఇదివరకు మేజిస్ట్రేట్ చేతిలో ఉంది; ఇప్పుడు అదేమీలేదు. By itself it is confiscation ఇప్పుడు పవర్. ఫుల్‌గా ఉన్నదేమో అనుకొంటాను. అయితే In addition to it అని అనవలసిన అవసరం లేదేమోనని నాకు అనుమానంగా ఉంది. ఇదివరకు కాన్ఫిస్కేషన్ అన్నది ఆయన చేతిలో ఉన్న అధికారానికి అదనంగా ఉన్నది. అప్పుడు కాన్ఫిస్కేషన్ చేయకపోవచ్చును. అది ఆయన డిస్క్రిషనరీ పవర్. కాబట్టి విశ్వనాథం గారు చెప్పినట్లు మార్పుచేయవలసిన అవసరం లేదనుకొంటాను.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు డిస్క్రిప్షన్ లేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : పాతసెక్షన్ "Where any person is convicted of a forest offence—) అని వ్రాసి ఉంది. అప్పుడు "shall be liable" అనేచోట "shall be confiscated by the Government"—అని మారిస్తే తీరి పోతుంది. మిగిలింది— such confiscation may be in addition to any other punishment prescribed for such offence అది ఉంటే ఉండవచ్చును. ఇది వరకు అవసరం ఉన్నట్లయితే ఇప్పుడు అవసరం ఎలా తప్పిపోయిందని నేను అడుగుతున్నాను.

శ్రీ ఎ. బలరామిరెడ్డి : నాకు మాత్రం ఆక్షేపణ లేదు. రేపు క్లాజుబైక్లాజు చర్చ సందర్భంలో అది మళ్ళీ ఎగ్జామిన్‌చేసి అవసరమైనవిధంగా మార్పు చేయుటకు నాకు ఏమీ ఆక్షేపణ లేదు. దీనికి కేవలం పనిష్‌మెంట్స్‌కుగాను ఉన్న ప్రొవిజన్స్ ఎన్‌లార్జ్ చేసినంతమాత్రమున లాభంలేదు; కాని మినిమమ్ పనిష్‌మెంట్ అన్నది ఒకటి లేకపోతే యీ అఫెన్‌సెస్‌ను అరికట్టడం కష్టమవుతుందనే విషయాన్ని అయ్యపురెడ్డిగారు చెప్పినారు. అందుకుకూడ క్లాజుబైక్లాజు చర్చ సందర్భంలో నేను ఒక అఫీషియల్ అమెండ్‌మెంట్ తీసుకువస్తాను. అదికూడ రేపు ప్రవేశపెడతానని మనవిచేస్తున్నాను. ఇది కేవలం రెడ్‌శాండల్స్, శాండల్‌వుడ్‌కు సంబంధించినటువంటి బిల్లు. ఇతర విషయాలుగురించి అనేకమంది చెప్పారు. మేము త్వరలోనే యీ శాసనసభముందుకు ఇంటిగ్రేటెడ్ ఫారెస్ట్ బిల్లు ఒకటి తీసుకువస్తున్నాము. అది లా కమీషన్‌వారు పరిశీలించటం జరిగింది. తర్వాతి సెషన్‌లో అది ఇంట్రడ్యూస్ చేయటానికి ప్రయత్నం చేస్తాము. ఇంకా ట్రయిబల్ పీపుల్‌కు సంబంధించిన విషయాలు కొందరు చెప్పినారు. దానికి, యీ బిల్లుకు సంబంధంలేదు. ఫారెస్ట్ ఇన్‌కమ్ జాస్తి కావటంలేదని వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పినారు. ఆ విమర్శ న్యాయంకాదని మనవిచేస్తున్నాము. ఇన్‌కమ్ సంవత్సరం సంవత్సరం పెరుగుతున్నది. ఇన్‌కమ్ పెరిగేదానికి తగు విధమైన చర్యలు తీసుకొంటున్నాము. అందరు ఆఫీసర్స్ దొంగతనం చేస్తున్నారని వారు....

మిస్టర్ స్పీకర్ : వారు అట్లా అనలేదు. కొందరు అన్నారు. అందరు ఆఫీసర్స్ అని అనలేదు.

శ్రీ ఎ. బలరామిరెడ్డి : అట్లా అయితే నాకేమీ ఆక్షేపణలేదు. ఎవరో కొంత మంది అటువంటివారు ఉన్నారంటే నాకు ఆక్షేపణ లేదు. మొత్తంమీద అట్లాంటి వారికి సంబంధం లేకుండా ఫారెస్ట్ ప్రొడ్యూస్ బయటకు పోయేదానికి స్కోప్.

లేదనే మాటలో నమ్మకం ఉన్నవాడిని. దీనిని సర్వవిధాలా కంట్రోల్ చేయటానికి ప్రయత్నం చేస్తున్నాను. కేవలం నేను ప్రయత్నం చేసినంతమాత్రాన అయ్యే పని కాదు. అక్కడ ఉండే ప్రజలు, Smuggle చేసే మహానుభావులు, వారందరి సహకారం ఉంటే దీనిని ఏమైన చేయగలము. ఇప్పుడు ఉండే పరిస్థితి మనకు తెలుసు. 10 లారీలు పోతే ఒక లారీకూడ దొరకడంలేదు. దొరికిన లారీకి ఎక్కువగా penalty వేసి దాని Cost అంతా ఎక్కువ చేయాలనే ఉద్దేశ్యంతో, అట్లా deterrent punishment impose చేసినప్పుడే ఈ దొంగతనాలు కొంత అరికట్టేదానికి వీలు ఉంటుందనే ఉద్దేశ్యంతో దీనిని తెచ్చినాము. రేపు clause by clause చర్చలో ఏవైన పదాలు మార్చాల్సినా నాకేమి ఆక్షేపణ లేదు. ఎక్కువ deterrent గా తయారుచేసి మన Forest అంతా నాశనం అవుతూ ఉండేదానిని అరికట్టే ప్రయత్నం చేయాలని ఆశ. కాబట్టి దీనికి అందరు సహకరిస్తారని ఆశిస్తూ నేను శెలవు తీసుకుంటున్నాను.

Mr. Speaker: The question is:

"That the Andhra Pradesh Forest Laws (Amendment) Bill, 1963, be read a first time."

The motion was adopted.

Sri A. Balarami Reddy: Mr. Speaker, Sir, I beg to move:

"That the Andhra Pradesh Forest Laws (Amendment) Bill, 1963, be read a second time."

(Pause)

Mr. Speaker: The question is:

"That the Andhra Pradesh Forest laws (Amendment) Bill, 1963, be read a second time."

The motion was adopted.

శ్రీ కె. ఎల్. నరసింహారావు: రేపు క్లాజువారీ amendments తో సహా విపులీకరించి వ్రాసుకొస్తారు. ఒక చిన్న అనుమానం ఉన్నది. Confiscation గంధపుచెక్క దానికే వర్తిస్తుందా? Ordinary గా పొయ్యిలోకి కట్టెలు వగైరా వాటికి వర్తిస్తుందా?

శ్రీ ఎ. బలరామిరెడ్డి: అన్నిటికి వర్తించేటట్లు Confiscation Clause వ్రాసి యున్నది.

శ్రీ కె. ఎల్. నరసింహారావు: అన్నిటికి వర్తించేటట్లుగా తీసుకువస్తే యితర ప్రాంతాలలో, సాధారణంగా పొయ్యిలోకి కట్టెలు యిట్లాంటివి తెచ్చుకొనే సందర్భంలోకూడ harass చేయడానికి పూర్తి scope ఉన్నది. బండ్లుగాని, ఎడ్లు గాని ఇదివరకు కోర్టు వదలిపెట్టే వీలు ఉంటే ఇప్పుడు ఈ amendment ద్వారా కోర్టుకు వదలిపెట్టే అవకాశమే లేకుండా చేస్తున్నాము. Sandal Wood ఉండే చోట అది ఉంటే బాగానే ఉంటుంది. పొయ్యిలోకి కట్టెలు మొదలైన చిన్న చిన్న సందర్భాలలో కూడ తప్పనిసరిగా confiscate చేసుకోవలసిన పరిస్థితుల్లో పడతామేమో, మళ్ళీ amendment తీసుకురావలసివస్తుందేమో. దానినికూడ పరిశీలించి రావలసిందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. బలరామిరెడ్డి: దానిని పరిశీలించాల్సిన అవసరం లేదు. పొయ్యిలో కట్టెలు మొదలైన చిన్నచిన్నవి harass చేయాలని ప్రభుత్వంయొక్క ఉద్దేశ్యం కాదు. ఈ రోజు లక్షల రూపాయలు విలువగలిగిన సరుకును తీసుకొనిపోయేదానికే ఉద్దేశించబడింది గాని చిన్నవారిని harass చేయాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదు. ఆ విధంగా జరగదని కూడ నేను వారికి హామీ యిస్తున్నాను.

I suggest, Sir, that clausewar discussion may be taken up tomorrow.

Mr. Speaker: It is not the intention of the Government to punish those who carry firewood. (To the Minister) Please make it clear.

శ్రీ ఎ. బలరామిరెడ్డి: మళ్ళీ యింకొక clause కావలసి వస్తుంది.

Mr. Speaker: Confiscation is only when they carry large quantities.

శ్రీ కె. ఎల్. నరసింహారావు: Intention కాకపోవచ్చును గాని Clause లోపల చిన్న చిన్న పేరాలకు వదలిపెట్టే అవకాశం లేకపోతే ఆఫీసరులకు అది తప్పనిసరి అవుతుంది.

Mr. Speaker: Please have it in mind.

Sri A. Venkateswara Rao: The value may be prescribed.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : అది స్పష్టంగా లేదు. రేపు ఎట్లాగు redrat చేసుకొని వస్తున్నారు కాబట్టి వారు యివ్వదలచుకున్న సౌకర్యం అయినా legal గా officers యిచ్చేటట్లు వ్రాసుకువస్తే మేలు.

Sri E. Ayyapu Reddy: There is nothing strange about it. If the man is not convicted it would not be confiscation; It is the ordinary procedure in every court. So far as sandalwood is concerned, only the minimum arrangement is provided. I suggest that the amendments which are given notice of by members may be moved now, so that tomorrow we can take up clause- war discussion.

Mr. Speaker: The Members have made only some suggestions and the Government will bear them in mind.

Sri E. Ayyapu Reddy: I have given notice of an amendment.

Sri A. Balarami Reddy: I will bear all these suggestions in mind.

The Andhra Pradesh Non-Agricultural Lands Assessment Bill, 1963.

Sri N. Ramachandra Reddy : Mr. Speaker, Sir, I beg to move:

> "That the Andhra Pradesh Non-Agricultural Lands Assessment Bill, 1963, be read a first time."

Mr. Speaker: Motion moved.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి: అధ్యక్షా, వ్యవసాయేతర కార్యముల నిమిత్తం వినియోగింపబడు భూములపైన పన్ను విధించడానికిగాను ఈ బిల్లు ఉద్దేశించబడింది. ఇదివరకు ఆంధ్రప్రాంతంలో వేరుగాను, తెలంగాణాప్రాంతంలో వేరుగాను అమలు జరుగుతున్నది. ఈ రెండింటిని సమన్వయం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ బిల్లు తీసుకు

రావడం తటస్థించింది. ఆంధ్రప్రాంతంలో ఇదివరకు వ్యవసాయేతర భూములు ఉపయోగంలోకి వచ్చినప్పుడు రు. 6-4-0 నుంచి 12 రూపాయలవరకూ విధించుతూ ఉన్నారు. తెలంగాణా ప్రాంతంలో ధారాఖాస్ అనేది యిదివరకు అమలులో ఉన్నది. ఆ ధారాఖస్ ననుసరించి land revenue గాక ఎకరం 1కి 5 రూపాయలు గ్రామాలలో, 8 రూపాయలు తాలూకా, జిల్లా కేంద్రాలలో, 12 రూపాయలు వేరే యితర ప్రదేశాలలో, 15 రూపాయలు మునిసిపాలిటీలలో ఈ విధంగా ఎకరం 1కి అదనంగా ధారాఖాస్ ఏర్పాటు జరుగుతున్నది. వాటి నన్నిటిని

(Mr. Deputy Speaker in the Chair)

సమన్వయం చేయడానికిగాను ప్రభుత్వం ఆలోచనచేసి ఈ బిల్లును తీసుకురావడం జరిగింది. 1960 లో కూడ ఈ బిల్లు శాసనసభముందు ప్రవేశపెట్టడం జరిగింది. దానిని Select Committee కి కూడ పంపించడం జరిగింది. Select Committee నుంచి report వచ్చేలోగానే శాసనసభ రద్దు కావడం, మరల ఎన్నికలు జరగటం, ఈ బిల్లును ఏవిధంగా సమగ్రంగా తీసుకురావడానికి అవకాశం ఉంటుందని దీర్ఘంగా ఆలోచన చేసి ఈ బిల్లు తీసుకురావడం జరిగింది. ఇదివరకు భూమి శిస్తు ఎక్కడైతే వసూలు చేయబడుతున్నదో ఆ భూములు వ్యవసాయానికిగాక వేరే industrial purposes కు, Commercial purposes కు, House sites కు ఉపయోగం జరిగినప్పుడు వాటిపైన వేరే పన్ను విధించబడాలని ఉద్దేశించబడింది. దీనిని అనుసరించి మన అభివృద్ధి కార్యక్రమాలుకూడ ముందుకు కొనసాగించడానికి ప్రభుత్వానికి కొంత income వస్తుందనే ఉద్దేశ్యంతో దీనిని తీసుకురావడం జరిగింది. కనుక దానిలో అభిప్రాయం భేదంలేదు. Budget లో కూడ సూక్ష్మంగా దీని సూచన యివ్వడం జరిగింది. ఈ బిల్లు వస్తుందని చెప్పారు కనుక దీనిలో Controversial points ఏమి లేవని మనవి చేస్తున్నాను. ఇప్పుడు దీనిలో existing procedure ఏదైతే ఉన్నదో దానిననుసరించి కొన్ని సౌకర్యాలు తప్పకుండా కలుగుతాయి. ఇదివరకు land revenue ను అనుసరించి ఇంకా అదనంగా వేస్తున్నారు. ఆ విధానం యిప్పుడు తీసివేయడం జరుగుతోంది. ఈ శాసనం అమలులోకి వచ్చిన తరువాత land revenue non-agricultural lands మీద వర్తించదు. ఒకవేళ land revenue హెచ్చుగా ఉన్నట్లయితే తీసుకోబడుతుంది గాని లేనప్పుడు ఈ assessment charge చేయబడుతుంది గాని land revenue మాత్రం వసూలు చేయడానికి అవకాశం ఉండదు. తెలంగాణాలో వసూలు చేయబడుతున్న ధారాఖాస్ ఈ బిల్లు Act అయిన తరువాత రద్దు చేయబడుతుంది. 1960 లో ప్రవేశపెట్టిన బిల్లులో 5 వేల జనాభా వరకు యిది వర్తించదు అని ఉండినది. ఇప్పుడు విచారణ చేసినతరువాత certain character ఉంటే బాగా ఉంటుంది. 5 వేలు అయితే చిన్న చిన్న గ్రామాలలో

కూడ 5 వేల జనాభా ఉంటుంది కనుక 10 వేల జనాభాకు పెట్టినట్లయితే బాగా ఉంటుంది. 10 వేలకు లోగా ఉన్నటువంటి villages అన్నిటిని దీనిలో exemption చేసి 10 వేలపైన ఉన్న గ్రామాలకు ఈ బిల్లు వర్తింపచేయాలని—అవిధంగా ఏర్పాటు చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. అయితే దీనిలో మద్రాసులోకంటే, ఇతర ప్రదేశాలలోకంటే ప్రొసీజర్ లో చాలా వ్యత్యాసమున్నది. మద్రాసులోవారు మార్కెట్ వాల్యూను దృష్టిలో వుంచుకుని అసెస్ చేస్తున్నారు. దానివలన మార్కెట్ వాల్యూను నిర్ధారణ చేయడంలో అధికారులు డిస్క్రిషన్ ఉపయోగించడానికి అక్కడ అవకాశం వున్నది. ఇక్కడ ఆ విధంగా డిస్క్రిషన్ వుపయోగించడానికి అవకాశం లేకుండావే మనం షెడ్యూలు ఏర్పాటు చేశాము. స్క్వేర్ యార్డుకు—యిండస్ట్రియల్, కమర్షియల్, రెసిడెన్షియల్ పర్పసెస్ కు యింత అనేవి ఫిక్స్ చ యీ షెడ్యూలు ఏర్పాటు చేసుకున్నాం. మద్రాసుతో పోల్చినప్పుడు మనం తక్కువే ఏర్పాటుచేశామని చెప్పక తప్పదు. అంతేగాక జోన్సు ఏర్పాటు చేసే విధంగాకూడా వారు బిల్లులో రూపొందించారు. మనం జోన్సు ఏమీ పెట్టుకోలేదు. ఉన్న స్థలంలోగాని, యితరత్రాగాని సక్రమంగా కొలతలు తీసుకోవచ్చును. దీనివలన ఎటువంటి భేదాభిప్రాయాలు రావడానికి అవకాశముండదు. ఇండస్ట్రియల్ జోన్, కమర్షియల్ జోన్, రెసిడెన్షియల్ జోన్ అనేటప్పటికి ఒక్కొక్కసారి ఒకదానిపై నొకటి overlap అయి న్యాయం జరగడానికి అవకాశముండదు. కనుక యిబ్బందులేవీ లేకుండా వుండడంకోసం యీ పద్ధతి ప్రవేశపెట్టడం జరిగిందని మనవిజేస్తున్నాను. దీనివలన అసెస్ మెంటు చాలా సునాయాసంగా చేసుకోవచ్చు. ఇది అమల్లోకి వచ్చినతరువాత లాండ్ రెవిన్యూ వసూలు చేయబడదు. ఈ సౌకర్యాలన్నీ దీనిలో చేర్చబడ్డాయి. తెలంగాణా ప్రాంతంలో చాలాచోట్ల ధారాఖాసు వసూలు చేస్తున్నారు. దీనివలన అదికూడా పోతుంది. దీనిలో కాంట్రోవర్సీ ఏమీ లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. పర్వేశ్వరరావు (ఏలూరు) : అధ్యక్షా, ఈ బిల్లును ప్రవేశపెడుతూ మంత్రిగారు యింకా ఎక్కువ వివరణ యిచ్చివుంటే బాగుండేది, సెలెక్టు కమిటీలో ఒకసారి యివ్వడం జరిగిందని యిక్కడ యివ్వలేదు. క్రొత్తసభ్యులు కొంతమంది వుంటారు. వారి వుపయోగార్థం అయినా మరికొంత ఎక్కువ వివరణ యిచ్చి వుంటే బాగుండేది. దానివలన ఎక్కువ సూచనలు చేయడానికికూడా ఆవకాశం వుండేది. మొదట మామూలుగా కనబడినప్పటికి, ఆచరణలో ప్రాణాలు తీసే విధంగా యివి చివరకు తయారవుతాయి. కనుక ముందే యిందులోని చిక్కులు తెలిస్తే ఎంతవరకు రిలీఫ్ కోరవలసిందీ మాకు తెలుస్తుంది. ఈ షెడ్యూలులో స్క్వేర్ యార్డును కమర్షియల్, నాన్-కమర్షియల్, అగ్రికల్చరల్, నాన్-అగ్రికల్చరల్ కు యింత రేటు అని fix up చేశారు. ఇంక టాక్సు విషయంలో

జనాభాకు సంబంధించి స్క్వేర్ యార్డుకు ఒక నయాపైసా చొప్పున వేస్తున్నామన్నారు. ఈ టాక్సు పర్ వ్యూ క్రిందకు ఎంత భాగం వస్తుంది, దానివలన ఎంత ఆదాయం వస్తుంది, ఆ వివరాలు యివ్వలేదు. గతంలో అయిదువేల జనాభాకు అన్వయింపజేయాలనే అభిప్రాయం వుండేది. అయితే ఆచరణలో యిబ్బందులు వస్తాయని పదివేల జనాభా అన్నారు. ఆ మాత్రం మార్పు చేసినందుకు రెవిన్యూ మంత్రిగారిని అభినందిస్తున్నాను. మార్కెటు వాల్యూ అని పెట్టడంవలన ఆచరణలో కొన్ని చిక్కులు వస్తాయని, కనుక దానిని యిందులో లేకుండా చేశామని చెప్పారు. అందుకుకూడ వారికి అభినందనలు తెలుపుతున్నాను. అయితే బిల్లులోని వివరాలలోకి పోయినప్పుడు క్రిందివారికికూడ దీనివలన కొంత వత్తిడి తగిలేట్లుగా కనిపిస్తున్నది. ఆమేరకు షెడ్యూలులో మార్పులు చేయవలసి వుంటుందని మనవి జేస్తున్నాను. అభివృద్ధి కార్యక్రమాల దృష్ట్యా యివన్నీ వేస్తున్నాం అంటారు. అభివృద్ధి కార్యక్రమాల పేరుతో సేల్సుటాక్సు, లాండ్ అసెస్‌మెంట్ మొదలైనవన్నీ విధిస్తూనే వున్నారు. ఇంకా విధిస్తూపోయి దీనిని చక్రబంధనం చేయడంవలన సామాన్య మానవుడు ఏవిధంగా బ్రతకగలడో, అతని purchasing capacity ఎంత పడిపోతుందో గమనించవలసిందిగా కోరుతున్నాను. విడివిడిగా parts గా 'చిన్నది' అంటూ తీసుకువస్తున్నారు. అన్నీ కలిపేసరికి సామాన్య మానవుణ్ణి యంత్రంలో పెట్టి నొక్కివేసే పరిస్థితి ఏర్పడుతున్నది. శాసనాల ఏకీకరణలో ఎవరికీ అభిప్రాయ భేదంలేదు. దీనిక్రింద తెలంగాణాలో కొంత రిలీఫ్ కనిపిస్తుందేమో గాని, ఆంధ్రలో కొంత దెబ్బ తగులుతున్నది. ఏకీకరణకు ఆహ్వానిస్తున్నాం గాని, ఇందులో రాడికల్ ఛేంజెస్ తీసుకరావలసి వుంది. అప్పుడే అవి వుపయోగపడడానికి అవకాశ ముంటుంది. ఈ విషయాలనుగూర్చి ఆలోచించి మార్పు చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, ఇదివరకు యీ బిల్లు ఒకసారి సెలెక్టు కమిటీకి వెళ్ళింది. ఆ సెలెక్టు కమిటీలో నేనుకూడా వుండడం జరిగింది. అప్పుడు యిందులో ఒక ప్రధానమైన సమస్య వున్నది, వాల్తేర్ లో ఆంధ్ర శాసన సభ ఒక తీర్మానం చేసింది. గ్రామకంఠానికి అనుకుని ఏవైనా యిళ్లు వున్నట్లయితే వాటిని tax నుండి exempt చేయాలని తీర్మానం చేశారు. పొలాలలో వుండే huts ను కూడా exempt చేయవలయుననికూడా ఆ తీర్మానంలో చెప్పడం జరిగింది. తెలంగాణా ప్రాంతంలోకూడా గ్రామకంఠాలున్నాయట. వీటికి సంబంధించి కళా వెంకట్రావుగారి time లో ఒక లా issue చేశారు. ఆ లా నంబరు ప్రస్తుతం నావద్ద లేదు. ఇంటివద్ద వుంది. ఇది యిప్పుడు వస్తుందని తెలియదు. లేకపోతే తీసుకువచ్చే వాడిని. ఆ ప్రకారంగా అమలు జరపండని చెప్పారు. కాని అమలు జరపలేదు. దానిని అమలు జరపని సమయంలో యీ బిల్లు వచ్చింది, అయితే యిది అదనంగా

పన్ను వేస్తుందా, లేదా అనే విషయం ఆలోచించవలసి వుంటుంది. 'నాన్-అగ్రికల్చరల్ పర్పసెస్' అంటే—అందులో రెండు, మూడు చిక్కులున్నాయి. గొడ్లను కట్టుకొనడానికి సదుపాయం చేయవలసి వుంటుంది. ఎద్దులు అంటే అగ్రికల్చరల్ పర్పసెస్‌కొరకు అనుకొనవచ్చు. కాని, ఆవులు, గేదెలు అగ్రికల్చరల్ పర్పసెస్ క్రిందికి రావు. ఇంకొక చిక్కుకూడ వుంది. బస్తీలలో గేదెలను తెచ్చి పాలుపితికి అమ్మడంవల్ల బ్రతికేవారున్నారు. వీరు గేదెలను పెంచుతున్నారు. ఇవి రెండూ కూడ అగ్రికల్చరల్ పర్పసెస్ అవుతాయి. ఒకవిధంగా ఆలోచిస్తే రైతు పాలను వాడుకొంటున్నాడు, ఇంకొకరికి అమ్మి బ్రతకడం లేదు. అందుచేత నాన్-అగ్రికల్చరల్ పర్పస్ అవుతుందా? అయితే. అగ్రికల్చర్‌తో సంబంధం లేకుండా కమర్షియల్ బేసిస్‌తో అమ్ముకొంటున్నవారిని ఏమిచేస్తారు? మా ఏరియాలో కొన్ని గ్రామాలలో మూడునాలుగు రకాల టాక్సెస్ వున్నాయి. ఒకటి గ్రౌండు రెంటు, రెండవది, పంచాయతీ అయితే హౌస్ రెంట్, గ్రామ కం౦లో చేరనందువల్ల లాండు రెవిన్యూ. ఈ మూడుకూడ ఒకేచోటుకు యివ్వవలసివుంటుంది. గ్రౌండు రెంటు చాల భారంగా వున్నది. మా గ్రామం పంచాయతీ ఏరియా—మునిసిపాలిటీ చేయబోతున్నామనికూడ మంత్రిగారు చెప్పారు. అక్కడ తాలూకాఫీసు ప్రక్క వున్న కొన్ని ప్రాంతాలకు గ్రౌండు రెంటు వేశారు. ఆంధ్ర ఏరియాలో ఇటు వంటిది చాలచోట్ల వుంది. గ్రౌండు ఏర్పడింది కనుక రెంటు వేశామంటారు. ఆ స్థలం కాని యిళ్ళకు ఎక్కువ ధరకు యిచ్చారు కనుక గ్రౌండు రెంటు, ఇంతకు ముందు లాండు రెవిన్యూ వుంది కనుక అది, పంచాయతీలో వుంది కనుక పంచాయతీ ఫీజు — యీ మూడు యిచ్చుకోవలసివుంటుంది అంటారు. వీటిని ఎగ్జంప్ట్ చేస్తున్నారా అంటే ఇదివరకెప్పుడో 1932-34 ప్రాంతంలో ఒక జీరో అవర్ ఫిక్సు చేశాము, అప్పటికి దరఖాస్తు పెట్టుకున్నవారిని ఎగ్జంప్ట్ చేశాము, అప్పుడు దరఖాస్తు పెట్టుకొనేవారికి టైమ్ బార్ అయిపోయింది. వారు చెల్లించవలసిందే అంటున్నారు. ఇది వారి దృష్టిలోవుంటే సంతోషమే. ఒక టాక్సు యివ్వడానికి ఎవరికీ అభ్యంతరం వుండదు. ఇది యిస్తే లాండు రెవిన్యూ తీసేస్తాం అన్నారు. గ్రౌండు రెంట్ సంగతి గ్రామాలలో విచారిస్తేతప్ప ఎవరికీ తెలదు. బస్తీలు పెరుగుతున్నకొద్దీ వాటిలోని భూముల ధరలుకూడ పెరుగుతున్నాయి. దాని ప్రయోజనం ఎవరికి పోవాలి? ఆంధ్రరాష్ట్ర రాజధానినగర సమస్య వచ్చినప్పుడు నేను ప్రభుత్వాన్ని ఒకటి కోరాను. కాపిటల్ చుట్టుప్రక్కల ఆరుమైళ్ళవరకు ఒక సర్కిల్‌గా ఏర్పాటు చేసి అక్కడ భూములకు ఆనాడున్న ధరలు నిర్ణయించి — భూములు రైతుల చేతిలోనే వుంటాయి—ఆ భూములు ఎక్కువధరకు కొంతకాలం పోయిన తరువాత ఎవరైనా కొనుక్కుంటే పూర్వం నిర్ణయించినధర రైతుకు వెడుతుంది.

అదనంగా వచ్చిన ధర డెవలప్‌మెంటువల్ల వచ్చింది కాబట్టి అది ప్రభుత్వానికి చెందాలి, ప్రభుత్వానికి ఇన్‌కం వచ్చినట్లుకూడ అవుతుందని చెప్పాను. ఈ ప్రయోజనం అర్బన్ డెవలప్‌మెంటువల్ల వచ్చింది. పొలిటికల్ ఛేంజెస్‌లో వచ్చింది కనుక అదనపు రాబడి ప్రభుత్వానికే రావాలని చెప్పాను. అప్పుడు ఒప్పుకోలేదనుకోండి, దానికి కారణాలు చాల వున్నాయి. ఒకవైపు రాజధాని కావాలంటే అక్కడ కొందరి భూములున్నాయి, ఇంకొకచోట కావాలంటే ఇంకొకరి భూములున్నాయి. ఇద్దరూ బేసిక్ ప్రిన్సిపుల్ వ్యతిరేకించారు. ఎవరూ ప్రయత్నంచేయకుండా డెవలప్‌మెంటులో వచ్చింది యీ అదనపు ధర. బెటర్‌మెంటుటాక్సు ఐతే ప్రభుత్వం కొంత ఖర్చుచేస్తే రిటరన్‌గా వస్తుంది. చిన్నవారు భరించలేకపోతే, పెద్దవారు ఎందుకైనా పనికివస్తుందని స్థలాలు కొంటున్నారు. ఒక్కొక్క బస్తీలో పెద్దపెద్ద షావుకార్లంతా అప్పులు తిరిగి చెల్లించలేనివారి భూములు ఆక్రమించడం, లేకపోతే చౌకధరలో కొనండి బాబూ అని వారు బ్రతిమాలితే దయదలచి కొన్నట్లు కొనడం జరుగుతోంది. ఆ భూములమీద పన్నులు వేయడానికి నేను వ్యతిరేకినికాను కాని వేసినంతమాత్రాన ప్రయోజనం లేదు. భూమివిలువ పెరిగిందంటే అది అర్బన్ డెవలప్‌మెంటులో వచ్చింది. నేషన్ డెవలప్‌మెంటులో వచ్చింది. అందువల్ల ఆ ఆస్తి నేషనుది. అది స్టేటుకే రావాలి. అందువల్ల అటువంటి సర్కిల్స్ ఏర్పాటుచేసి ఆజుబాజు ధరలు నిర్ణయించి డెక్లరేషను చేస్తే మంచిది. సబ్ రిజిస్ట్రారు ఆఫీసుకు అమ్మకం జరిగినప్పుడు పెడితే ఒరిజినలుగా ఫిక్స్ అప్ చేసిన డబ్బు అతనికిచ్చి, మిగతాది స్టేటు తీసుకోవలసివుంటుంది. అర్బన్ డెవలప్‌మెంటువల్ల గొప్పమొత్తాలు స్టేటుకు రావడానికి వీలవుతుంది, హైదరాబాదు సిటీలో ఒక్కొక్కరికి 8 ఎకరాల నుంచి 40 ఎకరాలవరకు యిళ్ళున్నాయి. రంగారెడ్డిగారు ఒకసారి నవ్వుతూ చిక్కడపల్లిలో 8 ఎకరాల పొలంవుంటే రెండణాల చొప్పున పన్ను యివ్వాలంటే ఇంతభారం ఎందుకని వదిలేశాను. ఆనాడు ఆ రెండణాలు చెల్లించినట్లయితే యిప్పుడు పదిహేనునుంచి 40 రూపాయలవరకు అమ్ముడుపోయేది అన్నారు. ఆనాడు ధర లేదు. ఈవేళ వచ్చింది. ఇది హైదరాబాదు డెవలప్ అయినందువల్ల వచ్చింది. ఏ ఇంటి ఓనరు సంపాదించినదికాదు. అదనంగా వచ్చిన ఆదాయం స్టేటుకు తీసుకుంటే మనం ఎన్నో పనులు చేయవచ్చు. హైదరాబాదు కార్పొరేషను డబ్బు లేదని చాల బాధపడుతున్నది. ఆ డబ్బు తీసుకొని హైదరాబాదు సిటీ డెవలప్ చేస్తే చాలా బాగుంటుంది. ఎం.ఎల్.ఎ. క్వార్టర్సుకు ఎదురుగావున్న స్థలం 86 రూపాయలకు అమ్ముడుపోయింది. వాకా స్థలం 75 రూపాయలకు కో-ఆపరేటివ్ బ్యాంకు అడిగింది. బజారులో వేలం వేస్తే నూటఏభై రూపాయలు వస్తుందంటున్నారు. ఈ ప్రయోజనం ఎవరికి పోవాలి? పెద్దప్రాపర్టీస్ వున్నవారిని టాక్సుచేస్తే చేయవచ్చు. కాని దీనిమీదవచ్చే ప్రయోజనం అతనికి పోకుండా స్టేటుకు వుండేటట్లుచేస్తే

బాగుంటుంది. ఇది నా బేసిక్ ప్రిన్సిపుల్ ఆఫ్ ఆర్బనైజేషన్. ఇది భూములకు సంబంధించిన సిద్ధాంతం. ఎగ్జంప్షన్స్ వున్నాయి. ఈ బిల్లును సెలక్టు కమిటీకి పంపిస్తున్నారనుకొంటున్నాను. మేజర్ ప్రిన్సిపుల్‌తో ఒప్పుకోడానికి అభ్యంతరం లేదు, బేసికల్‌గా మద్రాసులో ఏర్పాటుచేసిన ఇండస్ట్రియల్ సర్కిల్స్ ఏర్పాటు చేయం అన్నారు, డిస్క్రిమినేషను చాలా జాస్తిగా వుంది. పంచాయతి ఏరియాలో పంచాయతి ప్రశిడెంటుకు యిష్టం లేకపోతే చిన్న ఇండస్ట్రీ పెట్టుకుంటేకూడ ఇండస్ట్రియల్ సెంటరుకాదు అంటారు. ఇండస్ట్రియల్ సెంటరులో దిక్కులేక కొంప వేసుకుంటే ఇండస్ట్రియల్ సెంటరు కనుక పొమ్మంటారు. ఇక్కడ ఆ యిబ్బంది లేకుండా చేశారు, చాల సంతోషం. ఇదివరకు ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని మళ్లా రెవిన్యూ మంత్రిగారికి జ్ఞాపకం చేస్తున్నాను. జి.ఒ.లో గ్రామకంఠాలకు అనుకొనివున్న చిన్న యిళ్ళకు పన్ను పడకూడదు. పదివేల జనాభా లోపు అన్నారు.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి: ఎక్కడ పదివేలు పైగా ఉంటే అక్కడ.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: పదివేలు జనాభా ఉన్నా పంచాయతీ కాకుండా ఉండవచ్చు, పంచాయతీ ఉండి వుండవచ్చు. పంచాయతీ ఉన్నంతమాత్రం చేత అభివృద్ధి అనుకోవడానికి లేదు. చేరిలుంటాయి, హరిజనపల్లెలుంటాయి. అటువంటివారికి exemption ఇస్తామనే original principle నుంచి deviate అయితే ప్రమాదం అవుతుందని మనవి చేస్తున్నాను, ఆ fundamental principle continue చేయడం అవసరం. ఆంధ్రప్రదేశ్ శాసనసభ, ఆంధ్ర శాసనసభ యొక్క continuation వార్తేరు సమావేశంలో unanimous గా తీర్మానం pass అయినది. ఆ జి. వో ను రేపులోగా బయటపెట్టవచ్చును. లేదా, ఇంటికి వెళ్ళాక పంపిస్తాను; ఇక్కడ కాపీలేదు, గ్రామకంఠంలో చేర్చినఇండ్లను పన్నులేకుండాచేయడం అందులో వుంది. సెలక్టుకమిటీకి పోతుంది కాబట్టి details ఇప్పుడు అవసరంలేదు. ఈ fundamental principle ఆలోచించి స్టేటుకు, మునిసిపాలిటీలకు డబ్బు వచ్చేవిధం ఆలోచించాలి. లేనిచో గంగిరెద్దు తిరిగినట్లు తిరగడమే అవుతుంది కాని ఉన్నత ఆశయంతో డబ్బు రాదని చెబుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. నాగభూషణరావు: అధ్యక్షా, urban lands గురించి వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పినదానిలో కొంత వాస్తవం కనిపిస్తోంది; కొంత అతిశయోక్తి కనిపిస్తోంది. మునిసిపాలిటీలు అభివృద్ధి కావాలంటే urban lands మీద పన్ను వేయాలి అన్నారు. గ్రామాల అభివృద్ధికి ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ ప్రాజెక్టులకు కోట్ల రూపాయిలు ఖర్చు చేస్తున్నాము, రు 50 లు, రు 100 లు ఉన్నభూమి నీళ్ళ facility వచ్చిన తరువాత అయిదువేల రూపాయిలకు అమ్మకం అవుతుంది. అట్లా

అమ్మకుండా ఏమైన కట్టుదిట్టం చేస్తున్నామా ? లేదు. డెవలప్ మెంటులో ఒక భాగంగా urban ప్రాంతాలు అభివృద్ధి అవుతున్నాయి. Urban lands విషయంలో ఇటువంటి కంట్రోలు పెట్టడమా అనేది ఆలోచించాలి. కొంత పన్ను వేయాలా, వద్దా అనేది సమస్య కాదు. వేయాలి. గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లు అంతా ప్రభుత్వమే తీసుకొని State property గా చేసుకోవాలంటే — కొంత మంది ప్రాచీనకాలంనుంచి పట్టణాలలోనే వుంటూ అదే ఆస్థిగా పెట్టుకున్నవారు ఇబ్బంది పడతారనే విషయం గమనించాలి. దీనికికూడా ఒక సీలింగ్ ఏర్పాటుచేస్తే బాగుంటుందేమో ! Acquisition చేసినప్పుడు మూడు నాలుగు సంవత్సరాలకు పూర్వం చుట్టుప్రక్కల lands అమ్మకంఅయిన విలువనుబట్టి రేటు నిర్ణయం చేస్తారు. అదేమాదిరిగా urban lands కు ఒక రేటు నిర్ణయంచేసి అంతకంటే ఎక్కువకు అమ్మకూడదని ఏర్పాటుచేస్తే బాగా వుంటుందని మనవిచేస్తున్నాను. పదివేల జనాభా గల బస్తీలలో అని పేర్కొనబడింది. కొంచెం దానిని పెంచితే బాగుంటుందేమో ! కొన్ని గ్రామాలలోకూడా పదివేలు జనాభా వుంటారు. 15 వేలకో, 20 వేలకో పెంచితే బాగుంటుంది. దానివల్ల కొంత ప్రయోజనం వుంటుంది. పట్టణాలలో కొన్ని play grounds వుంటాయి. వాటిమీదకూడా పన్ను వేస్తే ఇబ్బంది అవుతుంది. Social functions కు ఇబ్బంది కలుగుతుంది. వాటికి exemption ఇవ్వాలని మనవి చేస్తున్నాను. ఇంతటితో విరమిస్తున్నాను.

శ్రీ ఎన్. వెంకటరావు : అధ్యక్షా, ఈ బిల్లులో ఎక్కువగా వివరాలు లేక పోవడంవల్ల బిల్లువల్ల వచ్చే లాభాలనుకాని, నష్టాలనుకాని మదింపు చేయడానికి వీలులేకపోతోంది. Non-agricultural land అనే పదంక్రింద ఏ ఏ భూములు వస్తాయో తెలియదు. వాములు పెట్టుకోవడానికి, పశువులను కట్టుకోడానికికూడా రైతులకు కొంత హెచ్చు విస్తీర్ణం గల భూములు వుంటూంటాయి, పట్టణాలలో మధ్యప్రాంతాలలోనే ధరలు హెచ్చుగా వుంటాయి. అక్కడ ఖాళీప్రాంతాలు వుండవు. పట్టణాలకు చుట్టుప్రక్కలవుండే ప్రాంతాలలో మామూలు పల్లెటూళ్లలో కంటే కొంత హెచ్చుగా వుండవచ్చునేతప్ప అంతకంటే హెచ్చుగా వుండవు. ఈ బిల్లు ప్రకారం 50 వేలునుంచి రెండు లక్షలవరకు వుండే మునిసిపల్ ఏరియాలలో చిన్న చిన్న ఖాళీస్థలాలు అమ్ముకోవడానికి వీలులేదు. గజానికి నాలుగు పైసలు చొప్పున వేస్తే కొన్ని సంవత్సరాలలో ఆ భూముల విలువ పన్నుక్రింద చెల్లించుకోవాలి. దానిపై ఏమీ రాబడివుండే అవకాశం వుండదు. దీనివల్ల స్థలాలు ముక్కలు ముక్కలు చేయడానికి మాత్రమే వుపయోగపడుతుంది. ఈ బిల్లువల్ల కట్టవలసిన శిస్తును కట్టడానికి మాత్రం ఓపిక వుండదని మనవి చేస్తున్నాను. దీనివల్ల ఓపిక వున్నవారిపై పన్ను పడడంలేదు. పదివేలులోపల జనాభా వున్నచోట ఎంతెంత కాళీస్థలాలున్నా వారిపై పడదు. అక్కడ స్థలం ఎక్కువవున్నా non-agricultural

land నిర్వచనంక్రిందకు వస్తుందో లేదో తెలియదు. చుట్టుప్రక్కల పట్టణాలలోని వారు మాత్రం హెచ్చుగా చెల్లించుకోవలసి ఉంటుంది. వారు అమ్ముకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. మరొక్క విషయం, మునిసిపాలిటీల tax structure లోనికి ప్రభుత్వం రోజురోజుకు ఏదో రూపేణా చేరిపోతున్నదనిపిస్తుంది. పంచాయతీలు, మునిసిపాలిటీలు అవసరమనుకుని వేయదలచుకుంటే వారికి చెందవలసిన పన్ను ఇది. ప్రభుత్వానికి చెందవలసినదికాదు. మన పన్నుల విధానంలో రాష్ట్రమునకు లోబడిన కొన్ని పన్నులను కేంద్రం తీసుకొంటున్నట్లే పంచాయతీలకు, మునిసిపాలిటీలకు మనం సహాయం చేయలేకపోగా వారి పన్నుల structure లోనికి మనం చొరబడుతున్నామన్నమాట. ఖాళీస్థలాలమీద పన్ను వేస్తే చాలా అన్యాయం అవుతుంది. చాలా భరింపరానిది అవుతుందని అనుకుంటున్నాను. అయిదువేల గజాల స్థలం వున్నంతమాత్రంచేత గజానికి నాలుగు పైసల చొప్పున చెల్లించే తాహతు ఎక్కడ వుంటుందో తెలియదు. మద్రాసులో శాసనం ప్రకారం వుంటే, కొన్ని అన్యాయాలు జరిగినా, పట్టణాలలో valuation పైన progressive గా వుండేది కొంత మినహాయించి మిగతావాటిని తీసుకొంటే తప్ప ఈ ప్రకారం అయితే చాలా అన్యాయం చేసినట్లు అవుతుందనుకుంటాను. 50 వేల జనాభానుంచి రెండు లక్షల margin చాలా హెచ్చుగా వుండిపోయింది. Cities లో వుండేదానికి పరిణామం ఇంతే అనుకుంటాను. Betterment Tax కు దీనికి సంబంధంలేదు. ప్రభుత్వం కాని కార్పొరేషన్ కాని ఏమైనా ఖర్చుచేసి లాభం తీసుకోవచ్చు. ఈరకంగా levy వేయడం వల్ల హెచ్చుగా ప్రజలకు బాధ కలిగించినట్లే అవుతుంది. ఏదో రూపేణా municipal tax structure లోనికి చొరబడడంవల్ల వారి tax capacity ని నష్టపరచినవారం అవుతున్నాము. వారికి సహాయపడినవారం అవడంలేదు. ఇది గమనించవలసిందిగా మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి : అధ్యక్షా, సర్వేశ్వరరావుగారు మాట్లాడుతూ ఎక్కువ వివరాలు ఇవ్వలేదని చెప్పారు. ఈ బిల్లు సెలక్టు కమిటీకి పోతున్నది అక్కడ సుదీర్ఘంగా ఆలోచన చేసుకునే అవకాశం ఉంటుంది. ఇదివరకు ఒకసారి సెలక్టుకమిటీకి పోయివచ్చినదే Salient feature మనవి చేశాను. ఎన్ని towns కు ఎంత విస్తీర్ణానికి వర్తిస్తుంది అన్నారు. 137 towns కు 424 square miles కు వర్తిస్తుందని అంచనా వేయబడింది. బడ్జెట్ లో దాదాపు ఒక కోటి రూపాయలు వస్తుందని అంచనా వేసుకున్నాము. కనుక వివరాలు మనముందు ఉన్నాయి. గోపాలకృష్ణయ్యగారికి కొంతవరకు నాగభూషణరావుగారు జవాబు యిచ్చారు. ఇండియా గవర్నమెంటుచే నియమింపబడిన Taxation enquiry commission వారు కొన్ని సూత్రాలు ఇచ్చారు. పూర్వపు పరిస్థితికి పోల్చుకుంటె పట్టణాలలో చాలా ధరలు పెరిగాయి. వాటికి మార్కెట్టుధరకూడా బాగా పెరిగిపోయింది.

కనుక వాటికి Tax uniform basis మీద వేయాలి అనే basic సూచనలు యిచ్చారు. వాటిని దృష్టిలో పెట్టుకొని ఎటువంటి భూమి దేనికి ఉపయోగపడు తుందో దృష్టిలో ఉంచుకొని సమగ్రంగా పరిశీలన చేసిన తరువాత సూచనలుఇచ్చి నారు. దీనిలో exemptions remissions విషయం Taxation enquiry commi-ssion సూచనలు యిచ్చింది. సమిష్టిగా ఉపయోగించే playgrounds, పాఠశాలలు ఉన్నాయి. గవర్నమెంటు భవనాలున్నాయి. వాటిపైన చార్జీచేస్తామా? లేదు. వాటిపైన exemption తప్పకుండా ఉంటుంది. Natural calamities గాని, floods గాని fire గాని వచ్చినప్పుడు తప్పకుండా రెమిషన్సు ఇవ్వడం జరుగుతుంది. ఆ ప్రొవిజను blanket order చేసి అన్నిటికీ వర్తింపచేయాలని ప్రభుత్వ ఉద్దేశ్యం కాదు. స్పష్టంగా తెలియడం లేదంటె అన్నీ స్పష్టంగాఉన్నాయి. హైదరాబాదు పట్టణంలో ఉదాహరణ తీసుకుంటే 600 చదరపుగజాలు స్థలం చుట్టుకూడా compound వేస్తారు. చిన్నచిన్న తోటలున్నాయంటే మనం చూసు కోవచ్చు. ముఖ్యమంత్రిగారి ఇంటికి వెళ్ళేదారిలో వరిపొలం సాగవుతున్నట్లు కనిపిస్తుంది. వాస్తవంగా వ్యవసాయానికి ఉపయోగపడుతుందా లేదా అని నిర్ధా రణ చేయడానికి అవకాశం ఉంది. వ్యవసాయానికి ఉపయోగ పడుతున్నప్పుడు దానిలో మినహాయించడానికి వీలుంటుంది. Land Revenue తగులుతుంది. ఏదో ఒక కాంపౌండులో చెట్టు వేసుకుని, గులాబి వేసుకుని, ద్రాక్షతీగ ఒకటి వేసుకుని అంతా కవరవుతోంది, పన్నులేసి వేయడంటే సాధ్యంకాదు. జాగ్రత్తగా పరిశీలన చేయడం జరుగుతుంది. మ్యునిసిపాలిటీలమీద ప్రభుత్వం encroach చేస్తుందాఅని శ్రీ వెంకటరావుగారు శలవిచ్చారు. పట్టణంలో మ్యునిసిపాలిటీలకువచ్చే ఒనరులులేవు. దీనిని ప్రభుత్వం వేసుకునేబదులు మ్యునిసిపాలిటీలకు ఇవ్వకూడదా అన్నారు. కాని దానిలో భేదం ఉంది. ఇప్పుడు మ్యునిసిపాలిటీ ఇంటిపన్ను, మురుగుకాలువ పన్ను అని వేస్తూనేఉంది. దేనికోసం వేస్తున్నదంటే for services rendered అంతేగాని ఆస్తిధర పెరిగినదానికి వేయడం లేదు. ప్రభుత్వంలో inherent rights ఉందికనుక ఆస్తివిలువ పెరిగింది, కనుక పన్ను వేయడం సహజం. గోపాలకృష్ణయ్యగారు ఒక extreamty కివెళ్ళి ప్రభుత్వం తీసుకుంటే బాగుంటుందిఅన్నారు. ప్రభుత్వం దేనికీ ప్రతిఫలం యివ్వకుండా తీసుకునే ప్రశ్న రాదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : క్షమించండి. నేను తీసుకోమని చెప్పలేదు. Urban development జరుగుతున్నప్పుడు ఆస్తులవిలువ పెరుగుతవి. చుట్టుప్రక్కల Circle క్రింద ఏర్పరచి ధరలు నిర్ణయించండి. దానికంటే ఎక్కువ వచ్చిన benefit గవర్నమెంటుకాని మ్యునిసిపాలిటీగాని తీసుకోవాలి.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : జరిగిపోయినదానికి చేయడానికి అవకాశం ఎక్కడ ఉంది? సెక్రెటేరియటు కట్టుకుంటాం అనుకున్నప్పుడు ఆ ప్రాంతానికి

చుట్టుప్రక్కలు కొనకూడదు, కొంటే చెల్లనేరదు అని ఆవిధముగా అప్పుడప్పుడు చేస్తూనేఉన్నాం.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: చెల్లనేరవని కాదు. Urban development కాకపూర్వం ఉన్న రేటుకి అభివృద్ధి అయిన రేటుకి ఆజూబాజుగా ధరతేడా స్టేట్ గవర్నమెంటుకి మ్యునిసిపాలిటీకి వెళ్ళుతుంది.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి: Indirectగా అదే మనవి చేశాను. Speculationకి అవకాశం యివ్వకుండా శక్రటేరియటు కట్టే నిర్ణయం తీసుకోకముందు ఎక్కడెక్కడ land values పెరిగిపోతాయని ఆవిధముగా కొనడానికి ప్రయత్నం చేస్తారని ఊహించినామో దానిని రిజర్వుచేస్తున్నాం అని అటువంటిజాగ్రత్త ప్రభుత్వం వహిస్తూనే ఉంది. అయితే యిప్పుడు వెంకటరావుగారు శలవిచ్చినట్లు tax మ్యునిసిపాలిటీ వేసే వ్యవహారాలు వేరే ఉన్నాయి. ప్రజలకు అందించే services వేరే ఉన్నాయి. వాటిని అనుసరించి taxation వేసుకుంటూనేఉన్నారు. ప్రభుత్వానికి అభివృద్ధి కార్యక్రమాలను అనుసరించి కొనసాగించడానికి ఉద్దేశించబడినది. క్రొత్తగా వచ్చినది కాదు. 1927 కంటే మొదలు చూస్తే ఆంధ్రప్రాంతంలో రు. 612రలు నుంచి పదివేలవరకు Changeచేసే అవకాశముంది. 1927 తరువాత మార్చి 6-4-0 నుంచి 12 రూపాయలవరకు చేసినారు. ఆ విధముగా పట్టణాలలో ఎక్కువ Value ఉంటుందని పదివేలవరకు ప్రొవిజను పెట్టుకోవలసిన అవసరం ఎక్కువ ఉంది. 1927 తరువాత మిగతా ప్రాంతాలలో ఉన్నవిధముగా సమన్వయము చేయడానికి ఆంధ్రప్రాంతములో 6-4-0 నుండి 12 రూపాయల వరకు చార్జి చేయడానికి మార్చబడింది, దరఖాస్తు వేసుకుని dry land ఉపయోగం చేసినప్పుడు 15 రూపాయలు వేయవచ్చు. Wet land non-agricultural purposesఅయినప్పుడు 1 1/2times land revenue వేయడానికిఅవకాశం ఉంటుందని నిబంధనలు ఉన్నాయి. ఈ చట్టం అమలులోవచ్చిన ట్రముకి gound rent లేకుండా పోతుంది. land revenue పోతుంది అని యిదివరకు మనవి చేశాను. ఈ సౌకర్యాలు వెనువెంటనే వస్తాయి. ground rentవేరేchargeచేస్తున్నారు. దారాఖాస్ వేరే charge చేస్తున్నాము. Anomalies లేకుండా పోతాయి. మొత్తం ఎంత స్థలం వుందో ఆవిధముగా నిర్ణయం తీసుకొనడానికిఅవకాశం ఉంటుంది. శ్రీ వెంకటరావుగారు ఇంకొకటి చెప్పారు. రెండులక్షల జనాభా ఉన్న పెద్ద పట్టణాలకు వేస్తే బాగుంటుంది అన్నారు. పలూరు ప్రాంతంలో చూస్తే 5 ఎకరాలు రెండు ఎకరాల విస్తీర్ణాన్ని ఏమీ ఉపయోగం లేకుండా వ్యవసాయదారులు ఉంచివేస్తే వాస్తవంగా ఎందుకు వుంచవలసి వస్తుంది? అమ్ముకుంటే డబ్బు వస్తుంది. ఉపయోగం చేసుకుంటే విలువవస్తుంది. జనాభా అనుసరించి సౌకర్యాలను అనుసరించి

ఆవిధముగా మార్కెటు రేటు దినదినము పెరుగుతూఉంటే tax వేయాలని ప్రభుత్వవుద్దేశ్యము కనుకనే అవన్నీ ఆలోచనచేసి పదివేల జనాభాకంటే హెచ్చుగా ఉన్న ప్రాంతాలకు వర్తించాలని ఆవిధముగా చేయడం జరిగింది. అయితే 10వేల నుండి 15వేలకు పెంచాలని కొందరనవచ్చు. 15 వేలకు పెంచితే 20వేలకు పెంచాలంటారు. 20 వేలకు పెంచితే 30 వేలకు పెంచాలంటారు కనుక దానికి Urban Characteristic ప్రదేశాలలో వస్తుందంటే 10వేల జనాభావుండే పట్టణానికి Urban Characteristic వస్తుంది. land values బాగా పెరిగిపోతాయి. Industrial premises, commercial premises వస్తున్నాయి కనుక పెరిగిన land valueని అనుసరించి స్థిమితం ఏర్పడడానికి market value పైనవేస్తే బాగుంటుందనివారు చెప్పారు. మరొక సభ్యులు మాట్లాడుతూ ఇదేబాగుంది, మదరాసు రాష్ట్రంలో మార్కెట్టు value పైన వేయడం వల్ల ఆఫీసరుకి discretionవస్తుంది. అది దుర్వినియోగం చేయటానికి అవకాశం వస్తుంది. అలా కాకుండా ఈ బిల్లు బాగుందన్నారు. వెంకటరావుగారు చెప్పినట్లు మార్కెట్టు ధరమీదవేస్తే అనర్థకాలు వస్తాయి. హైదరాబాదు కార్పొరేషనులో rental value మీద fix up చేస్తున్నారు. Rental value కి సంబంధం లేకుండా per square yard వేసుకొంటే anomalies లేకుండా పోతాయి, Discretion లేకుండా పోతుంది. లంచగొండి విధానమునకు ఆస్కారం లేకుండా చేసినవారమవుతాము. సులభంగా ఉంటుందని ఆవిధ ముగా దీనిలో చేర్చడం జరిగింది. సెలెక్టుకమిటీ ఏర్పాటు చేసుకొంటున్నాము. అక్కడ వివరాలు మాట్లాడుకోవచ్చు. Taxation Enquiry Commission చేసిన సూచనలు, సూత్రాలు మరల తిరగవేసి చూసుకోవచ్చు. మదరాసులో ఉన్న పద్ధతి గురించి చెప్పారు. బొంబాయిలో ఈ విషయంచూస్తే చాలా వ్యత్యాసం ఉంది. బొంబాయితో పోలిస్తే మనం చాల తక్కువ tax వేస్తున్నామనే నిర్ధారణకు రాకతప్పదని మనవి చేస్తున్నాను.

Mr. Deputy Speaker: The question is:

"That the Andhra Pradesh Non-Agricultural Lands Assessment Bill, 1963. be read a first time."

The motion was adopted.

Sri N. Ramachandra Reddy : I beg to move.

"That the Andhra Pradesh Non-Agricultural Lands Assessment Bill, 1963, be referred to a Select Committee consisting of 15 members; namely-

1. Sri N. Ramachandra Reddy
2. „ Alapati Venkataramiah (Minister for Municipal Administration)
3. „ Pothula Veerabhadra Rao
4. „ Sangam Naidu
5. „ Hindi Narasappa
6. „ Narayan Reddy (Chittoor District)
7. „ Ramdev
8. „ Venkat Ram Reddy (Nizamabad)
9. „ Kothuri Seethiah Gupta
10. „ D. Seetharamiah
11. „ Panasa Ramanna
12. „ B. Dharma Bhiksham
13. „ Bh. Nagabhushana Rao
14. „ Rukma Reddy
15. „ T.K.R. Sarma

Mr. Deputy Speaker: Motion moved.

Mr. Deputy Speaker: The question is:

"That the Andhra Pradesh Non–Agricultural Lands Assessment Bill, 1963, be referred to a Select Committee consisting of 15 members, namely–

1. Sri N. Ramachandra Reddy
2. „ Alapati Venkatramiah (Minister for Municipal Administration)
3. „ Pothula Veerabhadra Rao

4. „ Sangam Naidu
5. „ Hindi Narasappa
6. „ Narayan Reddy (Chittoor District)
7. „ Ramdev
8. „ Venkat Ram Reddy (Nizamabad)
9. „ Kothuri Seethiah Gupta
10. „ D. Seetharamiah
11. „ Panasa Ramanna
12. „ B. Dharma Bhiksham
13. „ Bh. Nagabhushna Rao
14. „ Rukma Reddy
15. „ T. K. R. Sarma

The motion was adopted.

Mr. Deputy Speaker: Under Rule 109 (1) of the Andhra Pradesh Legislative Assembly Rules, I appoint Sri N. Ramachandra Reddy, Minister for Revenue to be the Chairman of the Select Committee on the Andhra Pradesh Non-Agricultural Lands Assessment Bill, 1963.

4.55 P.M. The House now stands adjourned till 8·30 a.m. tomorrow.

(*The House then adjourned till Half past Eight of the Clock on Saturday, the 30th March, 1963.*)